3-3Pg1exHMNWJQE.qxd:3-3Pg1exHMNWJQE.qxd 1/1/02 9:07 AM Page 1

సాహిత్య వేదిక / ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు / సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు / ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



న్యూజిలాండ్‌పై భారత్ ఘనవిజయం
నాలుగోతేదీ జరిగే తొలి సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాతో ఢీ 2లో

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-3-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 30 పేజీలు: 16 వెల: 6.50

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

## కక్షసాధింపుతో ఎవరిపైనా చర్యలుండవు

### ప్రతిపక్ష హోదా ప్రజలివ్వాలి.. అది నినాదాలతో వచ్చేది కాదు

### విజయవాడ, విశాఖ మెట్రో డిపిఆర్‌లు రెడీ: సిఎం చంద్రబాబు



**విజయవాడ, మార్చి2, ప్రభాతవార్తప్రతినిధి:** ఏ ఒక్కరిపైన రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు వైఖరితో వ్యవహరించదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.గత ప్రభుత్వ హయంలో బాధ్యతారాహిత్యంగా అహంభావంతో వ్యవహరించిన వారిపై మాత్రమే చట్ట పరిధిలో కేసు నమోదయ్యాయన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.బి రాజేంద్రప్రసాద్ (ఉయ్యూరు) కుమార్తె వివాహ నిశ్చితార్థానికి చంద్రబాబు హాజరయ్యారు.ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలోను ఆయన పలువురు నేతలను కలిసారు.ఈ సందర్భంలో పోసాని అరెస్ అంశాన్ని మీడియా ప్రస్తావించగా స్పందిస్తూ చట్టాన్ని దుర్వినియోగం చేయాలని భావించిన వారు ఆ పరిధిలోనే ఇబ్బందులు పడతారన్నారు. చట్టాన్ని అతిక్రమించి నోటికి వచ్చినట్లు మాట్లాడి ఇప్పుడు స్క్రిప్టులు చదివామంటే సరిపోదు కదా అన్నారు. తమపై ఎటువంటి సాక్ష్యాలు, ఆధారాలు లేకుండా ఇష్టం వచ్చినట్లు కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన విషయం గుర్తు చేసుకున్నారు. వాటిపై ప్రతీకారంతో వ్యవహరించాలనే దిశలో తాము ఆలోచన చేయలేదన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్రంలో చాలా ఇబ్బందులు తలెత్తాయి. వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజన్ సర్కారు ఉంటేనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని భావించాం. నేను ఈ సభ ద్వారా పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నాను. నేను 4వ సారి ముఖ్యమంత్రినయ్యారు. మూడుసార్లు పెద్దగా ఇబ్బందులు లేవు. ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ఇబ్బందులు వస్తున్నాయి. సకాలంలో స్పందించి రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని మోడీని అభినందిస్తున్నాను నేను 9 సార్లు ఎమ్మెల్యే అయ్యాను. అప్పట్లో రోడ్లు కూడా ఉండేవి కాదు. ఎమ్మెల్యేకి కేవలం మిలటరీ జీపు, 3 గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేవారు. నేను గౌరవంగా జరిగిన సభలు చూశాను. కానీ గత ఐదేళ్లలో సభలు ఎలా జరిగాయో అందరూ చూశారు. గత ప్రభుత్వ విధానాలు,మాజీ సిఎం జగన్,ఆయన పార్టీ నేతల గురించి ప్రస్తావిస్తూ కౌరవసభను గౌరవసభగా చేస్తానని నేను చెప్పాను.

ప్రతిపక్షహోదా ఇస్తేనే సభకువస్తాం, అసెంబ్లీ జరగనిస్తామని చెప్పడం నా 40 రాజకీయ జీవితంలో మొదటిసారి చూశానని పునరుద్ఘాటించారు.బడ్జెట్ సమావేశాలు ఎంతో కీలకమైనవన్నారు. ఈ సభలకు ప్రత్యర్థి పార్టీ ఎంఎల్ఎలు హాజరు కావాల్సి ఉంది. బడ్జెట్‌పై ఆయా కేటాయింపులపైన సూచనలు చేయాల్సి ఉంది. అందుకు భిన్నంగా బడ్జెట్ సమావేశాలు ప్రారంభం రోజునే ప్రతిపక్ష హోదా కావాలంటూ సభను >>2

# విజయవాడ ముఠాకు హైదరాబాద్‌తో లింక్‌లు!

## పసికందుల విక్రయం వ్యవహారం

### సూత్రధారి సరోజినిపై రాచకొండ, ముంబయిలో కేసులు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** విజయవాడలో ఆదివారం నాడు పట్టుబడ్డ పసికందుల విక్రయ ముఠాకు హైదరాబాద్‌తో లింకులున్నట్లు తేలింది. హైదరాబాద్‌లో ఇటీవల పట్టుబడ్డ ఉత్తరాది రాష్ట్రాల శిశువుల విక్రయ ముఠాతో సంబంధం వున్నట్లు తేలింది. ఈ నేరగాళ్లు ముగ్గురు పసికందుల (ఇద్దరు మగ పిల్లలు, ఒక పాప)ను విజయవాడలో విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా అక్కడి పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఈ సందర్భంగా పసికందుల విక్రయ ముఠాకు నాయకురాలైన విజయవాడ వాసి బలగం సరోజినితో పాటు ఆమెకు బంధువులైన మరో నలుగురు మహిళలు అరెస్టయ్యారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ముగ్గురు పసికందులను పోలీసులు సంరక్షించి సంరక్షణ కేంద్రానికి తరలించారు. కాగా ఈ ముఠా నాయకురాలు సరోజినిపై గత ఏడాది మే నెలలో రాచకొండ పరిధిలోని మేడిపల్లిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన శిశువులు, పసిపిల్లల విక్రయాలకు సంబంధించిన కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో అరెస్టయిన సరోజిని గత ఏడాది ఆగస్టు నెలలో జైలు నుంచి బెయిలుపై బయటకు వచ్చి మరోసారి ఉత్తరాదిలో పసిపిల్లల విక్రయ ముఠాలతో జత కట్టి అక్కడి నుంచి చిన్నారులను తెప్పించి తెలుగు రాష్ట్రాలలో అమ్మకాలు చేస్తోంది. దీంతో పాటు ముంబాయిలోనూ ఈమెపై ఇదే రకం కేసు వుంది. గత ఏడాది మే నెల నుంచి ఇప్పటి వరకు సరోజిని ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన 26 మంది చిన్నారులను తెలుగు రాష్ట్రాలలో అమ్మకాలు సాగించిందని పోలీసులు తేల్చారు. కాగా రాచకొండ పోలీసులు ఇటీవల అరెస్టు చేసిన ఉత్తరాది రాష్ట్రాల శిశువుల విక్రయ ముఠాతోనూ సరోజినికి సంబంధాలున్నాయని భావిస్తున్నారు. రాచకొండ పోలీసులు 11 మందిని అరెస్టు చేయగా గుజరాత్‌కు చెందిన ఇద్దరు పరారీలో వున్నారు. ఈ కేసులో సరోజినిని విచారించేందుకు విజయవాడ కోర్టులో కస్టడీ పిటిషన్ వేసేందుకు రాచకొండ పోలీసులు నిర్ణయించారు.

# అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం లేదా?



భారీ వరదలకు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు (ఫైల్)

## బడ్జెట్‌లో ఏవీ కేటాయింపులు?

### ప్రాజెక్టు కొట్టుకుపోయి మూడు సంవత్సరాలవుతున్నా ఏదీ పురోగతి!

**రాజంపేట అర్బన్, మార్చి 2, ప్రభాతవార్త:** ఉమ్మడి కడపజిల్లా రాజంపేట మండలంలో చెయ్యేరు నదిపై నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం గత ఏడాది నవంబర్ 19న భారీ వరదల్లో కొట్టుకుపోయింది. రెండేళ్ల పాటు జగన్ సర్కార్ ప్రాజెక్టు పునర్నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ఏడాది రూ.787కోట్ల వ్యయంతో టెండర్‌లు పిలిచి మార్చిలో ప్రక్రియను పూర్తి చేసింది. అదే నెలలో పనులు దక్కించుకున్న హైదరాబాద్‌కు చెందిన రాఘవ ఇన్ ఫ్రా సంస్థ పనులు ప్రారంభించేందుకు జగన్ సర్కార్‌తో జరిపిన సంప్రదింపులు సఫలం కాకపోవడంతో పనులు ప్రారంభించి చేతులు ఎత్తేసింది. ఫలితంగా ప్రాజెక్టు కొట్టుకుపోయి మూడు సంవత్సరాలు కావస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది. టెండర్‌ల ప్రక్రియ తర్వాత ఎర్త్ డ్యాం కొట్టుకుపోయిన నేపథ్యంలో కాంక్రీట్ డ్యాం నిర్మించాలని ప్రతిపాదించారు.

అయితే తెలంగాణలో మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయిన నేపథ్యంలో కేంద్ర జలసంఘం అన్నమయ్య ప్రాజెక్టు కాంక్రీట్ డ్యాం నిర్మాణంపై కూడ సందేహాలు వ్యక్తం చేసింది. ఎందుకంటే అన్నమయ్య ప్రాజెక్టు చెయ్యేరు నదిపై నిర్మించిఉన్నారు. చెయ్యేరు నదిలో ప్రస్తుతం స్పిల్ వే ఎర్త్ డ్యాం ఉన్న చోట సొరంగాలు పెద్దఎత్తున ఉన్నాయి. నాడు అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణంలో కూడ డ్రిల్లింగ్ గ్రౌటింగ్ పద్ధతిలో సొరంగాలలోకి లిక్విడ్ సిమెంట్‌ను వందల టన్నులు పంపిన తర్వాతే ఇక ఇబ్బంది లేదని ఎర్త్‌డ్యాంను నిర్మించారు. అలాంటి సొరంగాలు ఉన్న నది గర్భంలో ఎర్త్ డ్యాం స్థానంలో పూర్తిగా >>2

# ఉపాధ్యాయ బదలీలకు ప్రత్యేక చట్టం!

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ బదలీలకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురాబోతోంది. శాసనసభ సమావేశాల్లో ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తోంది. ఇందుకు సంబంధించి ఉపాధ్యాయ బదలీల నియంత్రణ ముసాయిదా చట్టం 2025ను ఆన్‌లైన్‌లో ఉంచింది. బదిలీలను పారదర్శకంగా నిర్వహించేందుకు "సిఎస్ఇ-ఎపి..జివోవి.ఐఎన్ (ఆంగ్లంలో చిన్నఅక్షరాలు) వెబ్‌సైట్‌లో ముసాయిదాను అప్‌లోడ్ చేసినట్లు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు విజయరామరాజు తెలిపారు.

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుంచి సలహాలు, సూచనలు ఆహ్వానిస్తున్నారు. ఈనెల ఏడో తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా తమ సూచనలు, సలహాలను సంబంధిత వెబ్‌సైట్‌కు పంపాలని కోరారు. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ముసాయిదాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి ఏడాది జూన్ ఒకటో తేదీ నుంచి ఆ తర్వాత ఏడాది మే 31 వరకు విద్యా సంవత్సరంగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. బదిలీలకు అర్హతలను గమనిస్తేప్రధానోపాధ్యాయులు ఐదు విద్యా సంవత్సరాలు, ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లు ఒకేచోట పనిచేస్తే బదిలీలకు అర్హులుగా ముసాయిదాలో పొందుపరిచారు. రాష్ట్రంలోని పాఠశాలలున్న ప్రాంతాలను నాలుగు కేటగిరీలుగా విభజించారు. బదిలీలలో ప్రత్యేక పాయింట్లుతో పాటు ప్రాధాన్యతలు నిర్దేశించారు. ఉపా >>2

# మహిళాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

## 8 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభం

### రూ. 255 కోట్లతో పథకం అమలు: మంత్రి సవిత

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రన్న పాలనలో మహిళా సంక్షేమం జరుగుతుందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేసారు.సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని నమ్మిన వ్యక్తి సిఎం చంద్రబాబు నాయుడు అని తెలిపారు. చిల్లర దుకాణాలు, కుట్టు శిక్షణ, అగరబత్తీలు, పామాయిల్ తదితర చిన్నపాటి వ్యాపారాలవైపు నడిపిస్తూనే... ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మలు, మంగళగిరి, ధర్మవరం చీరలు, పూతరేకులు, చెక్క బొమ్మలు, పిల్లల ఆట బొమ్మల తయారీలో భాగస్వాములను చేస్తోందన్నారు. దీనిలో భాగంగా ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మహిళలకు టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యసాధనలో భాగంగా తమవంతు సంపద సృష్టిలో భాగస్వాములు కావాలని మంత్రి సవిత కోరారు. మహిళలకు సిఎం



చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్థిక మేలు కలిగేలా నిర్ణయం తీసుకుంది. టైలరింగ్‌లో మహిళలకు శిక్షణ అందజేసి, వారికి కుట్టు మిషన్లు ఉచితంగా అందజేయనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, ఇప్పటికే సిఎం చంద్రబాబు నాయుడు >>2





ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో, కారు

# ఘోర ప్రమాదం

# ఆటోను ఢీకొన్న కారు

## పసికందుసహా నలుగురు మృతి

### 'అనంత' జిల్లాలో దుర్ఘటన

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం సాయంత్రం కూడేరు మండలం కమ్మూరు గ్రామంవద్ద ఆటోను కారు ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న జంగం సరస్వతి (35), ఆమె 3 నెలల వయసుగల విద్యశ్రీతోపాటు ఆమె అక్కలు జంగం నీలావతి (42) యోగేశ్వరి (40) మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో అచ్యుత్ కుమార్, 2 సంవత్సరాల వయసుగల జ్ఞానేశ్వరి, ఆటో డ్రైవర్ లోకేష్ తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు సొంత అక్కచెల్లెలు కావడం విశేషం. మృతులందరూ గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామస్థులు. మృతుల కుటుంబ సభ్యులు, పోలీసులద్వారా తెలిసిన వివరాల మేరకు వివరాల్లో వెళితే...

గార్లదిన్నె మండలం మర్తాడుకు చెందిన జంగం సరస్వతికు ఉరవకొండ మండలం రాయంపల్లి గ్రామానికి చెందిన సతీష్‌తో దాదాపు మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇదివరకే 18 నెలల వయసుగల కుమార్తె జయశ్రీ ఉండగా మూడు నెలల క్రితం సరస్వతి మరో ఆడబిడ్డ విద్యశ్రీకు జన్మనిచ్చింది. ఈక్రమంలోనే ఆదివారం గ్రామంలో ఆటో మాట్లాడుకొని ఆమె తన అక్కలు నీలావతి, యోగేశ్వరి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి మెట్టినిల్లు ఉరవకొండ మండలంలోని రాయంపల్లి గ్రామానికి బయలుదే >>2

# 'గీత' దాటుతున్న హైకోర్టులు!

**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశంలోని కొన్ని హైకోర్టుల తీరుపై సుప్రీంకోర్టు మరోసారి అసహనం వ్యక్తం చేసింది. కోర్టులు తమ అధికార పరిధిని దాటిపోతున్నాయని, ఇది సరైన విధానం కాదని కోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. గతంలో ఎన్నిసార్లు ఈ విషయం ప్రస్తావించినప్పటికీ, హైకోర్టులు దీనిని పట్టించుకోలేదని సుప్రీం కోర్టు అసహనం వ్యక్తంచేసింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కేసుకు సంబంధించినది. అలహాబాద్ హైకోర్టు, ఒక వ్యక్తి మేలు కోసం రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆ ఉత్తర్వులను తిరస్కరించమని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ



సుప్రీంకోర్టు ఆగ్రహం
పరిధిని ఉల్లంఘించడం సరికాదంటూ వ్యాఖ్య

కేసులో, వ్యక్తి జిల్లా కోర్టు ద్వారా విడుదలైన తర్వాత హైకోర్టు అతని పెండింగ్ బెయిల్ దరఖాస్తుపై విచారణ జరిపింది.దరఖాస్తుకు ఇకపై ప్రామాణికత ఉండదని వెల్లడించారు.

అయితే ఒకసారి వ్యక్తి విడుదలైపోతే ఆ తర్వాత బెయిల్ దరఖాస్తుకు ఏవీ విలువ ఉండదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారం పై విచారణ జారీ చేయడం తగదని సుప్రీం కోర్టు హైకోర్టుకు సూచించింది. జస్టిస్ సంజయ్ కరోల్ మరియు జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం హైకోర్టు జోక్యం చేసుకోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. ఒకసారి వ్యక్తి విడుదలైపోతే, బెయిల్ దరఖాస్తుకు ఇకపై విలువ ఉండదని వెల్లడించారు. కోర్టు ఇందులోని తప్పులు పరిశీలించి, >>2

# విజయవాడ కనకదుర్గ ఆలయంలో 8 కీలక ఫైళ్లు గల్లంతు

**విజయవాడ, మార్చి2, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ శ్రీకనకదుర్గమ్మ దేవస్థానంలో అత్యంత కీలకమైన 8 ఫైళ్ళు గల్లంతయినట్లు అధికారులు గుర్తించారు. గతంలో పని చేసిన ఇఒల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వినిపిస్తున్నాయి. గల్లంతైన ఫైళ్ల వ్యవహారంపై ఇఒ, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ సంబంధిత విభాగాలకు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఇఒ ఫైళ్లను పరిశీలించిన క్రమంలో ఈ విషయాన్ని గుర్తించారు. దాంతో ఆయన ఫైళ్ల గల్లంతు విషయంపై సబంధిత అధికారుల నుంచి వివరాలుపై >>2

# మళ్లీ చక్రం తిప్పుతున్న 'మాజీ'లు!

## టిడిపి ప్రభుత్వంలోనూ వైఎస్సార్సీ హయాంలోని అధికారులకే పెద్దపీట!

### కొందరు మంత్రులు 'స్వలాభం' కోసం తాపత్రయం

### అవినీతికి అడ్డాలుగా మారిన పేషీలు!

### సిఎం చంద్రబాబు హెచ్చరికలు బేఖాతరు

**సచివాలయం, మార్చి 2 ,ప్రభాతవార్త :** సచివాలయం అన్ని విధాలా చితికిపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఒడ్డున పడేయడానికి సిఎం చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్ రేయింబవళ్లు పనిచేస్తుంటే కొందరు మంత్రులు మాత్రం దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకునే పనిలోపడ్డారు. రాష్ట్రాభివృద్ధి కంటే వ్యక్తిగత అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ, ప్రభుత్వ అధినేత సూచనలు, హెచ్చరికలను సైతం బేఖాతరు చేస్తున్నారు. మాన, ప్రాణ, ఆస్తులు సర్వశ్వం పోగొట్టుకొని పార్టీని అధికారంలోనికి తీసుకొచ్చిన తెలుగుతమ్ముళ్ళను, కార్యకర్తలను పక్కనబెట్టేసి, రాజకీయబద్ధ శత్రువైన గత వైఎస్సార్సీ ప్రభుత్వ పెద్దలు, మంత్రులతో అంటకాగిన ఉద్యోగులు, అధికారులను పేషీల్లో నియమిస్తున్నారు. ఇప్పుడు ఈఅంశమే రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసింది. 2019-24ఆ ఐదు సంవత్సరాలు టిడిపి ఉనికినే ప్రశ్నార్థకం చేసిన విషయం తెలిసిందే.ఆ ఐదేళ్ల పార్టీని కాపాడుకోవడానికి కిందిస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు పడరాని పాట్లు పడ్డారు.

సిఎం చంద్రబాబు సహా కింజరపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పట్టాభి సహా ఎందరో నాయకులు, కార్యకర్తలు జైలు పాలయ్యారు. ఒకవైపు అధికార పార్టీ వేధింపులు తట్టుకుంటూనే పార్టీని బలోపేతం చేసుకున్నారు. జనసేనాని పవన్ కల్యాణ్, బిజేపి సహకారంతో వైఎస్సార్సీని ఓడించి, పసుపు జెండాను ఎగురవేశారు. ఇంతటి ఇబ్బందికర పరిస్థితుల నుంచి అధికారంలోనికి వచ్చిన టిడిపి పెద్దలు ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పాలన అందించాలని నిర్ణయించారు. అందుకు తగ్గట్లుగానే మంత్రి వర్గాన్ని సిఎం చంద్రబాబు ఏర్పాటుచేసుకున్నారు. సీనియర్లతో పాటు కొత్తవారికి తన మంత్రివర్గంలో స్థానం కల్పించారు. ఇందులో టిడిపితోపాటు జనసేన,బిజేపి మంత్రుల కూడా ఉన్నారు.ఇక్కడి నుండి అసలు సినిమా ప్రారంభమైంది. మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కొందరు నాయకులు తమకు అప్పగించిన గురుతర బాధ్య >>2

3-3pg2exHMNWJQE.qxd:3-3pg2exHMNWJQE.qxd 1/1/02 9:10 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలో సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఫౌండేషన్ డేలో పాల్గొన్న కేంద్రమంత్రి బిఎల్ వర్మ

# కివీస్‌పై భారత్ విజయభేరి

## 44 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమి

**దుబాయ్, మార్చి 2:** ఛాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశను టీమిండియా అజేయంగా ముగించింది. సెమీస్ చేరిన భారత్ జట్టు ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈగెలుపుతో గ్రూప్-ఎలో అగ్రస్థానంలో నిలిచింది. మంగళవారం నాలుగోతేదీజరిగే తొలి సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడుతుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 249 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో భారత స్పిన్నర్ల ధాటికి న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే కుప్పకూలింది. కేన్ విలియమ్సన్ 81 పరుగులుచేసి ఒక్కడే పోరాటంసాగించాడు. మిచెల్‌శాంట్నర్28, విల్‌యంగ్ 22, డారిల్‌మిచెల్ 17, టామ్ లేథమ్ 14, గ్లెన్‌ఫిలిప్స్ 12 పరుగులుచేశారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్‌చక్రవర్తి తన రెండో వన్డేలో ఐదు వికెట్లతో జూలు విదిల్చాడు. 42 పరుగులిచ్చి ఐదు వికెట్లుతీశాడు. కుల్‌దీప్‌యాదవ్‌రెండు, హార్ధిక్ పాండ్య అక్షర్‌పటేల్, రవీంద్ర జడేజా చెరొక వికెట్‌తీశారు. భారత్ బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్ 79,అక్షర్‌పటేల్ 42, పరుగులుచేశారు. చివరిలో హార్దిక్ పాండ్య 45 పరుగులుచేసి దూకుడు చూపించాడు. కెఎల్‌రాహుల్ 23, రవీంద్ర జడేజా 16 పరుగులుచేశారు. రోహిత్‌శర్మ15, శుభ్‌మన్ గిల్‌రెండు, విరాట్ కోహ్లీ 11 నిరాశపరచడంతో భారత్30 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈదశలో శ్రేయస్, అక్షర్‌పటేల్‌లు టీమిండియాను ఆదుకున్నారు. ఈజోడీ నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. చివరిలో హార్దిక్ మెరుపులతో భారత్ స్కోరుబోర్డు పరుగులుపెట్టింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీఐదు, జెమీసన్ విలియమ్ ఓరూర్క్, శాంట్నర్, రచిన్‌రవీంద్ర, ఒక్కో వికెట్‌తీశారు.

## సూట్‌కేస్‌లో కాంగ్రెస్ మహిళా కార్యకర్త మృతదేహం

**చండీగఢ్, మార్చి 2:** నగరంలోని బస్టాండ్ సమీపంలో సూట్‌కేస్ పడి ఉండటం గుర్తించిన స్థానికుల్లో కలకలం రేగింది. తెరిచిచూసిన పోలీసులు అందులో యువతి మృతదేహం ఉండటంతో విస్తుపోయారు.మృతురాలిని కాంగ్రెస్ మహిళా కార్యకర్తగా గుర్తించారు. రాహుల్ గాంధీచేపట్టిన భారత్‌జోడోయాత్రలో ఆమె పాల్గొన్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. హర్యానాలోని రోహతక్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. సాంప్లా బస్టాండ్ సమీపంలో బ్లూకలర్‌లో ఉన్న పెద్దట్రావెల్ బ్యాగ్ పడిఉంది. అనుమానించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

సూట్‌కేస్‌లోని యువతి మృతదేహం బయటకుతీసి పోస్టుమార్టంకోసం ఆసుపత్రికి తరలించారు. మృతురాలిని 22 ఏళ్ల హిమానీ నర్వాల్‌గా గుర్తించారు ఆమెను హత్యచేసి మృతదేహాన్ని సూట్‌కేస్‌లో కుక్కి బస్టాండ్ సమీపంలో వదిలేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళ హత్యపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. మరోవైపు హతురాలు నర్వాల్ కాంగ్రెస్ కార్యకర్త అని ఆపార్టీ ఎమ్మెల్యే భరత్‌భూషణ్ బాత్రా తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రలో ఆమె చురుకుగా పాల్గొన్నట్లు చెప్పారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలసమయంలో భూపీందర్‌హుడా, దీపీందర్‌హుడా ప్రచారంలోకూడా ఆమె పాల్గొన్నట్లు తెలిపారు. తన కుమార్తె హిమానీ హత్యకు ఆపార్టీలోకొందరికి ప్రమేయం ఉండవచ్చని ఆమెతల్లిసవితా నర్వాల్ అనుమానం వ్యక్తంచేసారు. తనకుమార్తె రాజకీయంగా ఎదుగుతుండటంచూసి కొందరు సహించలేక ఆమెను హత్యచేసి ఉంటారని ఆమె ఆరోపించింది.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

>>విడిచిపోవడం, బడ్జెట్ కాగితాలు చించి విసిరివేయడం అనాగరికమన్నారు. అదో చీకటి రోజు. ప్రజలు 11 మందిని గెలిపించారు. వారు 11 గంటలకు వచ్చారు. 11 గంటల 11 నిమిషాలకు వెళ్లిపోయారు. కేవలం 11 నిమిషాలు ఉండి స్పీకర్‌ను కూడా అవమానించారు. ప్రజలు ఎన్నుకుంటేనే మనం సభలోకి వస్తాం. ముఖ్యమంత్రులు ఓడిన సందర్భాలూ ఉన్నాయి. కేజ్రీవాల్ ఎమ్మెల్యేగానూ గెలవలేదు. నాకు ప్రతిపక్షహోదా ఇస్తేనే సభకు వస్తాననడం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు.సంప్రదాయాలు మర్చిపోయి ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు హోదా మీరో నేనో ఇచ్చేది కాదు ప్రజలు మాత్రమే ఇచ్చేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే రూ. 6 లక్షల 50 వేల కోట్ల ఎంవోయూలు చేశాం. దీని ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఎన్టీపీసీ, జెన్ కో ఆధ్వర్యంలో రూ. 2లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌కు ప్రధాని ప్రారంభించారు. రామాయపట్నంలో రూ.95 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ పెడుతున్నారు. నక్కపల్లిలో ఫార్మా, కృష్ణపట్నం, ఓర్వకల్లు, కొప్పర్తి, కడపలో 4 ఇండస్ట్రియల్ పార్కు మంజూరయ్యాయి. తద్వారా ఉపాధి లభిస్తుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తయారుచేయబోతున్నాం. ఎనర్జీ సెక్టార్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7 లక్షల 50 వేలమంది ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ తెస్తాం. విశాఖలో గూగుల్ రాబోతోంది. టీసీఎస్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగ యువతకు రూ. 3 వేల భృతి ఇస్తాం. మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఫీజు రియింబర్స్‌మెంట్ కింద రూ.788 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం విద్యాశాఖలో రూ. 6,500 కోట్లు బకాయిలు పెట్టింది. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రులు పవన్ కల్యాణ్, లోకేష్‌ను అభినందిస్తున్నాం. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యామిత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి స్కూల్ కిట్స్ అందిస్తున్నాం. ప్రజలకు, జాతికి సేవ చేసిన వారి పేర్లను పథకాలకు పెడుతున్నాం. మెగా టీచర్స్ పేరెంట్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఎన్టీఆర్ వైద్యసేవకు రూ. 1770 కోట్లు కేటాయించాం. ఇంకా ఇవ్వాల్సి ఉంది. డిజిటల్ హెల్త్ కార్డులపై పర్యవేక్షణ చేస్తున్నాం. ఇందులో మనం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నాం. ఎన్టీఆర్ వైద్యసేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు సాయం చేస్తున్నాం. వైద్య ఖర్చుల విషయంలో మధ్యతరగతి వారు ఇబ్బందులు పడుతున్నారు. కనుక రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరికి రూ. 2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తాం. ప్రీమియం చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునే బాధ్యత తీసుకుంటాం. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 24 గంటల్లోనే రైతులకు రూ. 7,522 కోట్లు చెల్లించి ...32 లక్షల టన్నుల ధాన్యం సేకరించాం. ఏ రైతుకూ మోసం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# ఉపాధ్యాయ బదలీలకు ప్రత్యేక చట్టం!

>>ధ్యాయుల బదిలీలను ఇష్టారాజ్యంగా చేయకుండా ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముసాయిదాను రూపొందించింది.. వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 7 వరకు సలహాలు, సూచనలు పంపించాలని సూచించింది. మే 31 నాటికి 8 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు, ఐదేళ్ల సర్వీసు పూర్తయిన ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంటుందని పేర్కొంది.

రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు బదలీకి అర్హులని ప్రభుత్వం తెలిపింది. బదలీలను ఏడాదికి ఒక్కసారే చేస్తామని అదీ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా నిర్వహిస్తామని వెల్లడించింది. అయితే ప్రభుత్వ, మండలం, జిల్లా పరిషత్తు, పురపాలక, నగరపాలక సంస్థల పరిధిలోని పాఠశాలలకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రత్యేక చట్టం వర్తిస్తుంది. ఆదర్శ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కేజీబీవీలు, సొసైటీలు, ఇన్‌స్టిట్యూషన్‌లకు ఇది వర్తించదు. ఉపాధ్యాయులకు ఎన్నికలు, జనగణన, ప్రకృతి వైపరీత్యాల విధులు తప్ప బోధనేతర పనులు అప్పగించకూడదని ముసాయిదాలో ప్రభుత్వం పేర్కొంది. మే 31 నాటికి రెండేళ్ల సర్వీసే ఉండే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు బదలీల నుంచి మినహాయింపు ఉంటుంది. అభ్యర్థన చేసుకుంటే బదలీ చేస్తారు. బదలీలపై గ్రీవెన్స్ తర్వాతే కోర్టుకు వెళ్లాలి. ఇద్దరు ఉపాధ్యాయులకు ఒకే పాయింట్లుంటే సీనియారిటీని ప్రామాణికంగా తీసుకుంటారు. తర్వాత వయసును పరిశీలిస్తారు.

## ఇరాన్ కరెన్సీ పతనంతో ఆర్థిక మంత్రిపై అభిశంసన

**టెహ్రాన్,మార్చి 2:** ఇరాన్ కరెన్సీ నానాటికీ పతనం అవుతోంది. అమెరికా అద్యక్షుడుగా ట్రంప్ రెండోసారి పగ్గాలుచేపట్టినప్పటినుంచి పరిస్థితి మరింత దిగజారింది. కరెన్సీ కుప్పకూలిపోవడంపై స్థానికంగా తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. ఆర్థిక నిర్వహణలోపాలు ఉన్నాయంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాలతో దేశ ఆర్థిక మంత్రి అబ్దోల్‌నాజర్ హెమ్మతి అభిశంసన ఎదుర్కొన్నారు. ఆదివారం పార్లమెంటులోప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి 182 మంది మద్దతు పలికారని స్పీకర్ ఖాలిబఫ్ వెల్లడించారు. మొత్తం 273మందిలో మూడింట రెండొంతులు మద్దతు అవిశ్వాసానికే మొగు చూపించారు. ఇరాన్ రాజ్యాంగంప్రకారం మంత్రి తొలగింపు వెంటనే అమలుకు వస్తుంది.

ఇరాన్ ప్రధానిగా మసూద్‌పెజెష్కియాన్ అధికారంలోకి వచ్చిన ఆరునెలలకే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఓటింగ్‌ప్రక్రియ సందర్భంగా దేశాధ్యక్షుడు పెజెష్కియాన్‌మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రస్తుతం పశ్చిమదేశాలతో పోరాటంలో చిక్కుకుందన్నారు. ఆర్థికవ్యవస్థ సంక్లిష్టపరిస్థితులు ఎదుర్కొంటున్నదని ఆర్థికమంత్రి హెమ్మతితెలిపారు. ద్రవ్యోల్బణం 35శాతానికి చేరిందని, తగ్గించేందుకు కృషిజరుగుతున్నదన్నారు. పెజెష్కియాన్ అధికారంలో ఉన్నప్పటికీ భారీగా ఇరాన్ కరెన్సీ రియాల్స్ విలువలు పడిపోతున్నాయి.



ఆదివారం ఉత్తరాఖండ్‌లోని చమోలిజిల్లాలో మంచు చరియలు విరిగిపిడిన చోట సహాయక కార్యక్రమాలు చేపట్టిన సైనికులు

## మరోమూడు మృతదేహాలు

# వెలికితీసిన ఎస్డీఆర్ఎఫ్

**డెహ్రాడూన్, మార్చి 2:** ఉత్తరాఖండ్‌లోనిచమోలి జిల్లా మనా గ్రామంలో మంచు చరియలు విరిగిపడి ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. రెస్క్యూ సిబ్బంది మంచుదిబ్బల కిందనుంచి ఆదివారం మరోమూడు మృతదేహాలను వెలికితీసారు. దాంతోమొత్తం మృతుల సంఖ్య ఏడుకు చేరింది. రెండు రోజులక్రితం బార్డర్‌రోడ్ ఆర్గనైజేషన్‌కార్మికులున్న శిబిరంపైమంచుచరియలు విరిగిపడ్డాయి. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయ చర్యలుచేపట్టారు.ఆచూకీ దొరకని మరోమృతదేహంకోసం గాలిస్తున్నారు. బిఆర్వో కార్మికులు మంచు తొలగించేపనుల్లో ఉండగా మంచుచరియలు విరిగిపడి 58 మంది అందులో కూరుకుపోయారు.వెంటనే ఆర్మీ సహాయక బృందాలురంగంలోకి దిగి 54 మందిని కాపాడారు. వారిని ఎయిర్‌లిఫ్ట్‌లో జోషిమఠ్ ఆర్మీ ఆసుపత్రికి పంపించారు. తీవ్రంగా గాయపడిన నలుగురు కార్మికులు చికిత్సపొందుతూ మృతిచెందారు. ఆచూకీ దొరకని మిగిలిన నలుగురికోసం గాలిస్తుండగా ఆదివారం ఉదయం మరో మూడు మృతదేహాలు బయటపడ్డాయి. మరోకార్మికుడి జాడ తెలియాల్సి ఉంది. రెస్క్యూ ఆపరేషన్‌లోపాల్గొనేందుకు జోషిమఠ్‌నుంచి మరో ఎస్డీఆర్ఎఫ్ టీమ్ ఘటనాస్థలికి చేరింది.థర్మల్ ఇంజిన్ కెమేరాసాయంతో మంచులో చిక్కుకున్నవారికోసం గాలించారు.

# ఆటోను ఢీకొన్న కారు

>> రారు. వారి ఆటో కూడేరు మండలం కమ్మూరు గ్రామంవద్దకు చేరుకోగా ఎదురుగా వేగంగా వచ్చిన కారు ఆటోను బలంగా ఢీకొంది. దీంతో ఆటో అమాంతం గాల్లోకి ఎగిరిపడి నుజ్జునుజ్జుకాగా ఘటనా స్థలంలోనే జంగం సరస్వతి మృతి చెందగా ఆమె 3 నెలల వయసుగల విద్యశ్రీ, ఆమె అక్కలు నీలావతి, యోగేశ్వరిలు అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అదే కుటుంబానికి చెందిన అచ్యుత్‌కుమార్, 2 సంవత్సరాల వయసుగల జ్ఞానేశ్వరితోపాటు ఆటో డ్రైవర్ లోకేష్ చికిత్స పొందుతున్నారు. పీవీకేకే కళాశాలకు చెందిన 5 మంది విద్యార్థులు కారులో ఉరవకొండ మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం పెన్నహోబిళానికి విహార యాత్రకు వచ్చి తిరిగి వెళుతు ఆటోను ఢీకొన్నట్లు తెలుస్తోంది. ప్రమాదంలో కారులోవున్న విద్యార్థులకు కూడా గాయాలైనట్లు సమాచారం. ఘటనా స్థలాన్ని సిబ్బందితోపాటు పరిశీలించిన కూడేరు సీఐ రాజు అక్కడి పరిస్థితిని సమీక్షించారు. కారులో ఉన్న విద్యార్థులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో మర్తాడుతోపాటు, రాయంపల్లి గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మహిళాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

>>నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తుంది.. తాజాగా మరో టైలరింగ్ లో శిక్షణ అందజేసి, ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వాలని సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించడంపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. విద్య, ఉద్యోగావకాశాల్లో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదే. ఇంటి పట్టున ఉండే మహిళలకు ఆర్థిక భరోసా కలిగేలా టైలరింగ్ లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లబ్ధిదారులకు బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈశిక్షణా కేంద్రాలు ప్రారంభం కానున్నాయి. బిసి వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మందికి, ఈడబ్లూఎస్ సామాజిక వర్గానికి చెందిన 45,772 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా అదే సామాజిక వర్గానికి చెందిన 11,016 మందిని ఎంపిక చేయనున్నారు. 90 రోజుల పాటు శిక్షణ...ఉచితంగా కుట్టు మిషన్లు మహిళలకు భవిష్యత్తుపై భరోసా లభించేలా టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వంనిర్ణయించింది. శిక్షణఅనంతరం లబ్ధిదారులకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేయనున్నారు. మహిళల ఆర్థిక స్వేచ్ఛకు మరెన్నో పథకాలు సంపద సృష్టిలో మహిళలను భాగస్వాములను చేసేందుకు చంద్రన్న ప్రభుత్వం వారిని వివిధ వృత్తులను ప్రోత్సహిస్తోంది.

# అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం లేదా?

>>కాంక్రీట్ డ్యాం నిర్మించాలంటే ఎంత క్లిష్టమైన సమస్యో గత అనుభవాలను పరిశీలిస్తే స్పష్టం అవుతుంది. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న 5గేట్లకు తోడు మరో 16గేట్లు ఏర్పాటుచేయాల్సి ఉంది. ఈ కాంక్రీట్ డ్యాం ద్వారా 8.22లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిన ప్రాజెక్టు నుంచి విడుదల అయ్యేలా చూడాలని కేంద్ర జల సంఘం సూచించింది. ఈ నేపథ్యంలోనే జగన్ సర్కార్ అధికారం కోల్పోక ముందు చివరగా జిల్లా ప్రాజెక్టు అధికారులు రెండు ఆకృతులను ఆమోదం కోసం పంపారు. ప్రాజెక్టు పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు ముందు జిల్లా జలవనరుల శాఖ అధికారులు నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖకు నాలుగు నెలల క్రితం లేఖ కూడ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ నేపథ్యంలోనే రెండు నెలల క్రితం కడప పర్యటనకు వచ్చిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తనను కలిసిన తెలుగుదేశం, జనసేన నాయకులతో నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం పెంచాలని ఒక డిమాండ్, అసలు ప్రాజెక్టు కట్టితే ఎంతమందికి లాభం, ఎంతమందికి నష్టం, కట్టకపోతే ఎవరికి లాభం ప్రత్యామ్నాయ చర్యలుచేపడితే ఎలా ఉంటుంది, అసలు ప్రాజెక్టు కట్టాలంటే ఎన్నేళ్లు పడుతుందో తెలియదు కదా. అలాంటప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం గురించి ఎందుకు అడుగుతారని పరోక్షంగా వ్యాఖ్యానించారు. అయితే కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి 8నెలలు కావస్తున్న ప్రాజెక్టులో కదలిక లేదు. అంతేకాకుండా అన్నమయ్య ప్రాజెక్టు అధికారులు ఈ ఏడాది మార్చి వరకు కనీసం 5కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు. అలాగే ప్రాజెక్టు పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తారనే ఉద్దేశంతో 2025-26 బడ్జెట్‌లో 170కోట్లు అవసరం అవుతాయని జిల్లా చీఫ్ ఇంజనీర్‌కు ప్రతిపాద నలు పంపారు. అదే ప్రతిపాదనలు ప్రభుత్వానికి చీఫ్ ఇంజనీర్ పంపినట్లు తెలుస్తోంది. అటు మార్చి వరకు 5కోట్లు కానీ కొత్త ఆర్థిక సంవత్సరానికి 170కోట్ల నిధుల మాట అటు ఉంచి పక్కన పెట్టి కేవలం 10లక్షల నిధులు మాత్రమే కేటాయించి బడ్జెట్‌లో అన్నమయ్య ప్రాజెక్టుకు షాక్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై డబుల్ ఇంజన్ సర్కార్ ఏమి ఆలోచిస్తోంది. ప్రాజెక్టును ఎప్పుడు పట్టాలు ఎక్కిస్తోంది. 22500ఎకరాలకు నీరందించే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం చేయకపోతే రాజంపేట, పుల్లంపేట మండలాల్లో కనీసం 30వేల ఎకరాల ఆయకట్టుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదంఉంది. ఆకేపాడుప్రాంతంలో 10గ్రామ పంచాయతీలు, రాజంపేట ప్రాంతంలో 5గ్రామ పంచాయతీల్లో కలిపి వేల ఎకరాల్లో భూ గర్భ జలాల ఆధారంగా ఆరటి, బొప్పాయి సాగుచేస్తారు. బ్రాహ్మణ పల్లి, వరదయ్య గారి పల్లి, కూచివారి పల్లె, మిట్టమీది పల్లె, శవనవారి పల్లె, మేకవారి పల్లె, వరదయ్య గారి పల్లె పంచాయతీలలో 1000అడుగుల లోతు బోర్ వేస్తే కానీ నీరు కనిపించని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు 55వేల జనాభా ఉండే రాజంపేట పట్టణానికి నీరందించే ఫిల్టర్ పాయింట్‌లు ఎర్త్ డ్యాంకు, హెడ్ రెగ్యులేటర్‌కు సమీపంలోనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై కూటమి సర్కార్ త్వరగా నిర్ణయం తీసుకోవాలని వేలాది మంది రైతులు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి 787కోట్ల నిధులు అవసరం అయిన నేపథ్యంలో గతంలోలాగానే ఎర్త్ డ్యాం అయిన కనీసం నిర్మించాలని తాత్కాలిక ఉపశమనంగా భావిస్తామని రైతులు వాపోతున్నారు. కాగా అన్నమయ్య ప్రాజెక్టును తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 1999లో సత్వర సాగునీటి ప్రయోజన పథకం(ఏఐడీపీ) కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించారు. కనీసం ఈ పథకం ద్వారా అయినా నిధులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో కూటమి సర్కార్ సంప్రదించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ప్రాజబెక్టు ఎర్త్ డ్యాం ప్రకృతి వైపరీత్యాల ప్రభావంతోనే వరదలు సంభవించి కొట్టుకుపోయింది. దీని వల్ల ప్రాజెక్టు పునర్నిర్మాణానికి విపత్తు నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంతో చర్చించాల్సిన అవసరం కూడ ఎంతైనా ఉంది.

# మళ్లీ చక్రం తిప్పుతున్న 'మాజీ'లు

>> తలు మరిచి, పచ్చనోట్లు కూడబెట్టుకునే పనిలో పడినట్లు తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ క్రమంలో వైఎస్సార్సీ నాయకులతో కుమ్మక్కైన వాళ్లకు కాంట్రాక్టర్లు, ఇతర పనులు సైతం కట్టబెడుతున్నారనే ఆరోపణలు స్వయంగా టిడిపి కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి. అధికారంలోనికి వచ్చిన మొదటి రెండు మూడు నెలలు సైలెంట్‌గా ఉన్న కొందరు మంత్రులు ఆ తర్వాత తమ నిజ స్వరూపాన్ని బయటపెట్టసాగారు.ప్రతి పనికి ఓ రేటు పెట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో మంత్రుల వద్ద పనిచేసి చేతివాటం చూపడంలో సిద్ధహస్తులైన కొందరు ఎఎలను, పిఎస్‌లను, ఓఎస్డీలను తమ వద్ద నియమించుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇటీవల వ్యవసాయ శాఖ పేషీలో కొందరు అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి.ఆ అధికారుల్లో కొందరు గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో పనిచేసినవారే ఉన్నారని తెలియడంతో సిఎం చంద్రబాబు చర్యలకు ఉపక్రమించారు. ఆ పదిమంది ఉద్యోగులను తొలగించారు. హోంమంత్రి పిఎగా పనిచేసిన వ్యక్తిపై తీవ్ర ఆరోపణలు రావడంతో చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ శాఖలోనూ ఇటువంటి ఆరోపణలే వచ్చాయి. ఒకవైపు సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్.. గత ప్రభుత వంలో పనిచేసిన వారిని పేషీల్లో నుంచి తొలగించాలని ఆదేశిస్తున్నా మంత్రులు పట్టించుకోవడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.తాము చేసేదంతా సిఎం చంద్రబాబుకు తెలుసు..ఎన్నికల్లో ఖర్చుపెట్టిన డబ్బులు ఎలా సంపాదించాలి? అని అనుచర వర్గం వద్ద కొందరు మంత్రులు వ్యాఖ్యానిస్తున్నట్లు తెలిసింది.

బిసి సంక్షేమ శాఖలోని ఓ నియామకంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.గత ప్రభుత్వంలో ఓ మంత్రిదగ్గర పనిచేసిన వ్యక్తిని బిసి సంక్షేమ శాఖలో ఏరికోరి తీసుకొచ్చి కీలకమైన బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ఆ అధికారిని బిసి సంక్షేమ శాఖలోకి తీసుకురావడానికి పెద్దతంతే నడిచినట్లు తెలిసింది.జీవో అయితే వివాదం అవుతుందని,మెమో ఇచ్చి ఓడిపై సెలెంట్‌గా తీసుకొచ్చారు.ప్రస్తుతం ఆయనకు కీలకమైన బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది.వైఎస్సార్సీ ప్రభుత్వంలో మాజీమంత్రి దగ్గర అడిషనల్ పీఎస్‌గా పనిచేసిన వ్యక్తిని గుట్టుచప్పుడు కాకుండా అదీ ఓడిపై తీసుకురావడమే ఇప్పుడు చర్చకు కారణమైంది.

వైఎస్సార్సీ అనుకూలమైన, తొత్తులుగా ఉన్న అధికారులపై కొందరు మంత్రులు చూపుతున్న అవిభాజ్యమైన ప్రేమపై అటుపార్టీలోనూ,ఇటు ప్రభుత ంలోనూ తీవ్ర చర్చ నడుస్తుంది.సదరు మం త్రుల తీరుపై టిడిపి క్యాడర్‌లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది.ఐదేళ్ల పాటు తమను అన్ని రకాల వేధించిన జగన్ ప్రభుత్వ పెద్దలతో అంటకాగిన ఉద్యోగులను టిడిపి ప్రభుత్వంలోనూ అవే బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నిస్తున్నారు.వారు తప్ప మరే అధికారులు పేషీల్లో పనిచేయడానికి పనికిరారా? అని నిలదీస్తున్నారు.ఇప్పటికే మంత్రుల కార్యాలయాలు,రాష్ట్ర సచివాలయం నుండి కీలకమైన విషయాలు లీకైన ఘటనలు బయటపడ్డాయని, ఇప్పటికైనా మేలుకోకుంటే భవిష్యత్తులో పార్టీకి, ప్రభుత్వానికి తీవ్ర నష్టం కలిగే ప్రమాదముందని టిడిపి కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# ఆలయంలో 8 కీలక ఫైళ్లు గల్లంతు

>> ఆరా తీశారు. కోర్టుకు వెళ్లిన ఉద్యోగుల సర్వీస్ సంబంధించిన కేసుల ఫైళ్లు గల్లంతు అయినట్లు గుర్తించారు. ఈ ఫైళ్ల ఆధారంగానే కోర్టు కేసుల్లో కౌంటర్ వేయడానికి అవకాశం ఉంటుంది. ఫైళ్లు కనిపించకపోవడంతో ఇఒ వాటికి సంబంధించిన అధికారులను పిలిచి వివరాలు అడిగారు. ఉద్యోగులు సైతం సరైన సమాధానాలు చెప్పకుండా మౌనం వహించినట్లు సమాచారం . మాయమైన ఫైళ్ల గురించి గతంలో పనిచేసిన ఉద్యోగులు, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యో గులు సమాధానం చెప్పాలని ఇఒ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతానికి హెడ్ ఆఫీసు నుంచి ఫైళ్లు తెప్పించుకుని కోర్టులో కౌంటర్ వేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. కోర్టుకు వెళ్లిన ఉద్యోగుల సర్వీస్ సంబంధించిన కేసుల ఫైళ్లు గల్లంతు కావడం అనుమానాలకు తావిస్తుందని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ ఫైలింగ్ చేయకపోవడంవల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుత అధికారులు అంటున్నారు. ఇఒ, దేవాదాయ శాఖ కమిషనర్ ఒకరే కావడంతో ఫైళ్ల గల్లంతుకు కారణమైనవారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

# 'గీత' దాటుతున్న హైకోర్టులు!

>> మరింతగా జోక్యం చేసుకోవద్దని సూచించారు. హైకోర్టులు తమ అధికారాన్ని అనుసరించి, ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సుప్రీం కోర్టు అనేకసార్లు మందలించింది. హైకోర్టులు తమ పరిధి దాటడం సరికాదు అని స్పష్టం చేసింది. ఇలాంటి తీర్పులు కోర్టుల మధ్య పరస్పర అనుమానాలను నివృత్తిచేయడానికి ఈ తీర్పు ఒక సంకేతంగా ఉంటుంది, వాస్తవానికి సుప్రీం కోర్టు న్యాయవాదులకు, హైకోర్టుల మార్గదర్శకత్వం అవసరం లేదని తెలియజేస్తోంది. హైకోర్టులు సుప్రీం కోర్టు నిర్ణయాలను అనుసరించి, అధికారం దాటకుండా న్యాయవిచారణ జరిపేలా పాటించాలి. ఇలాంటి తీర్పులు కోర్టుల మధ్య పరస్పర అనుమానాల సృష్టిని నివారించడానికి, నిర్ణయాలు మరింత స్పష్టంగా ఉండేందుకు దోహదం చేస్తాయి.సుప్రీం కోర్టు యొక్క ఈ తీర్పు భారతదేశంలో న్యాయవ్యవస్థకు మరింత పారదర్శకత మరియు ఖచ్చితత్వం స్పష్టంచేస్తోంది. ఇలాంటి తీర్పులు కోర్టుల మధ్య అనుమానాలను నివారించడానికి సహాయపడతాయి. ఈ నిర్ణయాలు మరింత స్పష్టతను అందించడానికి మార్గం సులభతరం చేస్తాయి.

# అనుమతులు లేకుండా విదేశ పర్యటనలు

## పివి సునీల్ కుమార్ సస్పెన్షన్

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ అనుమతులు లేకుండానే అనేక విదేశీ పర్యటనలు చేసిన అప్పటి సిఐడి మాజీ అదనపు డిజిపి పివి సునీల్ కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.2024 ఫిబ్రవరిలో జార్జియా పర్యటనకు అనుమతి తీసుకున్నప్పటికీ, ఆ అనుమతులను డివియేట్ చేసి సునీల్ కుమార్ దుబాయ్‌లో పర్యటించినట్లు ప్రభుత్వం గుర్తించింది. అంతేకాదు, 2023 సెప్టెంబర్ 2న ఎమిరేట్స్ విమానం నెరీ 525 ద్వారా హైదరాబాద్ నుంచి స్వీడన్‌కు వెళ్లి, సెప్టెంబర్ 11న నెరీ 526 విమానం ద్వారా తిరిగి వచ్చినట్లు గుర్తించారు. ఈ ప్రయాణానికి ఆయన ప్రభుత్వం నుండి అనుమతి పొందలేదు.అదే విధంగా, 2023 ఫిబ్రవరి 1న నెరీ 525 విమానం ద్వారా హైదరాబాద్ నుండి దుబాయ్ మీదుగా అమెరికా వెళ్లి, ఫిబ్రవరి 28న నెరీ 524 విమానం ద్వారా తిరిగి వచ్చినప్పటికీ, ఈ ప్రయాణానికి కూడా సునీల్ కుమార్ ప్రభుత్వ అనుమతులు పొందలేదని తేలింది. అంతకుముందు, 2022 డిసెంబర్ 14 నుండి 19 వరకు జార్జియా పర్యటనకు అనుమతి తీసుకున్నప్పటికీ, దుబాయ్‌లోనే పర్యటించినట్లు ప్రభుత్వ విచారణలో వెల్లడైంది.ఇప్పటివరకు గుర్తించిన ఉల్లంఘనలలో 2021 అక్టోబర్ 2న నెరీ 525 విమానం ద్వారా హైదరాబాద్ నుండి దుబాయ్ వెళ్లి, అక్టోబర్ 10న నెరీ 524 విమానం ద్వారా తిరిగి రావడం కూడా ఉంది. ఈ ప్రయాణానికి కూడా ఆయన అనుమతి పొందలేదు. అంతేకాదు, 2019 డిసెంబర్ 21 నుండి 2020 జనవరి 4 వరకు అమెరికా పర్యటనకు అనుమతి తీసుకుని, అనుమతులకు విరుద్ధంగా యునైటెడ్ కింగ్డమ్‌లో పర్యటించినట్లు గుర్తించారు.ఈ విదేశీ పర్యటనలు అనుమతుల మేరకు జరగకపోవడంతో, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన నేపథ్యంలో పివి సునీల్ కుమార్‌ను ప్రభుత్వం ఈ రోజు సస్పెండ్ చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజుపై గతంలో జరిగిన హత్యాయత్నం కేసులో ఐపిఎస్ అధికారి సునీల్‌నాయక్‌ను విచారణకు పిలుస్తూ పోలీసులు ఫ్యాక్స్, వాట్సప్ ద్వారా నోటీసులు పంపారు.

## వారం - వర్జ్యం

తేది : 03-03-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చవితి సా. 6.03
రేవతి ఉ.6.38, అశ్వని తె.4.29
వర్జ్యం రా.12.50-2.18
దు.ము.12.52-1.39 2) ము.3.13-4.00
శుభసమయం : ఉ.6.00-7.00, సా.4.15-4.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు. తీర్థ యాత్రలు.

**వృషభం :** రుణ బాధలు తొలుగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**మిథునం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు నిదానంగా పరిష్కరించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** మిత్రాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ధన, వస్తులాభాలు పొందుతారు.

**సింహం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. అధిక ధనవ్యయం వుంటుంది.

**తుల :** కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మకరం:** స్థిరాస్తి వివాదాలు అని నంతన ఒప్పందాలు కుదురుతాయి. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో మంచి మార్పులు.

**మీనం :** అనుకోని ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వస్తు, వస్త్రా లాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3-3Pg3exHMNWJQE.qxd:3-3Pg3exHMNWJQE.qxd 1/1/02 9:12 AM Page 1



# విఆర్ఓకు ఒక సచివాలయం మాత్రమే కేటాయించాలి

**విజయవాడ, మార్చి 2, ప్రభాతవార్త :** ఒక విఆర్ఓకు ఒక సచివాలయ బాధ్యతలు మాత్రమే అప్ప గించాలని, ప్రస్తుతం వున్న ఒక పంచాయితీ సెక్రటరీ, ఒక డిజిటల్ అసిస్టెంట్, ఒక వెల్ఫేర్ అసిస్టెంట్, ఒక మహిళా పోలీస్‌ను అలాగే వుంచాలని ఏపి విఆర్ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం సచివా లయాలు తెచ్చి తమ నెత్తిన రుద్ది ఇబ్బందులు పెట్టారన్నారు. దాంతో తాము కోరి తెచ్చుకున్న ఇప్పటి ప్రభుత్వం గ్రామవార్డు సచివాలయాల రేషనలైజేషన్ పేరుతో రెండు/మూడు సచి వాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా విభజించడం వల్ల తమపై పనిభారం పెరుగుతుందని, ఇప్ప టికే రెవెన్యూ, ఇతర శాఖల విధులు నిర్వహిస్తు ఇబ్బంది పడుతుంటే రెండు/మూడు సచివాల యాలు విఆర్‌వోలకు అప్పగిస్తే రెవెన్యూ వ్యవస్థ మూలన పడే పరిస్థితి వస్తుందన్నారు. టైంతో సంబంధం లేకుండా పనిచేసే తమపై పనిఒత్తిడి పెంచవద్దని రాష్ట్రముఖ్యమంత్రిని, రెవెన్యూ మం త్రిని కోరారు.

# చంద్రబాబు వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం

## కూటమికి, మీకు ఓట్లేసిన వారికే సిఎంవా

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి డైరెక్టుగా కానీ, ఇన్‌డైరెక్టర్‌గా కానీ పనులు చేయకూడదంటూ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం జిల్లా వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి సాకే శైలజా నాథ్‌తో కలిసి ఆదివారం ఆయన విలేకర్ల సమా వేశంలో మాట్లాడారు. వైసిపి శ్రేణులకు పనులు చేస్తే పాముకు పాలు పోసినట్లే అని మాట్లాడటం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. రాజ్యాంగ బద్దంగా ప్రజలందరికీ పారదర్శక పాలన అందించాల్సిందిపోయి, సుదీర్ఘరాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబునాయుడు తన స్థాయిని దిగజారి ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయలేద న్నారు. చంద్రబాబునాయుడు కూటమి పాల కులకు, టిడిపికి, ఓట్లు వేసిన వారికి మాత్రమే ముఖ్యమంత్రినా అని ప్రశ్నించారు. గతంలోనే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, చంద్రబాబు గురించి మాట్లాడుతూ టిడిపిలోకి చేర్చుకుని తన కూతురుని ఇచ్చి పెళ్లి చేసి వెన్నుపోటుకు గురై పాముకి పాలుపోసిన రీతిలో చంద్రబాబు వ్యవహరించారని వ్యాఖ్యానించారన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కంటే రెడ్‌బుక్ రాజ్యాంగమే నడుస్తోందని చంద్రబాబు తన వ్యాఖ్యలను విరమించుకోవాలని ఆయన సూచించారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు వైసిపి శ్రేణులకు పనులు చేయవద్దని మాట్లాడి సీఎంగా చేసిన ప్రమాణాన్ని విస్మరించారని విమర్శిం చారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాష్ట్ర ప్రజలను సమాన దృష్టితో చూస్తానంటూ చేసిన ప్రమాణాన్ని చంద్రబాబునాయుడు మరిచి పోయారా అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాం గంలో ఎలాంటి వివక్షతకు తావు లేదని రాష్ట్ర ప్రజలందరినీ సమదృష్టితో చూడాల్సిన బాధ్యత సీఎంపై ఉందన్నారు. 9 నెలల పాలనలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొం టున్న చంద్రబాబు తన చేతగాని తనాన్ని గత వైసిపి ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజా పాలన అందించాలంటే రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి అంబేద్కర్ రాజ్యాంగంతోపాటు వైఎస్ జగన్ పాలన నుంచి స్ఫూర్తి పొందాలని ఆయన సూచించారు. ఇప్ప టికైనా చంద్రబాబునాయుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఎన్నికల హామీలను అమలు చేయాలని ఆయన సూచించారు.

# సమయపాలన,సమయ స్ఫూర్తితో ప్రధాన ఉత్సవాలు విజయవంతం

**శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త:** ఉత్సవాల్లో సమయపాలన,పరిపాలనలో సమయస్ఫూర్తితో శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు విజయవంతం అయ్యాయి. కృషి, పట్టుదల,జవాబుదారి తనం ఉంటే ఎంతటి క్లిష్ట కార్యక్రమాల్ని అయినా సునాయాశంగా విజ యవంతం చేయవచ్చునని స్థానిక శాసన సభ్యు డు సుదీర్‌రెడ్డి ఆలయ కార్యనిర్వ హణాధికారి డి.బాపిరెడ్డి నిరూపించారు.శివరాత్రి బ్రహ్మో త్సవాలకు రెండు నెలల ముందు వచ్చి బాధ్య తలు స్వీకరించిన ఆయన నాయకులు, మం త్రులు,జిల్లా కలెక్టర్, ఎస్‌పిల సూచనలతో పాటు తన పట్టుదల,క్రమశిక్షణతో శివరాత్రి బ్ర హ్మోత్స వాల్లోని ప్రధాన ఉత్సవాల్ని ముం దుగా ప్రకటించినట్లే 'నభూతో అన్నట్లు' నిర్వ హించి పట్టణంలో శభాష్ అనిపించుకున్నారు. 'ఎట్టా జరుగుతాయబ్బా మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలని బెంగపడిన వారు ఊపిరి పీల్చు కున్నారు.సిబ్బందిలో ఓ సందిగ్ధత చోటు చేసు కుంది. అయితే ఏ పని ఆలస్యం జరగకుండా చక చకా ఇంజనీరింగ్ విభాగం పనులు నిర్వ హించారు. ఉత్సవాలకు సంబంధించిన ప్రతిదీ పూర్తి చేశారు.

# హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణానికి టెండర్లు

## 17వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్ల దాఖలుకు గడువు

**విజయవాడ మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో హైకోర్టు, అసెంబ్లీ శాశ్వత భవనాల నిర్మాణాలకు సీఆర్డీఏ టెండర్లు ఆహ్వానించింది. రూ.768 కోట్ల అంచనాతో శాసనసభ , రూ.1048 కోట్ల అంచనాతో హైకోర్టు భవనాలు నిర్మించేందుకు ఏజెన్సీల నుంచి టెండర్లు(బిడ్లు)ఆహ్వానించారు ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్ల దాఖలుకు గడువు ఇచ్చారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్‌ను తెరవనున్నారు. అనంతరం ఫైనాన్షియన్ బిడ్లను తెరచి అర్హతలను పరిశీలించి ఏజెన్సీలను ఖరారు చేయనున్నారు. భవనంఆకృతులు నిర్మాణ శైలిపై అవగాహన కల్పించింది. అసెంబ్లీ భవనాన్ని అమరావతి ప్రభుత్వ సముదాయం లోని సూపర్ బ్లాక్ ఈలో నిర్మించనున్నారు. 103.76 ఎక రాల్లో 11.21లక్షల చదరపు అడుగులు విస్తీర్ణం లో రూపుదిద్దుకోనుంది. బేస్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మూడు అంతస్తులతో అసెంబ్లీ భవనాన్ని విభిన్నంగా రూపుదిద్దారు. లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ డిజైన్ చేసింది. పైన ఎత్తైన శిఖరం ఆకారంలో ఆకృతి ఉంటుంది. అందులో పైకి వెళ్లి అమరావతి నగరాన్ని చూసేలా ప్రణాళిక చేశారు. 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ భవనానికి అంచనాలు రూపొందించిన సమయంలో రూ.555 కోట్ల వ్యయమవుతుందని తేల్చారు. వైకాపా ప్రభుత్వం రాజధానినిర్మాణాన్ని నిలిపివేయడంతో అంచనా వ్యయం పెరిగి రూ.768కోట్లకు చేరింది. మొదటిఅంతస్తులో మంత్రుల ఛాంబర్లు అసెంబ్లీ హాల్, కౌన్సిల్ హాలు, క్యాంటీన్లు, సెంట్రల్ హాలు లైబ్రరీ ఉంటాయి. రెండో అంతస్తులో కమిటీల ఛాంబర్లు, సభ్యుల లాంజ్ అసెంబ్లీ కౌన్సిళ్ల హాళ్లు శిక్షణ కేంద్రం వంటివి రాను న్నాయి. మూడో అంతస్తును నగరాన్ని చూసేం దుకు ఉద్దేశించారు. శాశ్వత హైకోర్టు భవనాన్ని అమరావతి ప్రభుత్వ సముదాయంలోని సూపర్ బ్లాక్ ఎఫ్‌లో నిర్మించనున్నారు. మొత్తం 42.36 ఎకరాల్లో 20.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రానుంది. బేస్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు 7 అంతస్తులతో భవనాన్ని డిజైన్ చేశారు. ఏడో అంతస్తులో పూర్తిస్థాయి కోర్టు సమావేశ మందిరం, డైనింగ్ హాల్, సువి శాల గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నారు. గతంలో అంచనా వ్యయం రూ.860 కోట్లు కాగా 2019 ఫిబ్రవరి 3న అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. తాజా అంచనా ప్రకారం ఈ భవన నిర్మాణ వ్యయం రూ.1048 కోట్లకు చేరింది. అసెంబ్లీ భవనం విభిన్నంగా ఉండ టంతో కాంట్రాక్టర్లు అభ్యర్థనను అనుసరించి ఫోస్టర్స్ సంస్థతో ఇటీవల సీఆర్డీఏ వర్క్‌షాప్ నిర్వహించింది.

# అంబాసిడర్‌గా మీనాక్షి చౌదరి నియామకం నిజం కాదు

**విజయవాడ, మార్చి2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మహిళా సాధికారిత బ్రాండ్ అంబాసిడర్‌గా హీరో యిన్ మీనాక్షి చౌదరి నియమితులైనట్లు జరుగు తున్న ప్రచారం నిజం కాదని ఏపీ ప్రభుత్వ స్పష్టం చేసింది. హీరోయిన్ మీనాక్షి చౌదరిని రాష్ట్ర మహిళా సాధికారిత బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మీనాక్షి చౌదరి నియామకం పట్ల సామాజిక మాధ్యమాల్లో వస్తోన్న ప్రచారం పూర్తిగా అవాస్తమని స్పష్టం చేసింది. ఈ మేరకు




ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ప్రభుత్వం పేరుతో ఉద్దేశపూర్వకంగా ఇటువంటి తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై, ఫేక్ ప్రచారం చేస్తున్నవారిపై చట్టప రమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించింది. మీనాక్షిచౌదరి గుంటూరు కారం, లక్కీ భాస్కర్ చిత్రాల్లో నటించారు. ఈ చిత్రాల మంచి హిట్‌లు అందుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది విడుదలైన సంక్రాంతికి వస్తున్నాంలో వెంకటేశ్ ప్రియురాలిగా ప్రేక్షకులకు దగ్గర య్యారు. ఈ క్రమంలో ఆమె మహిళా సాధికారిత బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైనట్లు సోషల్ మీడియా,కొన్ని ప్రచురణ మాధ్యమాలు కథ నాలు ప్రచారం చేసాయి. వీటిని ప్రభుత్వం ఖండించింది.

# పట్టణాభివృద్ధి, రెవెన్యూ సంస్కరణలను స్వాగతిస్తున్నాం: నారెడ్కో



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నారెడ్కో ప్రతినిధులు

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణా భివృద్ధి మరియు రెవెన్యూ ప్రక్రియలను సుల భతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంస్కరణలను నారెడ్కో ఆంధ్ర ప్రదేశ్ శాఖ స్వాగతించింది. వ్యాపార సామర్థ్యాన్ని పెంపొందించడానికి, వేగవంతమైన అను మతులు, నియంత్రణ పద్ధతులలో పారదర్శ కతను సాధించడానికి ఈ విధానపరమైన మార్పులు దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. విజయవాడలోని మా లక్ష్మీ ఛాంబర్స్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ సంస్కరణల ప్రభావం గురించి నారెడ్కో ప్రతినిధులు వివరించారు.సమావేశంలో నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దే చక్రధర్ మాట్లా డుతూ రహదారి కనీస వెడల్పును 40 అడుగుల నుంచి 30 అడుగులకు తగ్గించడం వల్ల అనధికారిక లేఅవుట్ల నియంత్రణ సాధ్యమవు తుందన్నారు. ఖచ్చితంగా మెరుగైన ప్రణాళికకు దోహదపడుతుందన్నారు. ప్రత్యేక పార్కింగ్ ను అనుమతిస్తూ ఆమోదం తెలపడం భవన నిర్మా తలకు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రశంసిం చారు. అనుమతులను వేగవంతం చేసి, అధికార యంత్రాంగంలో జాప్యాన్ని తగ్గించే దుకు డిపిఎంఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఆధునీకరించడం మంచి అంశమని చక్రధర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ప్రయోజనకరమైన విధాన సవరణలను వివరించారు. అంతర్జా తీయ ప్రమాణాలకు అనుగుణంగా ఫైర్ సేఫ్టీ విధానాల ఆధునీకరణ కూడా అభినందనీయమని పేర్కొన్నారు.

రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు, భవన నిర్మాతలపై ఆర్థిక ఒత్తిడిని తగ్గించేందుకు ఫీజు చెల్లింపులను విడతలుగా అనుమతించే ప్రతిపా దనను స్వాగతించారు. పి.వి. కృష్ణా, వంశి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సంస్క రణలపై వారి మద్దతును వ్యక్తం చేస్తూ పరిశ్ర మకు కలిగే ప్రయోజనాలను వివరించారు.





సూర్యోపాసన సేవను నిర్వహిస్తున్న పండితులు, దుర్గమ్మ దర్శనానికి క్యూలైన్లలో వేచివున్న భక్తులు

# లోకరక్షణార్థం సూర్యోపాసన, రేపు హుండీ లెక్కింపులు

**ఇంద్రకీలాద్రి, మార్చి 2, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నాడు శ్రీ సూర్యోపాసన సేవను అర్చకస్వా ములు, పండితులు నిర్వహించారు. అరుణ పారాయణ, ఆదిత్యహృదయం, శ్రీ సూర్యా ష్టకం, శ్రీ సూర్యస్తుతి తదితర మంత్ర పఠ నాలతో పూజాదికాలు నిర్వహించారు. అనం తరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

**4న హుండీలెక్కింపులు :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 4న హుండీ లెకి ్కంపులు నిర్వహి స్తున్నట్లు ఆలయ ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి శ్రీ మలి ్లకార్జున మండపంలో నిర్వహిస్తామన్నారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ ఆలయానికి ఆదివారం నాడు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తు లకు శీఘ్రంగా దర్శనమయ్యేలా ఆలయా ధికారులు చర్యలు తీసుకున్నారు.

# బంధుగణానికి శివపార్వతుల వీడ్కోలు, గిరిప్రదక్షిణం

**శ్రీకాళహస్తి ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిసు న్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సం బందించి ఆదివారం ముక్కంటీశుడు తన కళ్యా ణానికి పిలుచుకొని వచ్చిన కైలాసగిరుల్లోని ముక్కోటిదేవతలను మళ్ళీ వదిలిపెట్టడానికి గిరిప్రదక్షిణ నిర్వహించారు. సంక్రాంతి సంద ర్భంగా కనుమపండుగ రోజు నిర్వహించే కైలా సగిరి ప్రదక్షిణను స్వామిఅమ్మవార్ల కళ్యాణానికి పిలుపుగా అభివర్ణించారు. అలాగే శివరాత్రి తరు వాత గిరిప్రదక్షిణను వివాహానికి వచ్చిన దేవ తలను మళ్ళీ తీసుకెళ్ళి వదిలిపెట్టడమని అం టారు. ఆదివారం ఆలయంలోని అలంకార మం డపంలో స్వామిఅమ్మవార్లను ఎంతో ముచ్చటగా అలంకరించి రుద్రాక్ష పల్లకిలో ప్రతిష్ఠించారు. ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి పర్యవేక్షణలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి, సేవా కమిటికి చెందిన రంగినేని చెంచయ్యనాయుడు, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొనగా బోయిలు మోసుకుంటు, మేళాతాళాలు,తప్పెట్ల మోతతో గిరిప్రదక్షిణ ప్రారంభించారు. స్వామి అమ్మవార్లను ఎంతో చక్కగా అలంకరించారు. ఉత్సవాల్లో ప్రత్యేకాకర్షణ గిరిప్రదక్షిణం. ఈ ఉత్సవానికి పట్టణానికి చెందిన పలువురు హాజరౌతారు. సుమారు21 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్ళె ఉత్సవానికి వేలాది మంది హాజరౌతారు. మనిషికి నడక ఎంతోముఖ్య మంటారు. ఈ నేపథ్యంలో స్వామి అమ్మవార్లతో కొందరు ముందుగానే మరి కొందరు కొండచుట్టు సాగిస్తారు. ఇలా ఉదయం బయలుదేరి సాయంత్రం వరకు కొండల్లోని కోనల్లో గడుపుతూ వస్తారు. ముఖ్యంగా కొండచుట్టులో వేయిలింగాల కోన, దక్షిణకాళిమాత ఆలయానికి సంబందించి విశిష్టత ఉంది. కొండకోనల్లో గాలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోందంటారు. ఈ ప్రదక్షిణంలో




స్థానికశాసనసభ్యుడు సతీమణి రిషితారెడ్డి ఆయన కుటుంబసభ్యులు, ఆలయ కార్య నిర్వహణాధి కారి డి.బాపిరాజు, డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణా రెడ్డి, సూపరింటెండెంట్ లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు సుదరనం, హరియాదవ్, ఉభ య దారులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు గిరిప్ర దక్షిణం సాగిరాత్రి శ్రీకాళహస్తి చేరుకున్నారు.

గిరిప్రదక్షిణకు బయలుదేరిన స్వామి అమ్మవార్లు

**వైభవంగా గ్రామోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గిరి ప్రదక్షిణ కీలకమైనది. స్థానికుల భాగస్వామ్యంతో నిర్వహించే కార్యక్రమాల్లో ఉభయదారులు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బియ్యపు శ్రీవాణి, బియ్యపు పవిత్రారెడ్డి దంపతులు, వైకాపా నాయకులు హాజరు కాగా పట్టణంలో వైభవంగా కాలినడకన దేవునితో సాగారు. ఇక స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్వగ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో జరిగిన శివరాత్రి మహోత్సవాల్లో సందర్భంగా స్వామి అమ్మవార్ల పల్లకి కూడా గిరిప్రదక్షణంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## అలిపిరి పాదాల మండపంలో వేదోక్తంగా క్షీరాధివాసం

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న అలిపిరి శ్రీవారి పాదాల మండపంలో బాలాలయంలో భాగంగా ఆది వారం ఉయదం పంచగవ్యాదివాసం, క్షీరాధి వాసం, జలదివాసం నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్తంగా సాయంత్రం వైదిక కార్యక్ర మాలు నిర్వహించి నేటి కార్యక్రమాలకు బీజం వేశారు. నేడు ప్రధాన ఘట్టమైన బాలా లయం నిర్వహించనున్నారు. ఈ నెల 17తేదీ వరకు భక్తులను కూడా నిలుపుదల చేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న అసోం మంత్రి అటుల్‌బోరా

**తిరుమల, మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటే శ్వర స్వామిని ఆదివారం ఉదయం అస్సాం రాష్ట్ర వ్యవసాయ,ఉద్యానవనశాఖల మంత్రి అటుల్‌బోరా కుటుంబంతో కలసి దర్శించు కున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# భక్తులతో పోటెత్తిన కాణిపాకం

## సర్వదర్శనానికి నాలుగు గంటల సమయం



భక్తులతో కిటకిటలాడుతున్న కాణిపాకం ఆలయ క్యూలైన్లు.

**కాణిపాకం, మార్చి 2 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివా రాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు ఆదివారం ప్రభుత్వ సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అనూహ్యంగా ఆలయ దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు. అలాగే సాధారణ భక్తు లతో పాటు తిరుమల తీర్థజనం కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం రావడంతో ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు తీవ్ర స్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిల బడ్డారు. అలాగే ఆలయ పరిసరాలన్ని జన సంద్రంగా మారింది. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండా ల్సిన పరిసి ్థతి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రద ర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు, నాలుగు గంటల సమయం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 150 టిక్కెట్ తీసుకున్న భక్తులు మాడా వీధుల్లో స్వామి దర్శనం కోసం ఎండలో సైతం బారులు తీరి నిలబడ్డారు.

# రాష్ట్రానికి రూ.3817కోట్ల జిఎస్‌టి ఆదాయం

## కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి

**విజయవాడ మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన గణాంకాల్లో జీఎస్‌టీ కింద ఫిబ్రవరి నెలలో కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు రూ.3817 కోట్ల ఆదాయం దక్కినట్లు వెల్లడిం చింది. ఇదే సందర్భంలో తెలంగాణ రాష్ట్రానికి రూ.5280 జీఎస్‌టీ ఆదాయం లభించినట్లు వివరించింది. కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన గణాంకాల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల సగటు ఆదాయంలో 10% పెరుగుదల కనిపించింది. ఫిబ్రవరిలో కర్ణాటక, తమిళనాడు 10% చొప్పు న, పుదుచ్చేరి 9% కేరళ 8%, ఏపీ 4% తెలంగాణ 1% వృద్ధి సాధించాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి వరకు ఎస్‌జీఎస్‌టీ సెటిల్‌మెంట్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రూ.30286 కోట్లు తెలంగాణకు రూ.40340 కోట్ల ఆదాయం దక్కింది. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల వ్యవస్థలు రెండూ కలిసి గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఫిబ్రవరి వరకు సీజీఎస్‌టీ, ఎస్‌జీ ఎస్‌టీ, ఐటీఎస్‌టీ, సెస్‌రూపంలో తెలంగాణ నుంచి రూ.57586కోట్లు, ఏపీనుంచి రూ. 40791 కోట్లు వసూలుచేశాయి. 2023-24తో పోలిస్తే ఈవసూళ్లలో 2024-25లో తెలంగాణ లో 5.6%ఏపీలో1.4%మేరవృద్ధి నమోదైంది.

# నేటి నుంచి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 2,ప్రభాతవార్త:** రానున్న వేసవి, హోలీ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాజ్‌కోట్ నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే నెంబర్ 09575ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 3,10,17,24,31, ఏప్రిల్ 7,14,21,28, మే 5,12,19,26, జూన్ 2,9,16,23,30వ తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 1-45గంటలకు బయలుదేరి మహ బూబ్‌నగర్‌కు మంగళవారం రాత్రి 8గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మహ బూబ్‌నగర్ నుంచి రాజ్ కోట్ వెళ్లే నెంబర్ 09576ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 4,11, 18, 25, ఏప్రిల్ 1, 8, 15, 22, 29,మే 6,13, 20,27,జూన్ 3,10,17,24,జూలై 1వ తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 10-10గంటలకు మహబూబ్‌నగర్ నుంచి బయలుదేరి బుధవారం తెల్లవారుజామున 5గంటలకు రాజ్‌కోట్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గమధ్యలో వన్కవీర్, సురేంద్ర నగర్, అహ్మదాబాద్, నదియాద్,ఆనంద్, వడోదర, సూరత్, ఉధ్నా, నందుర్బార్,జల్గావ్, భూసావల్, మలక్‌పూర్, అకోలా, వాశీమ్, హింగోలీ దక్కన్, బస్మత్, పూర్ణా, నాందేడ్, ముద్ఖేడ్, ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, కాచిగూడ, ఉందా నగర్, షాద్‌నగర్, జడ్చర్ల స్టేషన్లలో నిలుస్తాయి.

# ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డి అత్యవసర పిటిషన్

**విజయవాడ, మార్చి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న మయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు రాష్ట్ర చలనచిత్ర,నాటక.టీవీ రంగ అభివృద్ధి మండలి పోసాని కృష్ణమురళిపై నమోదుచేసిన కేసులో తమను అరెస్ట్ చేస్తారనే ఆందోళన ఉందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృ ష్ణారెడ్డి ఆయన కుమారుడు, వైకాపా సోషల్ మీ డియా ఐటీ కన్వీనర్ భార్గవరెడ్డి హైకోర్టును ఆశ్ర యించి ముందస్తుబెయిల్ మంజూరుచేయాలని కోరారు. ఈకేసులో ఏ1గా ఉన్న పోసాని కృష్ణ మురళి మా పేర్లను పోలీసుల ముందు వాం గ్మూలంలో చెప్పారు. మేం అమాయకులం. మ మ్మల్ని అనవసరంగా ఈ కేసులోకి లాగు తున్నారు. కస్టడీలో పోసాని చెప్పిన వివరాలు మినహా, మాకు ఈ నేరంలో పాత్ర ఉం దనేం దుకు ఎలాంటి ఆధారాలూ లేవు. రాజకీయ ప్రతీ కారంతో మమ్మల్ని తప్పుడు కేసులో ఇరికిం చేందుకు యత్నిస్తున్నారు. గుంటూరు జిల్లాల్లో పులివెందులలో మాకు శాశ్వత నివాసాలు న్నాయి తప్పించుకుపోయే ప్రశ్నే ఉత్పన్నం కాదు. అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతాం. ఈ అంశాలను పరిగ ణనలోకి తీసుకొని ముందస్తుబెయిలు మంజూరు చేయాలి వైకాంగ్రెస్‌పార్టీ నేత సజ్జల ముందస్తు బెయిల్ ఇవ్వాలని అత్యవసరంగా పిటిషన్ వేశారు. వీరిద్దరూ ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన కల్యాణ్, వారి కుటుంబసభ్యులు ఓ సామాజికవర్గంపై తాను అప్పట్లో ప్రెస్‌మీట్‌లలో సామాజిక మాధ్యమాల్లో బూతులు తిట్టానని, విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడానని పోసాని కృష్ణమురళి నేరాన్ని అంగీకరిస్తూ వాంగ్మూల మిచ్చిన నేపథ్యంలో సజ్జల ఆయన కుమారుడు కోర్టును ఆశ్రయించారు.

వార్త

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.

-మెకాలే

# జెలెన్స్కీకి భంగపాటు!

ఉక్రెయిన్‌పై రష్యాదండయాత్రకు ముగింపు పలికి శాంతి ఒప్పందం చేసుకునే లక్ష్యంతో అమెరికాకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి చేదు అనుభవమే ఎదురైంది. శ్వేతసౌధంలో అంతర్జాతీయ మీడియా సమక్షంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా అధ్యక్ష ఉపాధ్యక్షులతో వాగ్వాదాలకు దిగాల్సి వచ్చింది. మీరు లక్షలాది మంది ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. మీకు శాంతి ఒప్పందం ఇష్టంలేదు. మూడో ప్రపంచ యుద్ధం తెచ్చేవిధంగా మీ వైఖరి ఉంది. మీకు ఎంతోసాయం చేసిన అమెరికాను మీరు అగౌరవపరుస్తున్నారు. తక్షణమే శాంతి ఒప్పందం చేసుకోకుంటే మీకు మీ దేశానికి మేం ఎలాంటి సాయం చేయడం ఉండదు. మేం బయటికి వచ్చేస్తాం. అప్పుడు యుద్ధం రెండువారాల్లోనే ముగిసిపోతుంది అంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడుజెలెన్‌స్కీపై అగ్రరాజ్యం అధ్యక్షుడుట్రంప్, ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ఇరువురు కూడా విరుచుకుపడ్డారు. మీకు ఇప్పటివరకూ 250 బిలియన్ డాలర్ల సాయం చేసాం. ఎంతో అత్యాధునిక యుద్ధసామగ్రిని అందించాం. సాయం చేసిన దేశం పట్ల ఇదేనా మీ వైఖరి అంటూ వారు జెలెన్‌స్కీ మాట్లాడేందుకు సైతం అవకాశం ఇవ్వకుండా తమతమ విమర్శలతో దాడికి దిగారు. రష్యాతో శాంతి ఒప్పందానికి తాము సిద్ధమేనని, అయితే అందుకు బదులుగా ఉక్రెయిన్‌లో ఖనిజవనరుల అన్వేషణకు జరిగే ఒప్పందంపై సంతకం చేయాలని అమెరికా షరతులు విధించింది. ఇందుకు ప్రతిగా జెలెన్‌స్కీ కూడా తమ దేశ పౌరుల భద్రతను పరిగణనలోనికి తీసుకుని భవిష్యత్తులో రష్యా దాడిచేస్తే మీరు మాకు రక్షణ కల్పించాలని భద్రత ఇవ్వాలంటూ తెచ్చిన ప్రతిపాదన అమెరికా అధ్యక్ష ఉపాధ్యక్షులకు తీవ్ర ఆగ్రహం కలిగించింది. మీకు యుద్ధం ముగింపు ఇష్టంలేనట్లుగా ఉంది. మరో పదేళ్లపాటు యుద్ధం కొనసాగించుకోవాలనే ఉన్నట్లుంది అంటూ జెలెన్‌స్కీపై తీవ్రస్థాయి ఆరోపణలు చేసారు. వాస్తవానికి చెప్పాలంటే ఈ సమావేశం ఉక్రెయిన్ అధ్యక్షుడిని అమెరికాకు రప్పించి అతడిని నయాన్నో భయాన్నో బెదిరించి భయపెట్టి శాంతి ఒప్పందంపై సంతకం చేయించాలనే విధంగా ఉంది. అంతేకాదు అమెరికా చరిత్రలో ఈతరహా కార్యాచరణ గతంలో ఎప్పుడూ జరగలేదు. ఒప్పందంపై ఇష్టం లేకుంటే చర్చలు అర్థాంతరంగా ముగియడం వంటివి జరుగుతాయి. కానీ ఇలా ఏకపక్షంగా బెదిరింపు ధోరణితో ఒప్పందాలకు రావాలని ఒత్తిడి తీసుకురావడం ఒక్కట్రంప్ హయాంలోనే జరిగింది. అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షుల వైఖరిని ఐరోపా కూటమి దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. ఎంతమాత్రం అమెరికాకు ఇది తగదని, పుతిన్ చెప్పుచేతుల్లో నడుస్తున్నట్లుగా కనిపిస్తోందంటూ ధ్వజమెత్తాయి. యుద్ధం విరమించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ రాసిచ్చిన స్క్రిప్టునే అమెరికా అధ్యక్షుడు చదివినట్లుగా ఉందని ఈయూ దేశాలువిమర్శలుచేసాయి. ఇంకా చెప్పాలంటే ఈభేటీ శాంతికోసం జరిగినట్లుగా లేదని అమెరికా తన సొంతప్రయోజనాల కోసం చేసినట్లుగా ఉందన్న విమర్శలు కూడా లేకపోలేదు. ఎందుకంటే శాంతి స్థాపన ఒప్పందంతోపాటు ఉక్రెయిన్‌దేశంలో ఉన్న అపారమైన ఖనిజవనరుల అన్వేషణకు అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికాతో ఒప్పందానికి సిద్ధపడాలి. అయితే ఆఒప్పందం వివరాలేమిటి? వాటివల్ల ఉక్రెయిన్‌కు ఒనగూరే ప్రయోజనాలు ఏస్థాయిలో ఉంటాయి? తమదేశానికి నష్టంవాటిల్లే ప్రమాదం ఏదైనా ఉందా? అన్న అంశాలను జెలెన్‌స్కీకి విశ్లేషించుకునే అవకాశం ఇవ్వకుండానే ట్రంప్, జెడివాన్స్‌లు ఆయనపై ఏకపక్షంగా మండిపడుతున్నట్లుగా ఉన్న విడియోలు వైరల్ అయ్యాయి. అందువల్లనే శ్వేతసౌధం నుంచి నిష్క్రమించడం, అధ్యక్ష భవనంలో జరిగే విందుకు సైతం హాజరుకాకుండా జెలెన్‌స్కీ వెళ్లిపోవడం జరిగాయి. పైగాట్రంప్ తన సోషల్‌మీడియాలో రష్యాతోశాంతిఒప్పందానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు సుముఖంగా లేరని, మరోవైపు శాంతి ఒప్పందానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ సిద్ధంగా ఉన్నారంటూ పోస్టుపెట్టారు. వాస్తవానికి ఉక్రెయిన్‌లో యుద్ధం విరమింపచేస్తామని తన ఎన్నికల ప్రచారంనుంచే చెపుతూవస్తున్న ట్రంప్ ఇప్పుడు హఠాత్తుగా వైఖరిమార్చుకున్నట్లు తెలుస్తోంది. పుతిన్‌తో సుదీర్ఘంగా జరిపిన ఫోన్ సంభాషణ తర్వాతనే ఆయన ధోరణిలో మార్పులు వచ్చాయి. యుద్ధానికి జెలెన్‌స్కీయే కారణం అన్నట్లుగాఆయన భావన ఉంది. చర్చల్లో కూడా అదే వ్యాఖ్యలు చేసారు. నిజానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు చేసిన డిమాండ్‌లో వాస్తవం లేకపోలేదు. రష్యా అధ్యక్షుడు వైఖరి ఏనిమి షానికి ఏరకమైన యుద్ధతంత్రం అమలుచేస్తారో ఎవ్వరికీ అంతుబట్టదు. అమెరికాతో ఉప్పునిప్పుగా కొనసాగుతున్న రష్యా అధ్యక్షుడు మొత్తంగా అగ్రరాజ్యం అధినేతనే బుట్ట లో వేయగలిగారంటే భవిష్యత్తులో తమ భద్రతకుభరోసా ఎక్కడుంటుందన్న భావన ఉక్రెయిన్ వాసుల్లో నెలకొంటున్నది. శాంతి ఒప్పందంపై చర్చలకంటే ముందు ఖనిజ వనరుల తవ్వకాలకు జరిగే ఒప్పందంకోసమే అగ్రరాజ్యం తహతహలాడుతున్నట్లుగా ఈ చర్చలు జరిగినట్లు వైరల్ అయిన విడియోలు తేటతెల్లం చేస్తున్నాయి. ట్రంప్, జెడివాన్స్‌లు తాము ఎంతోసాయం చేసామని ఉక్రెయిన్ తాము చెప్పినట్లు వినాల్సిందే అన్న ఆధిపత్య ధోరణులు ప్రదర్శిస్తున్నట్లుగా ఉంది. యుద్ధమోడుతున్న దేశంపై గుత్తాధిపత్యం తమదే ఉండాలన్నట్లుగా పెద్దన్నల వైఖరి కనిపిస్తోంది. యుద్ధం ముగింపుదశకు వస్తున్నదని భావిస్తున్న తరుణంలో జరిగిన ఈ భేటీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మేలుచేసేదిగా ఉందన్న ఐరోపాకూటమి వ్యాఖ్యలకు మరింత బలాన్నిచ్చినట్లయింది.

ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.



సాలస్ట్

మీరు గౌరవాన్ని కోరుకుంటే, ముందు మిమ్మల్ని మీరు గౌరవించుకోవాలి. మీ అనుమతి లేనిదే మిమ్మల్నెవరూ చిన్నచూపు చూడరు.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### పట్టుదల ముఖ్యం

**దేశంలోని** బొగ్గుసంస్థలలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్ పదవి పేరును జనరల్ అసిస్టెంట్‌గా మార్చడం చాలా సంతోషం. అన్ని జాతీయ కార్మిక సంఘాల నాయకులు ఐక్యంగా పోరాడి తరతరాలుగా ఉన్న పేరును మార్చడం అభినందనీయం. ఈపేరు సంఘంలో చాలా గౌరవనీయంగా ఉంటుంది. ఇదే స్ఫూర్తితో బొగ్గు రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ పెంపుదల చేయుటకు మెరుగైన వైద్య సౌకర్యాలు అపరిమితంగా ఉచితంగా కల్పించుటకు కృషి చేయాలి. సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాల నాయకులు తమతమ కేంద్ర నాయకులతో నిరంతరంగా సంప్రదింపులు జరుపుతూ పట్టుదలగా పెన్షన్ వైద్య సౌకర్యాలు కల్పించుటకు కృషి చేయాలి. కార్మిక సంఘాల నాయకులు పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏది కూడా ఉండదని ఇది ఋజువు చేస్తున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### తమిళం నేర్చుకోవాలి

**తమిళం** ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన భాష నరేంద్ర మోడీ చెప్పారు. బిజెపి నాయకులు తమిళం నేర్చుకోరు. తమిళ భాషను భారతదేశ అధికార భాషగా ప్రకటించరు. ఇదే బిజెపి నాయకులు దక్షిణ భారత దేశం వారు హిందీ నేర్చుకోవాలని నీతులు చెబుతారు. ఉత్తర భారతదేశంలో తెలుగు, తమిళాన్ని తప్పనిసరిగా బోధించాలి. హిందీ నేర్చుకుంటే ఉత్తరభారతదేశంలో ఉపాధిఅవకాశాలు మెరుగుపడతాయి కావున దక్షిణ భారతదేశం వారు హిందీ నేర్చుకోవడంలో తప్పు లేదు.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్గొండ జిల్లా

### కోచ్ పరిశ్రమ స్థాపన

**కాజీపేటలో** మల్టీ మోడల్ కోచ్ పరిశ్రమ స్థాపనతో ఉద్యోగాలకు ఉపాధికి రెక్కలొచ్చినట్టు అయ్యింది. నిన్ననే విడుదల అయిన పెరియాడిక్ లేబర్ రిపోర్ట్‌లో పట్టణ నిరుద్యోగిత రేట్ స్తబ్దుగా ఉన్నదని తేటతెల్లం చేసిన నేపథ్యంలో ఈ మల్టీ మోడల్ పరిశ్రమ కొన్ని వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. దీనివల్ల కొన్నివేల కుటుంబాలకు ఆర్థిక భద్రతలభిస్తుంది. స్థిరమైన జీవిక ఫామ్ అవుతుంది. జీవన ప్రమాణ రేట్ పెరుగుతుంది. అంత మాత్రమే కాదు జీవన స్థాయీ కూడా పెరుగుతుంది.

- భారత అవినాష్, జనగామ

### ప్రజా సంక్షేమ బడ్జెట్ ఇది

**ఏపీలో** కూటమి ప్రభుత్వం 2025-26ఆర్థికసంవత్సర బడ్జెట్‌లో సంక్షేమరంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు బడ్జెట్లో పెద్దపీటవేసింది. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి రూ.3లక్షలు కోట్లు దాటింది. తల్లికి వందనం, అన్నదాతసుఖీభవ, మత్స్యకార భరోసాపథకాలకు ప్రాధాన్యతనిస్తూ కేటాయింపులు జరిపారు. అమరావతి, పోలవరంతో పాటుగా సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ విపక్ష పార్టీలకు గట్టిసమాధానంచెప్పింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల సంక్షేమం కోసం నిధులు కేటాయించటం ద్వారా సమాజంలో అన్నివర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం భరోసానిచ్చింది. వీటితో పాటు పేదల గృహనిర్మాణానికి, రూ. 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమాపథకం అమలు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు, చేనేత కార్మికులకు అలాగే నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు నెలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఉద్యమకారుల కుటుంబాలకు అవకాశాలు ఇవ్వాలి

**తెలంగాణ** రాష్ట్రంలోత్వరలోజరగబోయే స్థానికసంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటిసి, ఎంపీపీ, జెడ్పి చైర్మన్ ఎన్నికలలో తప్పనిసరిగా అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు ప్రజా ప్రతినిధులుగా అవకాశం ఇవ్వడానికి టికెట్లు ఇవ్వాలి. గ్రామాలలో రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే వ్యక్తిగతంగా జరిగే ఈ ఎన్నికలలో తెలంగాణ కోసంపోరాటం చేసిన వారి త్యాగాలను గుర్తించాలి. మహిళలకు, వికలాంగులకు, విద్యావంతులకు, తగిన ప్రాధాన్యత కల్పించాలి. ప్రతి రాజకీయ పార్టీ తప్పనిసరిగా కొన్ని సీట్లను ఉద్యమకారుల కుటుంబాలకు కేటాయించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### బడిలో నీరు సురక్షితమేనా ?

**బడిఈడు** పిల్లలందరూ బడికి వెళ్లాలని, వారికి ఉచిత నిర్బంధ విద్య అందించాలని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. అలాగే విద్యార్థులకు సురక్షిత తాగు నీరు అందజేసేందుకు శుద్ధజలం ప్లాంట్లు ఏర్పాటు చేశారు. అవి తరచుగా మరమ్మతులకు గురువుతున్నాయి.

-సి.చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇకకైనా సామరస్యానికి లాకు లెత్తండి?

**ట్రిబ్యునల్ తీర్పుతోనే రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలు సమసిపోవు. 2013లో ఇదే బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. 2017లో వంశ ధార ట్రిబ్యునల్ మధ్యంతర తీర్పు ఇచ్చింది. 2019లో ఒడిషా సుప్రీంకోర్టు కెక్కింది. తిరిగి2021లో తుది తీర్పు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ వంశధారపై నేరెడి వద్ద బ్యారేజీ నిర్మించుకోవచ్చని ట్రిబ్యునల్ చెప్పింది. అయినా ఇంత వరకు అమలుకు నోచుకోలేదు. ఇలాంటి అనుభవాలు దృష్టిలో పెట్టుకొని ఇరువురు ముఖ్యమంత్రులు పరస్పరం ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో మనసు విప్పి మాట్లాడుకొంటే ఎంతటి క్లిష్టమైనా పరిష్కారం లభించకపోదు. మొన్న యాజమాన్య బోర్డు సమావేశంలో రెండురాష్ట్రాల కార్యదర్శులు ఘాటుగా మాట్లాడినా తుదకు క్షేత్రస్థాయి పరిస్థితుల బట్టి తాత్కాలికంగానైనా ఒక ఒప్పందానికి రాక తప్పలేదు.**

వి. శంకరయ్య

వట్టి పోయిన జలాశయాల్లో మిగిలి ఉన్న కొద్దిపాటి నీటిని సామరస్యంగా రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు ఉపయోగించుకోవడానికి ఒక ఒప్పందానికి రావడం శుభ పరిణామమే. మున్ముందు కూడా ఇదే ధోరణి కన్పర్చితే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలకు తెరపడుతుంది. ఈ నీటి సంవత్సరంలో పుష్కలంగా వర్షాలు పడి శ్రీశైలం సాగర్ జలాశయాలు పొంగి పొర్లి వందలాది టియంసిలు నీరు సముద్రం పాలైనా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణ నదీ జలాల వివాదం రోజూ రావణ కాష్టంలాగా రగులుతోనే వుంది. తాజాగా యాజమాన్య బోర్డు సమక్షంలో రెండు రాష్ట్రాలు వ్యక్తం చేసిన సామరస్య ధోరణి ఈ నీటి సంవత్సరం (జూన్ ఒకటి) తొలి నుండి అమలు చేసి వుంటే ఇంత పంచాయతీ అవసరముండేది కాదు. ఈ ఏడు శ్రీశైలం జలాశయానికి 1600 టియంసిలు నీళ్లువచ్చి చేరాయి. దురదృష్టం ఏమిటంటే ప్రస్తుతం రెండు జలాశయాల్లో కేవలం 67.093 టియంసిలు నీళ్ల మాత్రమే ఉపయోగానికి మిగిలి వున్నాయి. శ్రీశైలం జలాశయం నీటి సామర్థ్యం 215.81 టియంసిలైతే ప్రస్తుతం 75.97 టియంసిలు వుండగా డెడ్ స్టోరేజ్ పోగా వాడుకొనేందుకు 36.53టియంసిలు మాత్రమే వున్నాయి. సాగర్ జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 315.01టియంసిలు కాగా డెడ్ స్టోరేజ్ పోగా వినియోగానికి 30.576 టియంసిలు మాత్రమే మిగిలి వున్నాయి. విషాదమేమంటే జూలై నుండి నవంబర్ వరకు ప్రకాశం బ్యారేజీ నుండి 846 టియంసిలు నీళ్ల సముద్రం పాలైనవి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులు మేరకు శ్రీశైలం సాగర్ జలాశయాల్లో 150 టియంసిల నీళ్ల క్యారీ ఓవర్ కింద నిల్వచేసుకొనే వెసులుబాటు వుంది. రెండు రాష్ట్రాల మధ్య ఎన్ని పేచీలు వున్నా రెండు రాష్ట్రాల ప్రజలు వేసవిలో కనీసం తాగునీటికి ప్రధానంగా జంట నగరాలు ఈ జలాలపై ఆధారపడి వుండవలసి వుండగా ఏరాష్ట్రమూ సామరస్యానికి చొరవ చూపకపోవడం ఎంత సిగ్గు చేటు. శ్రీశైలం జలాశయానికి 1600 టియంసిలు రాగా అందులో 50శాతానికి పైగా సముద్రం పాలు చేసినారంటే ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజాప్రయోజనాలు పట్టలేదని భావించాలి. శ్రీశైలం కింద భాగంలో సాగర్‌కు అవసరం లేకున్నా తెలంగాణ విద్యుదుత్పత్తి కోసం 50 టియంసిలు వదిలిందని ఆంధ్రప్రదేశ్ ఆరోపించితేతాము పది టిఎంసిలు మాత్రం వదిలామని ఈ రోజు తెలంగాణ చెబుతోంది. ఇచ్చట ఎన్ని టియంసిలనేది ముఖ్యం కాదు. ఈ రోజుల్లో ప్రతి నీటి బొట్టు విలువైనదే. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి వచ్చిన నీటిలో యాభై శాతం సముద్రం పాలు చేసి ఈ రోజు పోట్లాటకు దిగడ



మంటే అందరూ శ్రీ వైష్ణవులే బుట్ట రొయ్యలు ఖాళీ అయిన సామెత గుర్తుకొస్తోంది. ఈ నీటి సంవత్సరం మొదలు కాగానే ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 2047 నాటి వరకు అభివృద్ధి పథకాలు ఇప్పుడే రూపొందించుతున్న కూటమి ప్రభుత్వం విలువైన నీళ్ల సముద్రం పాలైతే ఈ ఏడు వేసవిలో తాగునీటికి కటకట లాడవలసి ఉంటుందని ఊహించ లేదని భావించగలమా? కనీసం జల వనరుల శాఖాధికారులు ఇతర తత్సంబంధిత ఐఎఎస్ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి రానున్న ప్రమాదం తెచ్చివుండాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కెసిఆర్ లాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వైషమ్యాలు లేవు. ఇద్దరూ కలసి ఈ ఏడు వేసవిలో రెండు రాష్ట్రాలకు రానున్న ప్రమాదం గమనంలోనికి తీసుకొని సామరస్యానికి లాకు తలెత్తి వుంటే క్యారీ ఓవర్ కింద నిల్వ చేసుకోగల 150 టియంసిల్లో కనీసం వంద టియంసిలు నిల్వ చేసుకొని వుండవచ్చు. ఏ నాటికైనా ఎన్ని ట్రిబ్యు నల్స్ సుప్రీంకోర్టు తీర్పులు ఎవరికి అనుకూలంగా వచ్చినా అంతిమంగా సామరస్యంగా రెండు తెలుగు రాష్ట్రాలు వ్యవహరించక తప్పదు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక సామెత వుంది. కోర్టులో తీర్పు వ్యతిరేకంగా వచ్చినవాడు కోర్టు వద్దనే ఏడ్చితే అనుకూల తీర్పు పొందిన వాడు ఇంటి వద్దకు వచ్చి ఏడ్చినాడట. నదీ జలాల పంపిణీ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ దుర్గతికి పాల్పడ కూడదు. ఎంతో అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న పర్య వసాలను దృష్టిలో పెట్టుకొని సామరస్యానికి చొరవ చూపాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రతి సమస్య ను ట్రిబ్యునల్ తీర్పుకు ముడి పెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు నష్టపోకుండా వ్యవహరించాలి. ఇందుకు కేంద్ర జల వనరులశాఖ చొరవ తీసుకొనే అవకాశం వున్నా దురదృష్టమేమంటే కేంద ప్రభుత్వంరెండు రాష్ట్రాల మధ్య మరింతగా సిగపట్లకు సిద్ధం కావడమే నేటి విషాదం. కెసిఆర్ కైతే భావోద్వేగాలు పెంచిపోషించుకోవాలి కాబట్టి సరిపోయింది. కాని ప్రధానంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక అంశం గమనంలోనికి తీసుకొని వ్యవహరించాలి. రేపు ట్రిబ్యునల్ తీర్పుతోనే రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలు సమసి పోవు. 2013లో ఇదే బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. 2017లో వంశధార ట్రిబ్యునల్ మధ్యంతర తీర్పుఇచ్చింది. 2019లో ఒడిషా సుప్రీంకోర్టు కెక్కింది. తిరిగి2021లో తుది తీర్పు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ వంశధారపై నేరెడివద్ద బ్యారేజీ నిర్మించుకోవచ్చని ట్రిబ్యునల్ చెప్పింది. అయినా ఇంత వరకు అమలుకు నోచుకోలేదు. ఇలాంటి అనుభవాలు దృష్టిలో పెట్టుకొని ఇరువురు ముఖ్యమంత్రులు పరస్పరం ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో మనసు విప్పి మాట్లాడుకొంటే ఎంతటి క్లిష్టమైనా పరిష్కారం లభించకపోదు. మొన్న యాజమాన్య బోర్డు సమావేశంలో రెండురాష్ట్రాల కార్యదర్శులు ఘాటుగా మాట్లాడినా తుదకు క్షేత్రస్థాయి పరిస్థితుల బట్టి తాత్కాలికంగా నైనా ఒక ఒప్పందానికి రాక తప్ప లేదు. ●

# ప్రైవేటీకరణతో ఉపాధి కోల్పోతున్న యువత

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచ బ్యాంకు ప్రకారం మనదేశ జనాభా నిధిని సద్వినియోగం చేసుకోవడం లేదు. పేరుకేమో యంగ్ ఇండియా అయితే ఏమి ప్రయోజనం? ఈ యువత విదేశాల పాలవుతున్నది. జనాభాలో యువత ఎక్కువగాఉంటే జనాభా నిధి అంటారు. దేశ జనాభాలో యువత పెరుగుదల రేటు శాతానికి ఉపాధి అవకాశాల పెరుగుదల రేటు మధ్య చాలా వ్యత్యాసం ఉన్నది. అందువల్ల మన యువత విదేశీబాట పట్టవలసి వచ్చింది. 90 శాతం ప్రజలకు వారి శ్రమే వారి జీవనాధారం. అతి తక్కువ ఆదాయాలతో ఉద్యోగ భద్రత లాంటివి లేని అభద్రతాభావంతో బ్రతుకు లాగుతున్న యువత ఈ దేశంలో మనకు ఏముందిలే ఎక్కడికో పోయి బ్రతుకుదాములే ఈ దేశ ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించుకునే వారే లేరని తీవ్ర నిరాశతో యువత ఉన్నది. 1991 నుంచి దేశంలోసరళీకృత ఆర్థిక విధానాలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేయడం జరుగుతున్నది. 1951లో కేవలం ఐదు పరిశ్రమలతో ప్రారంభమైన ప్రభుత్వ రంగ సంస్థలు 1956 నాటికి 17 మౌలికమైన కీలకమైన పరిశ్రమలకు పెరిగింది. దేశ పారిశ్రామికీకరణ జరిగే విధంగా వీటిని నెలకొల్పినారు. భారీగా ఉద్యోగ కల్పన కూడా జరిగింది. 2013లో కేంద్ర ప్రభుత్వ రంగసంస్థలలో 17.3 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగింది. అయితే ఈ సంస్థల ప్రైవేటీకరణతో2022 నాటికి ఈ సంస్థలలో ఉద్యోగాలు 10 లక్షలుతగ్గిపోయాయి. అందులోనూ కాంట్రాక్ట్ కార్మికులుగా 43శాతం మందిఉపాధి పొందినారు. ఇలా మెల్లగా ప్రైవేట్ రంగం విస్తరించి కార్పొరేట్ రంగం పునాదులు బలంగా ఏర్పడడంతో ఉద్యోగ కల్పన తగ్గిపోయింది. మన పాలకుల ప్రకారం మన ఆర్థిక వ్యవస్థ తొందర్లో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవుతుందని ఒకవైపు చెబుతూనే పాలకులకు దిక్కుతోచక ప్రజలను ఆకట్టుకునేందుకు ఉచితాలతో ప్రభుత్వ ఖజానాలను ఖాళీ చేస్తూ ఏతరహా వస్తుసేవల ఉత్పత్తిని చేపట్టకపోగా ప్రైవేట్ పెట్టుబడిదారులకు ఉత్పత్తి ప్రక్రియను వదిలి వేయడం వలన వారు తమ లాభాల కోసంచేసే ఉత్పాద ప్రక్రియలో శ్రామిక శక్తిని ఉపయోగించుకోవడంలో పూర్తిగా విఫలమై నిరుద్యోగ సమస్య ఏర్పడుతున్నది. ఎప్పుడైతే ఆర్థిక వ్యవస్థను మన పాలకులు ప్రైవేట్ పెట్టుబడిదారులకు వదిలేసారో అప్పుడే ఉద్యోగాల కొరత ఏర్పడి ఉద్యోగస్తులను ఒక క్రమ పద్ధతిలో పనిగంటలుగాని నియమనియంత్రణలు కానీ లేకుండా పనిచేయించుకోవడం పెట్టుబడిదారులు చేస్తున్నందు వలన నిరుద్యోగులు పని దొరికితే చాలు దేవుడా అని భయం గుప్పెట్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కూడా అనేక రకాలయిపోయి ఉద్యోగ భద్రత లేకుండా కాంటాక్ట్ కార్మికులు, వలంటీర్లు ఇలా ఎన్నో విధాలుగా ఉద్యోగాలు పొందే పరిస్థితి దేశంలోఉన్నది. అందుకే ప్రజలకు ఏమో ఉచితాలో పెట్టుబడిదారులకు లాభాలు పాలకులకు రాజకీయాలు ముఖ్యమైపోయి ఉద్యోగ కల్పన ప్రక్రియ కుంటుపడింది. 21.7 శాతం శ్రామికులు మాత్రమే సంఘటిత రంగంలో పనిచేస్తున్నారని మిగిలిన వారందరూ అసంఘటిత రంగంలోబ్రతుకు తెరువు కోసం పనిచేస్తున్నట్లుగా బ్రతుకుతున్నారని 2023-24 పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే తెలియజేయడం చూస్తే ఏ తరహా శ్రామిక వ్యవస్థ దేశంలో ఉన్నదో అర్థమవుతుంది. దీని వలన స్వల్ప కాలంలో పెట్టుబడిదారులకు లాభాలు రావచ్చుగాని దీర్ఘకాలంలో పెట్టుబడులు పెట్టే వ్యవస్థఉండదు. కారణం నిరుద్యోగిత అల్ప ఆదాయాలు వస్తు సేవల డిమాండ్ కొరత ఒక మాటలో చెప్పాలంటే సార్థక డిమాండ్ ఆర్థిక వ్యవస్థలో లేనందువలన దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. అప్పుడు ఆర్థిక వ్యవస్థ ముందుకే పోలేదు. ఫలితంగా మన పాలకులు చెబుతున్నట్లుగా ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దేశంఎలా పెరిగిపోతుందో అర్థంకాదు? 60శాతం ప్రజలు ఉత్పత్తి కార్యకలాపాలలో మమేకం కాలేకపోతున్న దేశం మనది. మౌలికమైన కీలకమైన పరిశ్రమలు స్థాపించి ప్రభుత్వాలు దేశాభివృద్ధిని చేయడం లేదు. శ్రామికులు చిన్నచిన్న పారిశ్రామిక యూనిట్‌లోనే పదిమంది కన్నా తక్కువగా ఉన్న యూనిట్లలోనే శ్రామికులు పనిచేసే వాటిలోనే దేశవ్యాప్తంగా పారిశ్రామిక వస్తూ ఉత్పత్తులు జరుగుతున్నందు వలన2021-22లో సుమారు 70 మిలియన్ల మంది ఈ చిన్నచిన్న యూనిట్లలోనే పనిచేస్తున్నారు. వీరు మొత్తం శ్రామికులలో 70శాతంగా ఉన్నారు. ఈ శ్రామికులు పనిగంటలకు వేతనాలు గాని ఎట్లాంటి నియమ నిబంధనలుగాని లేని శ్రామిక వ్యవస్థఇది. ఇలాఉన్న పారి శ్రామిక రంగంమనది. 2024లో అంతర్జాతీయ శ్రామికసంస్థ నివేదిక ప్రకారం వారానికి సగటు పనిగంటలు అమెరికాలో 38 గంటలు, జపాన్లో 36.6 గంటలు, మన దేశంలో అయితే 46.7పని గంటలుగా ఉంది. ఈ విధంగా అసంఘటిత రంగంలో శ్రామికదోపిడీ ఒకవైపు సంఘటిత రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడం మరొకవైపు ఒకవ్యూహంగా పెట్టుబడిదారులు ఆర్థిక వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకోవడం వలన దేశం నిరుద్యోగంతో ఉన్నటువంటి పరిస్థితులలో దేశం మెరిసిపోతున్నదంటే ఎలా నమ్మాలి? ఇక పని గంటలు పెంచిఉన్న యువ ఉద్యోగుల ద్వారా పనిచేయిస్తే కొత్తగా ఉద్యోగాలు అసలే ఉండవు కదా? ●

# నిర్బంధ ఓటింగ్ విధానంతోనే ప్రజాస్వామ్యం మనుగడ

నేదునూరి కనకయ్య

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల, మత, ప్రాంత, లింగ, జాతి భాషా అనే భేదం లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది. ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు. ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటుహక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించిం. ఐదేళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడంతో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది. అన్నవిషయాన్ని ఓటు చాటుతుంది. ఓటు రూపంలో భవిష్యత్తుకు మనమే బాటవేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చివేస్తుంది. ప్రభుత్వాలను కూలదోస్తుంది. కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటుహక్కు వినియోగం సార్వత్రిక ఎన్నికలుభారత దేశంలో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95,50,25,694 చేరింది. దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. ఓటర్లలో 3వ వంతు పోలింగ్‌కు దూరంగా ఉంటున్న స్థితికొనసాగుతుంది. దేశంలో 1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు. 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది. యువకులు పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 3వవంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కొవడం గమనార్హం. దేశంలో 1951లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుకపోవడం శోచనీయం. 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది. 2014లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది. 2019 లో లోక్‌సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4 శాతం మించలేదు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు



వినియోగించుకోలేదని. ఎన్నికల కమిషన్ నిర్ధారించింది. పట్టణ నగర ప్రజలు, యువకులు, విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్ గుజరాత్, అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్‌లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది. స్వరాష్ట్రంలో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాలవల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమంలో ఓటుహక్కు వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. వినూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది. రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశంలో వున్న జాతీయ, ప్రాంతీయ, పార్టీలు ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2009లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటుహక్కు వినియోగించుకున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఓటర్ల వివరాల్లోకి వెళ్లితే పురుషులు 15048250, స్త్రీలు14924718, థర్డ్ జెండర్ 1951, ఎన్ఆర్ఐ 2740 రక్షణ రంగంలో పనిచేసే సేవారంగం 15282 మొత్తం 29992941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్లమందికి పైగా ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా. వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్లైన్ ఓటింగ్ విధానం రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్ఆర్ఐలు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్త ఓటర్ల చేరికలు, డూప్లికేటే ఓటర్లను దొంగఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటుచేయాలి. ఎలక్షన్‌లిట్రిసీ క్లబ్‌లను నిర్వహించాలి. ఎన్నికల అక్షరాస్యత బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో యువజన మహిళాస్వశక్తి సంఘాలు పౌరసమాజంస్వచ్ఛంద సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి. అందుకు అవసరమగు బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అన్న వాఖ్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పు కావాలి. యువత ఓటు వేయడం మీద ఆసక్తి చూపడంలేదు. ఓటు విలువ మీద విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలి. గ్రామసభ, పురపాలక నగర పాలక సంస్థలు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి. ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్ధంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి. ●

3-3Pg5.qxd:3-3Pg5.qxd 1/1/02 7:27 AM Page 1



# బిజెపి అధ్యక్ష రేసులో హేమాహేమీలు

## తెరపైకి వసుంధరరాజే, వనతిశ్రీనివాసన్‌లు, పార్టీ అధ్యక్ష ఎంపికకు ముమ్మర కసరత్తులు



**న్యూఢిల్లీ, మార్చి 2:** భారతీయ జనతాపార్టీ సంస్థాగత కార్యాచరణను పటిష్టం చేస్తోంది. సంస్థాగతంగా కూడా పార్టీ కేడర్‌కు పదవులు కట్టబెడుతూ కష్టపడిపనిచేసినవారికి మంచి పదవుల తాయిలాలను విసురుతోంది. మరో వారం పదిరోజుల్లో బిజెపి జాతీయ అధ్యక్షుడిని కూడా ప్రకటిస్తారని పార్టీ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. పార్టీ నియమావళి ప్రకారం జాతీయాధ్యక్షుడి ఎన్నికకు ముందు కనీసం సగం రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో ఎన్నికలు పూర్తికావాలి. రాష్ట్రాల్లో ఎన్నికలు జాప్యం కావడం, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఆలస్యం అవుతోంది. ఇప్పటివరకూ దేశంలోని 12 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో అంతర్గత ఎన్నికలు పూర్తయ్యాయి. రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల యూనిట్లు కలుపుకుంటే 36. వీటిలో సగం అంటే మరో ఆరురాష్ట్రాల్లో పార్టీ ఎన్నికలు పూర్తికావాల్సి ఉంది.అప్పుడే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్,అస్సోం, గుజరాత్ సహా రెండు తెలుగురాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కూడా ఎన్నికలు పూర్తికావాల్సి ఉంది. బీహార్‌లో ఈఏడాదిచివరిలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందువల్ల అధ్యక్షుడి మార్పు ఉండకపోవచ్చు. ఈనెల 15 తర్వాత మంచిరోజులు లేవుకాబట్టి ఈలోపే కొత్త అధ్యక్షుడిప్రకటన ఉంటుందని అంచనా. అలాగే జాతీయ అధ్యక్షుడి కోసం పేర్లనుప్రతిపాదించాలని రాష్ట్ర యూనిట్లకేంద్ర కమిటీ ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుత అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్‌నడ్డా పదవీకాలం పూర్తయినా ఆయన్ను పొడిగిస్తూ వచ్చారు. బిజెపికి నడ్డా 2019లో పగ్గాలు చేపట్టినా 2024వరకూ పొడిగిస్తూ వచ్చారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినతర్వాత జెపినడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని ఆరోగ్యకుటుంబసంక్షేమ శాఖలు అప్పగించారు. హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లో వరుస అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో అధ్యక్ష ఎన్నికవాయిదా వేస్తూ వచ్చారు. సామాజిక ప్రాంతీయ, మత లింగ సమీకరణాలను పరిశీలిస్తున్న హైకమాండ్ అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించనున్నట్లు సంకేతాలను పంపించింది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తర్వాత దక్షిణాది రాష్ట్రాల నుంచి అధ్యక్షబాధ్యతలను ఎవ్వరూ చేపట్టలేదు. 2002-04 మధ్యకాలంలో బిజెపి వెంకయ్యనాయుడు జాతీయ అధ్యక్షుడుగా పనిచేయగా ఆయనకంటే ముందు జానాకృష్ణమూర్తి 2001-02 కాలంలోను, బంగారు లక్ష్మణ్ 2000-01 మధ్యకాలంలో ఈపదవిని నిర్వహించారు. హిందీ మాట్లాడే రాష్ట్రాలతోపాటు మరికొన్ని ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపి విస్తరించి బలంగా పాతుకుపోయినా దక్షిణాదిలో కర్ణాటక మినహా మరెక్కడా పార్టీకి అధికారం రాలేదు. ఎన్డీయే కూటమిలోనే పగ్గాలుచేపడుతోంది. బిజెపి సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి బిఎల్ సంతోష్ కర్ణాటకనుంచి పార్టీలో కీలకంగా ఉన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌నుంచి వచ్చినవారుకావడంతో దేశం మొత్తంగా ఆయనకు అవగాహణ ఉంది. బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడుగా ఉన్న డా.కె లక్ష్మణ్, మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ పేర్లుకూడా వినిపిస్తున్నాయి. వీరందరికంటే బిజెపి ముఖ్యమంత్రిగాపనిచేసిన రాజస్థాన్ బిజెపి సీనియర్ నాయకురాలు వసుంధరరాజేకు కూడా ఎక్కువ అవకాశాలున్నాయి. మంత్రులు, లోక్‌సభ స్పీకర్ సహా మరెన్నో పదవులను మహిళలక కట్టబెట్టినప్పటికీ ఆపార్టీ జాతీయ అధ్యక్షపదవిలో ఇప్పటివరకూ ఒక్క మహిళ కూడా లేదు. చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకున్న బిజెపి నేతలు అధ్యక్షపదవిని సైతం మహిళకు కట్టబెట్టి జనాభాలో సగం ఉన్న మహిళల ఓటుబ్యాంకు దోచుకునే యత్నంలో ఉంది. వీరుకాకుండా పార్టీ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, మహారాష్ట్ర బిజెపినేత వినోద్ తావ్డేలు కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.



# చందమామపై 'బ్లూఘోస్ట్'

**న్యూయార్క్, మార్చి 2:** టెక్సాస్‌కు చెందిన ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్ రికార్డు సృష్టించింది. ఈ సంస్థ ప్రయోగించిన బ్లూఘోస్ట్ అనే వ్యోమనౌక జాబిల్లి ఉపరితలంపై విజయవంతంగా ల్యాండ్ అయింది. ఫైర్‌ఫ్లైకుచెందిన మిషన్ కంట్రోల్ ఈ విషయం నిర్ధారించింది. చంద్రుడిపై ఉన్నాం. ల్యాండర్ స్థిరమైన స్థితిలో ఉందని ప్రకటించింది తద్వారా చందమామపై కూలిపోకుండా, పడిపోకుండా సరైన స్థితిలో వ్యోమనౌకను ల్యాండ్‌చేసిన తొలిసంస్థగా నిలిచింది. ఫ్లోరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రంనుంచి జనవరి 15న స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన ఫాల్కన్-9 బ్లూఘోస్ట్‌తోపాటు జపాన్‌కు చెందిన మరో ల్యాండర్ హాకుటో ఆర్2ను నింగిలోకి పంపించింది. బ్లూఘోస్ట్ ల్యాండర్‌పొడవు రెండు మీటర్లు ఇది జాబిల్లి కక్ష్యనుంచి ఆటోపైలట్ మోడ్‌లో కిందికి ప్రయాణిస్తూ ఈశాన్య అంచున ఉన్న మోన్స్ లాట్రెయిల్ సమీపంలో దిగింది. అమెరికా నాసాకు చెందిన పదిప్రయోగాలు ఈ సంస్థ నిర్వహిస్తుంది. చందమామ ధూళిని సేకరించేందుకు వాక్యూమ్ వినియోగం, చంద్రుడి ఉపరితలంపై ఉష్ణోగ్రతలను కొలవడానికి డ్రిల్లింగ్‌చేయడం, వ్యోమగాముల స్పేస్‌సూట్‌లు పరికరాలకు అంటుకుని హానికరమైన ధూళిని తొలగించే మరో పరికరం పరీక్షించడం వంటి అంశాలు ఈ వ్యోమనౌకలో ఉన్నాయి. టెక్సాస్‌లోని ఇన్‌ట్యూయిటివ్‌మెషీన్స్ సంస్థ ప్రయోగించిన ల్యాండర్ కూడా జాబిల్లిపై ల్యాండ్ అయ్యేందుకు సిద్ధంగా ఉంది. దక్షిణధృవానికి 160 కిలోమీటర్లదూరంలో దించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలు కృషిచేస్తున్నారు. ఇదే సంస్థ గతంలో ప్రయోగించిన మొదటి ల్యాండర్ చంద్రడి ఉపరితలంపై ఒరిగిపోయింది. మరో పక్క బ్లూఘోస్ట్‌తోపాటే నింగిలోకి వెళ్లిన హాకుటో-ఆర్2 మే చివరిరోజుల్లోకానీ జూన్ మొదటి వారంలోకాని ల్యాండ్ అవుతుంది. జాబిల్లిపై ల్యాండింగ్‌కోసం ఐస్పేస్‌చేస్తున్న రెండో ప్రయత్నమిది అని అన్నారు. రెండేళ్లకిందట ప్రయోగించిన మొదటి ల్యాండర్ చందమామ ఉపరితలంపై కూలిపోయిన సంగతి తెలిసిందే.

# మహాకుంభమేళా ప్రాంత పరిశుభ్రతకు 15 రోజుల కార్యాచరణ





**లక్నో, మార్చి 2:** ప్రయాగ్‌రాజ్‌లో దాదాపు 45 రోజులపాటు సాగిన మహాకుంభమేళా యాత్రికులతో కిక్కిరిసిపోయింది. 144 యేళ్లకు ఒక్కసారి వచ్చే ఆ మహా కుంభమేళాలో అమృత స్నానాన్ని చేసేందుకు దేశ విదేశాల నుంచి యాత్రికులు ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తారు. జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు సాగిన ఈ మహా కుంభమేళా.. జనసంద్రంగా మారింది. ఈ కుంభమేళా ఇటీవల ముగియడంతో ప్రయాగ్‌రాజ్ పరిసర ప్రాంతాలన్నీ నిర్మానుష్యంగా మారాయి.

ఇక ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమం ప్రాంతంతోపాటు పరిసర ప్రాంతాలను 15 రోజుల్లో శుభ్రం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. దీనిని ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభించింది. అందులో భాగంగా యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను తీసివేస్తున్నారు. అలాగే సంగమం ఘాట్లు, రహదారులను శుభ్రం చేస్తున్నారు. ఇక యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక మౌలిక సదుపాయాలను సైతం తొలగిస్తున్నారు. అదీకాక.. 45 రోజుల పాటు యాత్రికులతో జనసంద్రంగా మారిన ఆ ప్రాంతం ప్రస్తుతం కొద్దిమంది యాత్రీకులతో ఉంది. ఇక ఈ ప్రాంతంలో పరిశుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ఆకాంక్ష రానా పర్యవేక్షిస్తున్నారు. స్వచ్ఛతా మిత్రా, గంగా సేవా దుత్‌లో ఈ ప్రాంతాన్ని శుభ్రపరుస్తున్నారు. అలాగే ఈ ప్రాంతంలోని వ్యర్థాలను నైనీలోని నిర్వీర్యం చేసేందుకు బస్వార్‌ప్లాంట్‌కు తరలిస్తున్నారు. మరోవైపు ఈ మహాకుంభమేళాలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు.. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు 15 వేల పారి శుధ్య పనివారితోపాటు 2 వేల గంగా సేవా దూత్‌లను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

**గిన్నిస్ రికార్డులు:** దీంతో మహాకుంభమేళా జరిగినన్ని రోజులు.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచారు. ఇక 45 రోజులపాటు సాగిన ఈ మహాకుంభమేళాలో రోజుకు 1.5 కోట్ల మంది భక్తులు ఈ సంగమంలో స్నానం చేశారు. ఇది మూడు గిన్నిస్ ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీతోపాటు ఆయన కేబినెట్ మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు సైతం ఈ మహాకుంభమేళా హాజరయ్యారు. విదేశీ ప్రముఖులు సైతం ప్రయాగ్‌రాజ్ వచ్చారు.

**తప్పలేదు తొక్కిసలాట:** జనవరి 29వ తేదీ మౌని అమావాస్య. ఆ రోజు మహాకుంభమేళాలో తొక్కిసలాట జరిగింది. ఇందులో 30 మంది మరణించారు. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ఈ మహాకుంభమేళా పలు మార్లు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అందులో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. ఇక యాత్రికుల రద్దీతో దాదాపు 300 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఏదీ ఏమైనా దాదాపు 144 యేళ్లకు ఒక్కసారి మాత్రమే వచ్చే ఈ మహాకుంభమేళా రికార్డు సృష్టించింది.

# కఠిన చర్యల వల్లే భారీగా తగ్గిన అక్రమ వలసలు

## అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి




**వాషింగ్టన్, మార్చి 2:** అక్రమవలసలపై తాము చేపట్టిన కార్యాచరణవల్లనే భారీగా తగ్గాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ వేదికగా వెల్లడించారు. అక్రమ వలసదారులను ఆయన ఆదేశాలమేరకు ప్రత్యేక విమానాల్లో వారి స్వదేశాలకు తిరిగి పంపిన అంశం తెలిసిందే. తాను విదించిన కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాలతో ఫిబ్రవరిలో అక్రమ వలసల సంఖ్య చరిత్రలోనే అతితక్కువ స్థాయికి చేరాయని ట్రంప్ వెల్లడించారు. ఇంతటితో అమెరికాపై అక్రమ వలసదారుల దండయాత్ర ముగిసిందని అభివర్ణించారు. ఫిబ్రవరిలో కేవలం 8326 మంది అక్రమవలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడినట్లు ట్రంప్ తెలిపారు. జోబైడెన్ అధికారంలో ఉన్న కాలంలోప్రతినెలా దేశంలోకి మూడులక్షలమంది అక్రమంగా ప్రవేశించేవారన్నారు. గణాంకాలకు సంబంధించి సిబిపి విడుదలచేసిననివేదికలు ప్రస్తావించారు. సుమారు 95శాతం వలసలు తగ్గినట్లు వెల్లడించారు. తమ పాలనలో ఎవరైనా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్దమొత్తంలో జరిమానాలు తక్షణ బహిష్కరణలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనలను పలు ఆంగ్లమీడియా సంస్థలు తప్పుపట్టాయి. ఆయన చూపించిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని విమర్శించాయి. అమెరికాక స్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్స్ విడుదలచేసిన డేటాను ఒక సంస్థ విడుదలచేసింది. బైడెన్ అధికారంలోఉన్న చివరివారంలో 20,086 మంది అక్రమవలసదారులను గుర్తించారని వివరించింది.ట్రంప్ అధికారంలోకి వచ్చిన మొదటివారంలో 7287 మంది పట్టుబడినట్లు తేలింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్లు ఈసంఖ్యలో గణనీయమైన తగ్గుదలఅని చెప్పడం నిజం కాదని కేవలం 65శాతంమాత్రమే తగ్గినట్లు ఈ మీడియా సంస్థలు విశ్లేషించాయి. అమెరికా అధ్యక్షుడుగా మళ్లీ పగ్గాలుచేపట్టిన ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. కఠిన నిర్ణయాలతో వారిని దేశంనుంచి పంపించేప్రక్రియ వేగవంతంచేసారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. కొందరు భారతీయులు కూడా సైనికవిమానాల్లో వెనక్కి పంపించారు. భారత్‌సైతం ఆ చర్యలకు మద్దతుపలికింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని ఎందుకంటే అనేకరకాల వ్యవస్థీకృత నేరాలతోముడిపడి ఉందని స్పష్టం చేసింది.

# నాకుమార్తెకు పోకిరీల వేధింపులు: కేంద్రమంత్రి రక్షాఖడ్సే



**ముంబయి, మార్చి 2:** మహారాష్ట్రలో శాంతిభద్రతలపై కేంద్రయువజన వ్యవహారాలశాఖ సహాయ మంత్రి రక్షా ఖడ్సే ఆందోళన వ్యక్తం చేసింది. జల్‌గాంవ్‌జిల్లా ముక్తాయ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తన కుమార్తెను కొందరు యువకులు వేధించారన్నారు. దీనిపై పోలీసులకు కూడా ఫిర్యాదుచేసామన్నారు. మహాశివరాత్రి సందర్భంగా మా ప్రాంతంలో ఏటా సంత్‌ముక్తాయ్‌యాత్ర నిర్వహిస్తారు. ఇటీవల నిర్వహించిన స్నేహితులతో కలిసి ఆ యాత్రకువెళ్తానని నాకుమార్తెకోరడంతోసెక్యూరిటీ సాయంతో అక్కడకు పంపించానని ఆసమయంలో కొందరు యువకులు వారిని వెంబడించి వేధించారన్నారు. అడ్డుకున్న భద్రతా సిబ్బందిపైనా దురుసుగా ప్రవర్తించారన్నారు. గుజరాత్‌పర్యటననుంచి నేను ఇంటికిరాగానే మా అమ్మాయి ఈ విషయం చెప్పింది. ఓ ఎంపిలేదా కేంద్రమంత్రి కుమార్తెకే ఇలాంటి దుస్థితి వస్తే సాధారణ మహిలలు పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలి. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లిమరీ ఫిర్యాదు చేసా అని కేంద్ర మంత్రి ఖడ్సే మీడియాకు వివరించారు. ఇదే అంశంపై రక్షా ఖడ్సే మామ మాజీమంత్రి ఏక్‌నాథ్‌ఖడ్సే మాట్లాడుతూ ఈ యువకులపై గతంలోకూడా పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అబ్బాయిలు కరుడుగట్టిన నేరస్తులు మహారాష్ట్రలో మహిళలపై నేరాలుపెరుగు తున్నాయి. నేరస్తులు పోలీసులకు భయపడ టంలేదు. బాధిత అమ్మాయిలు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. వారి తల్లితండ్రులు కూడా కుమార్తెలపేర్లు బయటకు రావద్దని భావిస్తున్నారు. మాకు ప్రత్యామ్నాయం లేకనే ఫిర్యాదు చేసామన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వెళితే రెండు గంటలు కూర్చోబెట్టారని, అమ్మాయిల విషయం కావడంతో పునరాలోచించుకోవాలని పోలీసులు హితవు పలికారని అన్నారు. యువకులు పోలీసులపైనా దాడిచేసిన సంఘటనలున్నాయి. వాళ్లు ఎంతగా తెగిస్తారో వీటినిబట్టి ఊహించుకోవచ్చు. వీళ్లకు రాజకీయ నాయకుల అండ ఉంది. ఇదే విషయంలో డీఎస్పీ ఐజితోకూడా మాట్లాడాననిఖడ్సే అన్నారు. నిందితులందరూ ఒక రాజకీయ పార్టీకి చెందినవారని వారిలో కొందరిని పోలీసులు అరెస్టు చేసారని సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్ష వర్ధన్ సప్కాల్ మాట్లాడుతూ మహాయుతి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు.



### వారసుడిని అన్ని పదవుల నుంచి

# తొలగించిన మాయావతి

**లక్నో, మార్చి 2:** బహుజన్‌సమాజ్‌పార్టీ అధినేత్రి మాయావతి ఆదివారం తన సంచలన నిర్ణయం ప్రకటించారు. ఆమె రాజకీయ వారసుడిగా భావిస్తున్న మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను మరోసారి అన్ని పార్టీ పదవులనుంచి తొలగించారు. ఆకాశ్ తండ్రి పార్టీప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్ రాజ్యసభ ఎంపి రాంజీ గౌతమ్‌ను కొత్త జాతీయ సమన్వయకర్తలుగా నియమించారు. ఆదివారం లక్నోలో జరిగిన బిఎస్పీ సమావేశంలో ఈమేరకు పార్టీలో భారీ మార్పులుచేసారు. బిఎస్పీ సంస్థాగత బలాన్ని బలహీనపరిచే వర్గాలను సృష్టించడం ద్వారా పార్టీలో విభజనకు అశోక్‌సిద్ధార్థ్‌కారణమయ్యారని మాయావతి ఆరోపించారు. పార్టీకి లేదా ఉద్యమానికి హానికలిగించడానికి తన పేరును దుర్వినియోగంచేస్తే వారిని వెంటనే తొలగిస్తానని ఆమె స్పష్టంచేసారు. ఈ సూత్రానికి అనుగుణంగా అశోక్ సిద్ధార్థ్‌ను పార్టీనుంచి బహిష్కరించినట్లు మాయావతి తెలిపారు. ఆయన ప్రభావం ఉన్న అల్లుడు ఆకాష్ ఆనంద్‌ను కూడా పార్టీ బాధ్యతలన్నింటినుంచి తొలగించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని బహుజనుల పురోగతికి మాత్రమే కాకుండా దేశపురోగతికి ఈ మార్పు అవసరమని అన్నారు. బిఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకల ప్రణాళికలను కూడా మాయావతి వెల్లడించారు.



### బొలీవియాలో రోడ్డుప్రమాదం

# 37 మంది మృతి, 41 మందికి గాయాలు

**లాపాజ్(బొలీవియా), మార్చి 2:** బొలీవియాలో ఘోరరోడ్డుప్రమాదం జరిగింది. రెండు బస్సులు ఢీకొని 37 మంది ప్రాణాలు కోల్పోయారు. 41 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులందరినీ సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మితిమీరిన వేగమే ప్రమాదానికికారణమని పోలీసులు గుర్తించారు. శనివారం ఉదయం ఏడు గంటలకు అక్కడి కాలమానం ప్రకారం ఈ ప్రమాదంజరిగింది. ఉయుని, కొల్చాని రహదారిపై వెళుతున్న రెండు బస్సులు ఢీకొన్నాయి. వీటిలో ఒక బస్సు లోయలోకి దూసుకుపోయింది. అతివేగంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన 41 మందికి తీవ్రగాయాలు కావడంతో వారు ఆసుపత్రుల్లో చికిత్సపొందు తున్నారు. మృతుల్లో ఆరుగురు విదేశీయులు కూడా ఉన్నారు. ఐదుగురు పెరూ దేశస్తులు, మూడేళ్ల జర్మన్ బాలిక, మరో ఏడుగురు మైనర్లుకూడా మృతిచెందినవారిలో ఉన్నారు. ఇరుకుగా ఉన్న రోడ్డుపై వేగంగా వెళ్లడం వల్లనే ఈప్రమాదం జరిగింది. బస్సుల్లో ఒకటి ఒరూరో నగరానికి వెళుతోంది. ఈ వారాంతంలో ఒరూరో కార్నివాల్‌లో పాల్గొనేందుకు వెళుతున్నారు. లాటిన్ అమెరికాలో అతిపెద్దస్థాయిలో జరిగే వేడుక కావడంతో వేలాదిగా వస్తుంటారు. పోటోసి ప్రాసిక్యూటర్ గౌజాలో అపారిసియో మాట్లాడుతూ బస్సుల్లో ఒక డ్రైవర్ తాగి బస్సును నడుపుతున్నాడని, వేగంగా ఎదురుగా వస్తున్న లైనులోకి వెళ్లాడు.దీనితో ప్రమాదం సంభవించింది. 1.20 కోట్లమంది జనాభా ఉన్న బొలీవియాలో ప్రతిఏటా ప్రమాదాలు జరగుతూనే ఉన్నాయి. సగటున 1400 మంది ప్రతి ఏటా చనిపోతున్నారు.పోటోసి నగరంలో మొత్తం ట్రాఫిక్ ప్రమాదాల్లో 10.6శాతం ఇక్కడే జరుగుతాయి. దక్షిణ అమెరికా దేశం అయిన బొలీవియాలో ఈఏడాది తాజా ప్రమాదంతో ఇప్పటివరకూ 64 మంది చనిపోయారు. దక్షిణబొలీవియాలో రెండు వారాలక్రితమే జరిగిన బస్సు ప్రమాదంలో 30 మందిచనిపోయారు. జనవరిలో కూడా మరో ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో 19మంది చనిపోయారు. వేగంగా వెళుతూ రోడ్డుపక్కకు దూసుకుపోయి పోటోసి వద్దనే అదుపు తప్పి బోల్తాపడింది. డ్రైవర్‌ను ప్రమాదకర డ్రైవింగ్ ఆరోపణలపై అరెస్టు చేసారు.

# ఇళయరాజా ఇంటికి వెళ్లిన సిఎం స్టాలిన్



**చెన్నై, మార్చి 2:** ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా నివాసానికి తమిళనాడు సీఎం స్టాలిన్ వెళ్లి ఆయనతో కొంతసమయం గడిపారు. ఈనెల 8వ తేదీ లండన్‌లో భారీ స్థాయిలో ఆర్కెస్ట్రా ప్రదర్శన నిర్వహించనున్న వేళ ఆయన్ను స్వయంగా కలిసి అభినందించారు. ఇళయరాజాను శాలువాతో సన్మానించి ఆయనతో కొంతసేపు ముచ్చటించారు. సంబంధిత విడియోను సీఎం తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ఇళయరాజాను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమిళప్రజల సంగీత శ్వాస అని సీఎం అన్నారు. ఆసియాలోనే ఇంతకుముందు ఎవ్వరూ చేపట్టని రీతిలో సింఫనీ ఏర్పాటుకు ధైర్యంగా ముందుకొచ్చిన ఇళయరాజాను అభినందించారు. తన చేతితో రాసిన మ్యూజిక్ నోట్స్‌ని ఇళయరాజా సీఎంకు చూపించారు. ముఖ్యమంత్రి స్వయంగా తన ఇంటికి వచ్చి పలకరించడంపై ఇళయరాజా సంతోషం వ్యక్తం చేసారు. అంతటి బిజీ షెడ్యూలులోనూ కొంత సమయం వెచ్చించి తనను కలవడం సంగీతం పట్ల ఆయనకు ఉన్న మక్కువ, అభిమానం తనను ఆనందపరిచాయన్నారు. సీఎం పోస్టును రీట్వీట్ చేస్తూ ఆయనకు ఇళ యరాజా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరో వైపు జాతీయ విద్యావిధానంలో భాగంగా త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు కేంద్ర ప్రభుత్వాలమధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలియందికాదు. హిందీభాషను బలవంతంగా రుద్దుతున్నారని ఆరోపిస్తూ అమెరికాలో తమిళులు చేపట్టిన నిరసనలకు సంబంధించిన విడియోక్లిప్స్‌ను తన ఎక్స్ ఖాతాలో సీఎం షేర్ చేసారు. తమిళం వర్ధిల్లాలి అని పేర్కొన్నారు. మార్చి ఒకటిన తన పుట్టినరోజు సందర్భంగా అభినందనలు తెలిపిన నేతలు డిఎంకె పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. తమిళనాడును నంబరవన్ రాష్ట్రంగా తీర్చిద్దడంలోను, తమిళ భాష పరిరక్షణలోను తన కృషిని నిరంతరం కొనసాగిస్తానని అన్నారు.

## ప్రజలు అడుక్కోడానికి అలవాటుపడిపోయారు: మధ్యప్రదేశ్‌మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు




**భోపాల్, మార్చి 2:** బిజెపి సీనియర్ నాయకుడు కేంద్రమాజీ మంత్రి రాష్ట్ర ప్రస్తుత గ్రామీణాభివృద్ధి మంత్రి ప్రహ్లాద్‌పటేల్ వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు.ప్రజలు చేయిచాచేందుకు అలవాటుపడిపోయారని ఆయన అన్నారు. మంత్రి వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. రాజ్‌గఢ్‌జిల్లాలో వీరాంగన రాణి అవంతీబాయ్ లోధీ విగ్రహావిష్కరణకు హాజరై ప్రసంగించిన మంత్రి ప్రహ్లాద్‌పటేల్ వివాదాస్పదంగా మాట్లాడారు. ప్రభుత్వంనుంచి అడుక్కుని తీసుకునేందుకు ప్రజలు అలవాటుపడ్డారని, నేతలు వచ్చినపుడల్లా వారికి గంపనిండుగా అర్జీలు ఇస్తుంటారని స్టేజీలపైన నేతలకు పూలమాలలువేసి చేతుల్లో అర్జీలు పెడుతుంటారని అన్నారు. ఇది మంచి అలవాటుకాదని ఇలా అర్థించేబదులు ఇచ్చే అలవాటు పెంపొందించుకోవాలని దాంతో సమాజంలో సంస్కారం పెరగడంతోపాటు జీవితం ఆనందమయం అవుతుందన్నారు. చేయిచాచేవారివల్ల సమాజం బలహీనమవుతుందని ఉచితాలకు ఆకర్షితులు కావడం ధీరమహిళల లక్షణం కాదన్నారు. అమరులను గౌరవించుకోవడం అంటే వారు చూపించిన మార్గంలో వారి ఆదర్శాలకు అనుగుణంగా వెళ్లాలని అన్నారు.నిజమైన దేశబక్తులు చేయిచాచి అర్థించినట్లు ఎక్కడైనా విన్నామా కన్నామా అని ప్రశ్నించారు. నర్మదా పరిక్రమ యాత్రీకుడిగా తాను దానాలు స్వీకరించానని కానీ అవినాకోసం కాదని నాకుఏదైనా ఇచ్చినట్లు చెప్పే వ్యక్తికూడా ఎవరూలేరన్నారు. ప్రహ్లాదపటేల్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. మధ్యప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు జీతూ పట్వావి పటేల్ వ్యాఖ్యలను ఖండించారు. ఆయన రాష్ట్రప్రజలను అవమానించారని అన్నారు. ప్రజలను బిక్షగాళ్లు అనేస్థాయికి బిజెపి అహంకారం పెరిగిపోయిందన్నారు. ప్రజలకష్టాలు, ఆశలు కన్నీళ్లను ఆయన అవమానించారని అన్నారు.ఎన్నికలముందు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తే బిక్షగాళ్లంటూ అవమానిస్తారా అని మండిపడ్డారు. త్వరలో బిజెపినేతలే ఓట్లు అడుక్కుంటూ వస్తారని అప్పుడుప్రజలు గుణపాఠంచెప్పాలని పిలుపునిచ్చారు.

# ఉక్రెయిన్‌కు బ్రిటన్ 3.1 బిలియన్ డాలర్ల రుణం



**లండన్, మార్చి 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో చెలరేగిన వివాదం తర్వాతయుకె పర్యటనకు వెళ్లిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి కొంత ఊరటలభించింది. ఆదేశ ప్రధాని కీర్ స్టార్మర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 3.1బిలియన్ డాలర్లరుణ ఒప్పందంపై ఇరుదేశాధినేతలు సంతకాలు చేసారు. ఈ నిధులను ఉక్రెయిన్ రక్షణ సామర్థ్యాలు బలోపేతంచేసుకోడానికి ఉపయోగిస్తామని జెలెన్‌స్కీ చెప్పారు. యుకె ప్రధాని స్టార్మర్‌తో ఉక్రెయిన సహా యూరోప్ మొత్తం ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించానని కీవ్ బలోపేతం కోసం యుద్ధాన్ని ముగించేందుకు తీసుకోవాల్సిన చర్యలకు కూడా మామధ్య ప్రస్తావించుకున్నామని మా రక్షణ సామర్థ్యాలను ఈ రుణ ఒప్పందం మరింత బలపరుస్తుందని ఉక్రెయిన్‌లో ఆయుధ తయారీకి వీటిని ఉపయోగిస్తామని,యుద్ధం ప్రారంభంనుంచి అండగా ఉన్న యుకెప్రభుత్వానికి, బ్రిటన్‌ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి వ్యూహాత్మక భాగస్వామి లభించడం మా అదృష్టం అని జెలెన్‌స్కీ చెప్పారు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య యుద్ధంపై ఐరోపా దేశాధినేతలతో స్టార్మర్ ఏర్పాటుచేసిన సమావేశానికి జెలెన్‌స్కీ హాజరు అవుతారు. ఈపర్యటనలో బ్రిటన్ రాజు ఛార్లెస్‌తోనూ సమావేశం అవుతారని బ్రిటన్ అధికారులు తెలిపారు.

3-3Pg6exHMNWJQE.qxd:3-3Pg6exHMNWJQE.qxd 1/1/02 9:14 AM Page 1



# 'బాలాజీ రిజర్వాయర్' కు మోక్షం కలుగుతుందా!?

## అందరి ఆశలు ఈ బడ్జెట్ పైనే!




తిరుపతిలో బాలాజీ రిజర్వాయర్‌కు కేటాయించిన స్థలం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల పుణ్యక్షేత్ర ప్రాధాన్యత దృష్ట్యా దేశవిదేశాల నుండి ఇక్కడకు వస్తున్న లక్షలాదిమంది భక్తుల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి "బాలాజీ రిజర్వాయర్" నిర్మాణం గత ఏడేళ్ళలో ఎక్కడపనులు అక్కడే ఆగిపోయాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం, టిటిడి తిరుమలలో టిడిపి ధర్మకర్తలమండలి పాలనసాగిస్తుండటంతో తాజాగా బాలాజీరిజర్వాయర్ ప్రాధాన్యతను గుర్తించింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై ఛైర్మన్ బిఆర్‌నాయుడు కూడా దృష్టి సారిస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతం ఐదు ప్రధాన జలాశయాలు ఉన్నాయి. 1287.51లక్షల గ్యాలన్ల నీటినిల్వ సామర్థ్యం ఉంది. రోజుకు 43లక్షల గాల్యన్ల నీటివాడకం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో తిరుమలలో జలాశయాలు నీటితో నిండిఉంది. రానున్న 300రోజులకు సరిపడే నీరు నిల్వ ఉండటంతో ఇబ్బంది లేదు. అయితే సకాలంలో వర్షాలు కురవకపోతే నీటిసమస్య ఎదురయ్యే పరిస్థితి లేకపోలేదు. ఈ నేపథ్యంలో టిటిడి బోర్డు కూడా తిరుమలకు శాశ్వతనీటి సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తోంది. రోజు వారీగా పెద్దసంఖ్యలో భక్తుల అవసరాలకు నీటిసరఫరా జరగాలి. వర్షాభావ పరిస్థితుల్లో కొండపై జలాశయాల్లో సరిపడే నీరులేకపోతోంది. గతంలో నీటిఎద్దడి 2015లోనూ తిరుమలలో ఎదుర్కొన్నారు. అలాగే నాలుగుసంవత్సరాల క్రిందట తిరుమలలో నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీరిజర్వాయర్ నిర్మాణంపై గత టిటిడి పాలకమండలి కాగితాలపైనే ప్రత్యేక చొరవ చూపి, ఈ రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడానికి సుముఖత చూపారు. 2019లోనే బాలాజీరిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ప్రభుత్వ నీటిపారుదలశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీ రిజర్వా యర్ ప్రధానమని భావించారు. 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియో గించుకోవాలనేది టిటిడి అధికారుల ఆలోచన. అందుకు తగ్గట్లు సుమారు 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. ఈ పనులు 2018లోనే మొదలయ్యాయి. మళ్ళీ ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయాయి. గత ఏడాది వరుసగా బలమైన వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భండ్యామ్, పాపవి నాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార తీర్థాలు పూర్తిస్థాయి నీటిసామర్థ్యంతో ఉంటు న్నాయి. దేవుని ఆశీస్సులతో మళ్ళీ ఈ ఏడాది వర్షాలుకురిస్తే జలాశయాలకు పూర్తి స్థాయిలో నీరుచేరే అవకాశం ఉంది.

### శాశ్వతనీటి సమస్యపరిష్కారానికే 'బాలాజీ రిజర్వాయర్'

కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు వస్తున్న భక్తుల తాగునీటి అవసరాలకు వర్షాభావ పరిస్థితుల్లోనూ నీటిసమస్య తలెత్తకుండా శాశ్వత సమస్య పరిష్కారానికి అటు రాష్ట్రప్రభుత్వ నీటిపారుదలశాఖ, ఇటు టిటిడి అధికారులు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తిరుపతికి సమీపంలోని రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం వద్ద బాలాజీరిజర్వాయర్‌నుచేపట్టాలని ప్రతిపాదనలు ,ఆలోచన వచ్చింది. ఈ ఆలోచనతో ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు శేషాచలం అటవీప్రాంతంలో రిజర్వుఫారెస్టు అనుమతులు అవసరమయ్యాయి. ఈ అనుమతులకోసం చాలా కాలం కేంద్రప్రభుత్వం నుంచి వేచిచూడాల్సి వచ్చింది. గత 2014లోని తెలుగుదేశం ప్రభుత్వంలోని పాలకమండలి బాలాజీరిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు తీసుకుని చేపట్టింది. అయితే పూర్తిస్థాయిలో పనులు మొదలుకాలేదు. కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను3.082 టిఎంసిల నీటిసామర్థ్యంతో నిర్మిస్తే 1 టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2 టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశం ఉంటుందని భావించారు. ఒకవేళ నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చినా ఈ రిజర్వాయర్ నుంచి మల్లిమడుగు మీదుగా కళ్యాణిడ్యామ్‌కు తరలించి 35కిలో మీటర్ల మేర క్యాచ్‌మెంట్ ఉంటుందని, తిరుమలకు లక్షమందికిపైగా భక్తులు చేరినా, 1టిఎంసి నీరు నిల్వఉంటుందని, అవసరమైన సమయంలో పంపింగ్ చేసుకునేందుకు వీలుగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ రిజర్వా యర్‌పై టిటిడి బోర్డు రానున్న బడ్జెట్ సమావేశంలో తీసుకునే నిర్ణయం ఏమిటనేది ఆధారపడిఉంది.



# చిరుతని చంపిన తండ్రి కొడుకుల అరెస్టు

**యర్రగొండపాలెం రూరల్, మార్చి 2 ప్రభాతవార్త:** యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామ శివారు నల్లమల అటవీ ప్రాంతంలో ఫిబ్రవరిఇ 16వ తేదీన అటవీ వేటగాళ్ళు ఉచ్చులకు బలై మరణించిన చిరుతపులిని చంపిన కేసును ఛేదించిన అటవీశాఖ అధికారులు. యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామ శివారు నల్లమల అటవీ ప్రాంతంలో ఉచ్చులు బిగించి చిరుత పులిని చంపిన ఇద్దరు వేటగాళ్ళను ఫారెస్టు అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. అటవీ అధికారులు 15రోజుల సుదీర్ఘ విచారణ అనంతరం చిరుత మరణాన్ని ఛేధించి అడవి వేటగాళ్ళను మరియు అడవి దొంగలను పట్టుకున్నారు. వీరంతా అటవీ దాపు గ్రామమైన కొలుకుల వాసులే కావడంతో విచారణ ఆలస్యమైనట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. యర్రగొండపాలెం అటవీ రేంజ్ పరిధిలో కొలుకుల సెక్షన్‌లోని వరదరాజుల స్వామి ఆలయం సమీపంలో ఫిబ్రవరి 15 రాత్రి అటవీ పందుల కోసం ఉచ్చు బిగించినట్లు 16 ఉదయం వారిద్దరు ఉచ్చులు వేసిన చోటులో చిరుత పులి చిక్కి ఉండటం చూసిన ఇద్దరు పరారయ్యారు. మాకందిన సమాచారం మేరకు విచారణలో తండ్రి, కొడుకులైన దొంతా రామయ్య, దొంతా యల్లయ్య అనే విషయం తేటతెల్లంగా తెలిసిందని దాంతోపాటు అటవీలోని సిసి కెమెరా, డాగ్ స్క్వాడ్‌తో జరిపిన దర్యాప్తులో చిరుత పులి మరణానికి ఈ తండ్రి, కొడుకులే కారణం అని నిర్ధారణకు వచ్చి వీరందరిని మార్చి 1వ తేదీన అరెస్టు చేసినట్లు అధికారుల తెలిపారు. అయితే చిరుత పులి మరణం ఛేధనలో అడవి వేటగాళ్ళ కోసం గాలిస్తుంటే మాకు అడవి దొంగలు సైతం మరో ముగ్గురు దొరికారని వారి నుంచి జింక కొమ్ములు, దుప్పి కొమ్ములు, కడితి కొమ్ముల తోపాటు కొన్ని రకాల ఎలక్ట్రికల్ పరికరాలు, కత్తి, కటారులు దొరికినట్లు తెలిపారు. వీరందరినీ అటవీశాఖకు సంబంధించిన నిబంధనల ప్రకారం మా విచారణలో వాస్తవాలను ఒప్పుకోవడంతో అటవీ వేటగాళ్ళు ఇద్దరితోపాటు అటవీ దొంగలైన ఆ ముగ్గురిని సైతం వైల్డ్ వైస్ ప్రొటక్షన్ యాక్ట్ 1972 ఫారెస్టు యాక్టు 20ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు అధికారులు పత్రికా సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఓ ఎస్‌వి సుబ్బారావు, డిఆర్ఓలు డి రామ్మోహన్ రావు, జె ఫిలిప్, ఎఫ్ఎస్ఓలు డి కరీముల్లా, డి సక్కునాయక్, ఎఫ్‌బిఓలు ఖాజా మొహిద్దిన్, టి నాగేశ్వరరావు, జి వెంకటేశ్వర్లు, ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్నది టిటిడి బడ్జెట్ సమావేశం

## 2025-26 వార్షిక బడ్జెట్ తయారీలో టిటిడి అధికారులు తలమునకలు



**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ రూపకల్పనపై టిటిడి అధికారులు నిమగ్నమయ్యారు. గత ఏడాది మార్చినెల నుండి ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి హుండీద్వారా రాబడిన ఆదాయాన్ని పరిగణనలోనికి తీసుకుని బడ్జెట్ తయారుచేయడం షరామామూలే. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గత ఏడాది ఫిబ్రవరి ఆఖరులోనే వార్షిక బడ్జెట్‌ను 5,141.74కోట్ల రూపాయల అంచనాతో టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించిన విషయం విదితమే. ఈ ఏడాది అంతేస్థాయిలో కొంచెం ఇంచుమించుగా 5,300కోట్ల రూపాయల వరకు అంచనా ఉండవచ్చనేది టిటిడి వర్గాల్లో చర్చనీయాంశం. ఈనెల మొదటివారంలో వార్షిక బడ్జెట్ ఆమోదించే బోర్డు సమావేశం నిర్వహించేందుకువీలుగా టిటిడి ఉన్నతాధికారులు వార్షిక గణాంకాలతో బడ్జెట్ రూపొందించి ,తుదిమెరుగులు దిద్దనున్నారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు,శ్రీవేంకటేశ్వరస్వామికి ఆదాయం 5,141కోట్లు సముపార్జించుకునే రీతిలో రూపొందించారు. వడ్డీకాసులవాని దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించే ఆదాయం రూపేణా 1,611కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. స్వామివారి ప్రసాదాల విక్రయం ద్వారా 600కోట్ల రూపాయలు, ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేకప్రవేశదర్శనాలు ద్వారా 338కోట్లు, ఆర్జితసేవల ద్వారానే 150కోట్లు, కళ్యాణమండపాల అద్దెరూపంలో 147కోట్లు రూపాయలు, భక్తులు సమర్పించే తలనీలాల ద్వారా కళ్యాణకట్టనుండి 151.50కోట్ల రూపాయలు, వివిధ బ్యాంకుల్లో దేవుని డిపాజిట్లు ద్వారా 1,167కోట్ల రూపాయలు వడ్డీరూపంలో ,ఇతరత్రా రూపేణా 129కోట్లు రూపాయలు ఇలా వరుసగా ఆదాయం 5,141కోట్లు సముపార్జించుకునేలా అంచనా వేశారు. 2023-24 సంవత్సరానికి దేవుని వార్షిక బడ్జెట్ 4,411కోట్ల రూపాయలుగా అంచనా వేసిన టిటిడి అధికారులు అందుకు అనూహ్యంగా రెట్టింపు స్థాయిలో 5,122.80కోట్లు రూపాయలు ఆదాయం గడించింది. దాదాపు 711 కోట్ల రూపాయలు ఆదాయం వడ్డీకాసులవాడికి అదనంగా చేకూరడంతో ఈ ఏడాది బడ్జెట్ తయారీలో కూడా పెరుగుదల ఉంటుందనే సమాచారం. 2024 ఏడాది బడ్జెట్‌లో అంచనాల కంటే హుండీ ద్వారా ఆదాయం, ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రసాదాల విక్రయాలు ద్వారా గణనీయంగా ఆదాయం చేకూరింది. 2024-25 వార్షిక బడ్జెట్‌లో బ్యాంకు ఖాతాల నిల్వలరూపంలో 347.10కోట్లుగా వెల్లడించారు. హుండీ కానుకల రూపంలో 1,611 కోట్లు చేకూరుతుందని రూపొందించారు. ఇలా గత మార్చినెల నుండి 2024డిసెంబర్ నెలాఖరు వరకు నెలనెలా హుండీ ఆదాయం 130కోట్ల రూపాయలకు ఏ మాత్రం తగ్గలేదు. హుండీ ఆదాయం 2024 మార్చిలో 118.49కోట్లు, ఏప్రిల్‌లో 101.63కోట్లు, మేనెలలో 108.28కోట్లు, జూన్‌లో 113.64కోట్లు రూపాయలు, జులైలో 125.35కోట్లు రూపాయలు, ఆగస్టులో 125.67కోట్లు, సెప్టెంబర్‌లో 114.11కోట్లు రూపాయలు, అక్టోబర్‌లో (వార్షిక బ్రహ్మోత్సవాలనయుమయం)107.30కోట్లు, నవంబర్‌నెల్లో 111.30కోట్లు, డిసెంబర్‌లో 111.27కోట్లు ఇలా వరుసగా వందకోట్లుపైగానే ఆదాయం లభించింది. 1,600-1,700 కోట్ల రూపాయలు మధ్య హుండీ ఆదాయం అంచనా వేసే పరిస్థితులు ఉన్నాయి.

# రైతు నుంచి కిడ్నీ తీసుకున్న ఘటనపై విచారణకు ఆదేశం

## బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచ లనం రేపింది. ఆ తరువాత ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఇటువంటి ఘటనలు ఇకపై జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సైతం ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహారించాలని ఆదేశించింది. హైదరాబాద్‌లోని ప్రైవేటు హాస్పిటల్ కిడ్నీ రాకెట్ ఘటన మరుగున పడకముందే మహబూబాబాద్ జిల్లాలో మరో ఘటన చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన ఘటనపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ విచారణకు ఆదేశించారు. రైతుకి పొలం, డబ్బు ఆశ చూపి కిడ్నీ తీసుకున్నరని వివిధ పత్రికలలో వచ్చిన వార్తా కథనాలపై మంత్రి దామోదర రాజనరసింహ తక్షణం స్పందించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని రాజోలు శివారు పోలంపల్లి తండాకు చెందిన గిరిజన రైతు ధరావత్ చిట్టిబాబుకు పొలం, డబ్బు ఆశ చూపి అతని కిడ్నీ తీసుకున్న ఘటనపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్(డీఎంఈ)తో టెలిఫోన్‌లో మాట్లాడిన మంత్రి వెంటనే విచారణకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను, అధికారులను మంత్రి ఆదేశించారు.

# రాష్ట్రంలో టీచర్ల బదలీలకు ముసాయిదా విడుదల

## చట్టంలోనూ మెలికలు

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీచర్ల బదిలీలకు సంబంధించి ముస్తాయిదా విడుదల చేశారు. ఒకే చోట 8ఏళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న టీచర్లతో పాటు ఐదేళ్ల పాటు సర్వీసు పూర్తయిన హెడ్‌మాస్టర్లకు బదిలీ తప్పనిసరి చేసింది. ప్రభుత్వం నాలుగు కేటగిరిలుగా ఉపాధ్యాయులు విభజన చేశారు. ఈనెల 7వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో సలహాలు, సూచలను పంపాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే లోపు బదిలీ పక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టీచర్ల బదిలీలకు సంబంధించి కొత్త చట్టం ఆలోచనలో ఏపీ సర్కారు ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీ నియంత్రణ ముసాయిదా చట్టం 2025 పేరుతో బిల్లు తీసుకువచ్చే అవకాశం ఉంది. అయితే జూన్ 1వ తేదీ నుంచి మే31వ తేదీ వరకు విద్యాసంవత్సరంగా పేర్కొని దాని ఆధారంగానే టీచర్ల బదిలీలు కొనసాగించే అవకాశం ఉంది. ఉపాధ్యాయులు తొమ్మిది నెలలు మించిన కాలాన్ని పూర్తి విద్యాసంవత్సరంగా లెక్కిస్తామని చెప్పుకొచ్చింది. అలాగే హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచిన ప్రొఫార్మాను డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి వివరాలు నింపి ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5గంటలలోగా మెయిల్ పంపించాలని వెల్లడించింది. కాగా కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీ కోసం తీసుకురానున్న కొత్తచట్టం వారికి మరిన్ని కష్టాలకు కారణం కానుంది. గతానికి భిన్నంగా విద్యాసంవత్సరం లెక్కింపును చూపడంపై ఆందోళన వ్యక్తమవుతుంది. కొత్త చట్టంపై ప్రణాళిక సిద్ధం చేసిన పాఠశాల విద్యాశాఖ శనివారం విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల నియంత్రణ, ముసాయిదా చట్టం 2025 ప్రకారం ఇక మీదట ఏటా బదిలీలు చేపడతామని ప్రకటించింది. గ్రేడ్ -2 ప్రధానోపాధ్యాయులు ఒక పాఠశాలలో గరిష్టంగా ఐదు విద్యాసంవత్సరాలు, ఇతర ఉపాధ్యాయులు 8 విద్యాసంవత్సరాలు పూర్తి చేసుకుంటే బదిలీలకు అనుమతి ఇస్తారు. బదిలీలకు దరఖాస్తు చేసుకునేందుకు కనిష్టంగా రెండు విద్యాసంవత్సరాలు పూర్తవాలనే నిబంధన విధించారు. ప్రస్తుత ఖాళీలు, భవిష్యత్తు ఖాళీలు కంప్లసరి బదిలీల ఖాళీలు, స్టడి లీవ్ ఖాళీలు ముందస్తు అనుమతి లేకుండా, ఏడాదికి పైగా గైర్హాజరు ఖాళీలు, రేషనలైజేషన్ ఖాళీలు వీటిని బదిలీల్లో వేర్వేరుగా చూపి ఏటా మే 31వ నాటికి లెక్కించి ఖాళీల బ్లాంకింగ్ విధానాన్ని అమలు చేస్తారు. అయితే పాయింట్ల కేటాయింపుల్లో కొందరికి అన్యాయం జరిగే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముసాయిదా లోపభూయిష్టంగా ఉన్నట్లు ఉపాధ్యాయులు చెప్తున్నారు. గతంలో బదిలీలకు విద్యా సంవత్సరంలో ఆరు నెలలు పూర్తి చేసుకుంటే పూర్తి కాలంగా పరిగణించగా ముసాయిదాలో దానిని తొమ్మిది నెలలు పెంచడం ద్వారా చాలా మంది నష్టపోయే అవకాశం ఉందంటున్నారు. జాతీయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు ఇప్పటి దాక ప్రత్యేక గౌరవంగా బదిలీల్లో ఐదు స్పెషల్ పాయింట్లు కేటాయిస్తుండగా ముసాయిదా చట్టంలో వాటిని తొలగించారు. స్టడీ లీవ్‌పై వెళ్లే ఉపాధ్యాయులు పనిచేసే ప్రాంతాలను ఖాళీగా చూపడం వల్ల వారు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న ఖాళీలన్నింటిని బదిలీలు కోరుకునే వీలు లేకుండా బ్లాంకింగ్ విధానాన్ని అమలు చేయడం అన్యాయం అంటున్నారు. దీర్ఘకాలం ఒకే పాఠశాలలో పని చేస్తున్న వారిని బదిలీ చేయాలి. కాని ఎన్‌సీసీ టీచర్లకు ఈ నిబంధన వర్తించే అవకాశం లేదు. ఎన్‌సీసీ ఉపాధ్యాయులు అదే యూనిట్ ప్రాంతాలకే బదిలీలు కోరుకోవాలి. ఆ ప్రాంతాలు లేకపోతే ఆ టీచర్లకు దీర్ఘలిక సర్వీసు ఉన్న అదే పాఠశాలలో కొనసాగిస్తారని ముసాయిదాలో పేర్కొన్నారు. దీంతో సాధారణ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. హెచ్ఆర్ఏ ఆధారంగా పాఠశాలలను నాలుగు విభాగాలుగా విభజించారు. హెచ్ఆర్ఏ 16శాతం ఉంటే కేటగిరి 1, 12 శాతం ఉంటే కేటగిరి -2, 10 శాతం ఉంటే కేటగిరి -3 గా పేర్కొన్నారు. 10 శాతం హెచ్ఆర్ఏ తో పాటు రోడ్డు సౌకర్యం లేని ప్రాంతాల్లో స్కూళ్లను కేటగిరి -4 చూపారు. వీరికి వరుసగా ఏటా పాఠశాల సర్వీసుకు 1,2,3,5 పాయింట్లు చొప్పున బదిలీ సీనియార్టి కలుపుతారు. పదోన్నతలు మొదట ఉపాధ్యాయులు కేటగిరి-3, 4లో ఖాళీలను ఎంచుకోవాలి. వాటిలో ఖాళీలు లేకుంటేనే కేటగిరి-1,2 ప్రాంతాలకు అవకాశం కల్పించేలా నిబంధన విధించారు. దీని వల్ల సీనియర్లకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు 80శాతం వైకల్యం ఉన్న వారు సంఖ్యతో నిమిత్తం లేకుండా అందరికి ప్రాధాన్యత కేటగిరిలో అవకాశం కల్పించారు. ప్రస్తుతం ముసాయిదా ప్రకారం ఎస్‌జీజీలు 40శాతం, స్కూల్ అసిస్టెంట్ 50శాతం మందికే ప్రాధాన్యత కేటగిరిలో అవకాశం ఇస్తారు. మిగిలిన వారు నష్టపోయే అవకాశం ఉంది. ఇప్పటి దాకా ఒంటరి మహిళలు, విడాకులు తీసుకున్న స్త్రీలకు ప్రాధాన్యత కేటగిరిలో వచ్చి మొదటి ప్రాధాన్యం ఇచ్చే వారు. ఇప్పుడు వారికి స్పెషల్ పాయింట్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అవి ఎన్ని పాయింట్లు అనేది స్పష్టత లేదు. ఇప్పుడు 40 ఏళ్లు దాటిన వారికి పాయింట్లు కల్పిస్తున్న పేర్కొనడం ఉపాధ్యాయుల్లో నిరాశకు గురి చేస్తుంది. ముసాయిదాల్లో ఏడాదికి ఒకే సారి బదిలీలు ఉంటాయని పేర్కొన్నారు. కాని అభ్యర్ధన పరస్పర, అంతర్‌జిల్లా, అంతర్ రాష్ట్ర బదిలీలను పరిగణలోకి తీసకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పేర్కొనడం ద్వారా ప్రభుత్వం ఎప్పుడు కావాలంటే అప్పుడు బదిలీ చేస్తామని చెప్పినట్లు సమాచారం.

# శ్రీపాదరావు అజాతశత్రువు, భవిష్యత్ తరాలకు ఆదర్శం

## 88వ జయంతి సభలో ప్రముఖుల ప్రశంసలు

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 2, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ శ్రీపాదరావు అజాత శత్రువుగా గుర్తింపు తెచ్చుకున్నారని రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ చెప్పారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆయన ఒకరోల్ మోడల్‌గా నిలిచారని, సర్పంచ్ స్థాయి నుంచి స్పీకర్ స్థాయి వరకు ఎదగడమంటే ఆయన నిస్వార్థ రాజకీయాలకు అర్థమన్నారు. తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శ్రీపాదరావు 88వ జయంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీపాదరావు ప్రజలతో మమైకమైన వ్యక్తి అని కొనియాడారు. శ్రీధర్‌బాబు నేడు సభ వ్యవహారాల మంత్రిగా కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శ్రీపాదరావు గురించి మాట్లాడమంటే కాంగ్రెస్ పార్టీ, గాంధేయవాదం గురించి మాట్లాడటమేనని చెప్పారు. శ్రీపాదరావు, వెంకటస్వామి నాడు విలువలు కాపాడుతూ మాకు మార్గదర్శకులుగా ఉన్నారని ఆయన తెలిపారు. అనాడు స్పీకర్‌గా ఉంటూ అందరిని కంట్రోల్ చేస్తూ తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. రాష్ట్ర ఐటి, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లా డుతూ పార్టీలకు అతీతంగా పనిచేసి స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని కొనియాడారు. 26 ఏళ్ళ క్రితం తన తండ్రిగారిని కోల్పోవడం జరిగిందని, ఇప్పటికి ఆయన ప్రజల గుండెల్లో చిరంజీవిగానే ఉన్నారని, తన పనితీరుతో పార్టీలకు అతీతంగా అభిమానులను సంపాదిం చుకున్నారని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమ జిల్లా రాజకీయాల్లో శ్రీపాదరావు తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. వారి అశయాలను స్ఫూర్తిగా తీసుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటి ఛైర్మన్ బండా ప్రకాష్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎంఎల్‌ఎలు మల్‌రెడ్డి రంగారెడ్డి, మనోహర్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, పాల్వాయి హరీష్‌బాబు, రాజ్‌ఠాకూర్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీపాదరావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

# నవీకరణ, పరిశోధన జాతీయ ప్రగతికి దృక్పథం

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**సంగారెడ్డి బ్యూరో మార్చి 2, ప్రభాతవార్త:** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆదివారం ఐఐటీ హైద రాబాద్‌ను సందర్శించి, విద్యార్థులతో ఆసక్తికర మైన పరస్పర సంభాషణ జరిపి, వారిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భనలో భాగంగా, జగదీప్ ధన్‌ఖడ్, ఆయన సతీమణి డాక్టర్ సుదేశ్ ధన్‌ఖడ్ 'ఒక చెట్టు - తల్లికి అంకితం' (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమంలో భాగంగా ఒక మొక్కను నాటారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి అతిథులకు సాదరంగా స్వాగతం పలికారు. ఛైర్మన్ డాక్టర్ బీవీఆర్ మోహ న్‌రెడ్డి ఐఐటీ హైదరాబాద్‌కు సంబం ధించిన ముఖ్యమైన విజయాలను వివరించారు ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ మాట్లాడుతూ పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణలపై కార్పొరేట్ పెట్టుబడి అవసరాన్ని ప్రాముఖ్యతగా పేర్కొ న్నారు. భారత కంపెనీలు గ్లోబల్ లీడర్లతో పోటీ పడాలని, సాంకేతికత, ఆవిష్కరణల పురోగతి దేశ భవిష్యత్తును తీర్చిదిద్ద డానికి కీలకమని అన్నారు. ఐఐటీ హైదరాబాద్‌ను ఆలోచన, ఆవిష్కరణ, సాధనలో అగ్రగామిగా నిలిచినందుకు ప్రశంసించారు. ఈ సంస్థ సాంకేతిక పురో గతికి చేసిన గొప్ప కృషిని, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో ఉపయోగ పడుతుందని అన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ ఐఐటీ హైదరాబాద్ 300 మంది ప్రతిభాశాలి అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. మౌలిక సదు పాయాలు అవసరమైన ప్పటికీ, విద్యాసంస్థ విజయాన్ని నిర్ణయించేది అధ్యాపకుల దృక్పథం, కృషి, అంకిత భావమేనని అన్నారు. ఉపరాష్ట్రపతిని గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, ఐఐటీ హైద రాబాద్ బోర్డ్‌ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు రఘునందన్‌రావు స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో శాసనసభ్యులు చింత ప్రభాకర్ (సంగారెడ్డి), సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ రాజ్యసభ మాజీ సభ్యుడు విజయ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

# సెబీ మాజీ ఛైర్మన్, మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్

**ముంబయి, మార్చి 2:** స్టాక్ మార్కెట్ అవకతవకలు, రెగ్యులేటరీ ఉల్లంఘనలకు సంబంధించిన ఆరోపణలపై సెబీ మాజీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్‌తోపాటు మరో ఐదుగురు అధికారులపై ఎఫ్ఐఆర్‌నమోదుచేయాలని అవినీతినిరోధక విబాగానికి ముంబయి ప్రత్యేకకోర్టు ఆదివారం ఆదేశించింది. దర్యాప్తును తాము పర్యవేక్షిస్తామని, 30 రోజుల్లోగా స్థాయా నివేదికను అందచేయాలనికోర్టు ఆదేశించింది. మాధవిబుచ్‌పెద్ద ఎత్తున ఆర్థిక అవకతవకలు, రెగ్యులేటరీ ఉల్లంగనలు, అవినీతికి పాల్పడ్డారని దీనిపై విచారణకు ఆదేశించాలని థాణెకు చెందిన జర్నలిస్టు సవన్ శ్రీవాస్తవ దాఖలుచేసిన పిటిషన్‌పై ప్రత్యేక న్యాయమూర్తి ఎస్ఇ బంగార్ ఈ ఉత్తర్వులు జారీచేసారు.

# తెలంగాణలో వ్యవసాయ యోగ్యం కాని 2.50 లక్షల ఎకరాలు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యం కాని ఈ భూములు అటు ఇటుగా రెండున్నర లక్షల ఎకరాలని వ్యవసాయ శాఖ అధికారులు లెక్క తేల్చారు. దంతో ఈ భూములు రైతు భరోసాకు అర్హత లేకుండా పోయింది. క్షేత్రస్థాయిలో వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా జరిపిన సర్వేలో 2.10 లక్షల ఎకరాలు సాగు యోగ్యం కానివిగా గుర్తించగా, 21 నుంచి 24వ తేదీవరకు సాగిన గ్రామ సభల్లో వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదుల అనంతరం వాటి విస్తీర్ణం 2.50 లక్షల ఎకరాలకు పెరిగింది. హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి, భువనగిరి, మల్కాజిగిరి జిల్లాల్లో రియల్ వెంచర్లుగా, ఇతర అవసరాలకు వినియోగిస్తున్న భూములపై ఫిర్యాదులు వచ్చిన సంగతి తెలిసిందే. కాగా పలు జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో తొలుత వ్యవసాయ యోగ్యం కాని భూములుగా గుర్తించిన వాటిని తర్వాత సాగుకు పనికొచ్చేవిగా మార్చారు. మరోపక్క కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలకు కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం ఆఖరు వరకు భూములు కొనుగోలు చేసి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులందరికీ రైతు భరోసా కింద ఎకరానికి రూ. 6వేలు అందించేందుకు నిర్ణయించింది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 03 మార్చి 2025



## అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి, మార్చ్ 0 2, ప్రభాతవార్త:

విశాఖ నగరం లో గల కైలాసగిరి వద్ద ఉన్న అన్నపూర్ణాదేవి అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ దంపతులు దర్శించుకుని విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలు అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

# నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

విశాఖపట్నం, మార్చి 2 ప్రభాతవార్త



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శ్రీకాకుళం %-% విజయనగరం - విశాఖపట్నం ఉపాద్యాయుల నియోజకవర్గము నకు ఎన్నికల కమిషన్ వారి షెడ్యూల్ ప్రకారం ఈనెల 27 న నిర్వహించ బడిన ఎన్నికల కు సంబందించి ఆంధ్ర యూనివర్సిటీ నందు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం లో సోమవారం ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరపబడును అని ఎం . ఎన్ . హరేంధిర ప్రసాద్ రిటర్నింగ్ అధికారి శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్నం ఉపాద్యాయుల నియోజకవర్గము , కలెక్టర్ తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కారణం గా సోమవారం నాడు ఆంధ్ర యూనివర్సిటీ పరిసర ప్రాంతం లలో భారతీయ నాగరిక సురక్ష సంహిత ప్రకారం సెక్షన్ 163 ఉదయం 6 గంటల నుండి అమలు లో ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతం లలో 4 గురు అంతకన్నా ఎక్కువ మంది గుంపుగా తిరుగుట కానీ కర్రలు, ఇటిక మొదలైన వాటిని పట్టుకొని తిరుగుట కానీ నిషేదించ బడినడనవని పేర్కొన్నారు. మద్యం అమ్ముట కొనుట కూడా నిషేదించ బడినడని తెలిపారు. నిషేదం కౌంటింగ్ ప్రక్రియ ముగుయు నంత వరకు అమలులో వుండునని తెలియజేశారు. గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీ లు, సభలు నిర్వహించుట కూడా అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆంధ్ర యూనివర్సిటీ నందు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ (ఈ ఈ ఈ) విభాగం నందు పోలీస్ వారిచే మూడు అంచల భద్రత వలయం ద్వారా భద్రతా ఏర్పాట్లు నిర్వహించు చుననందున కౌంటింగ్ ఏజెంట్ లు ఉదయం 6.30 గంటల కే కౌంటింగ్ కేంద్రం కు వారికి జారీ చేయ బడిన గుర్తింపు కార్డ్ లు తో హజరి వారికి కేటాయించ బడిన స్థానం లలో కూర్చున వలసినదిగా కోరారు.



## రుషికొండ బీచ్‌కు
# బ్లూ ఫ్లాగ్ గుర్తింపు రద్దు

**2020లో రుషికొండ బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు**
**బీచ్ నిర్వహణ అధ్వానంగా మారడంతో ఎఫ్ఈఈకి కొందరు ఫిర్యాదు**
**గుర్తింపు రద్దు కావడంతో జెండాలను కిందికి దించేసిన అధికారులు**

విశాఖపట్నం, మార్చి 2 ప్రభాతవార్త:

రుషికొండ బీచ్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్లూఫ్లాగ్ గుర్తింపును కోల్పోయింది. రుషికొండ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫాగ్ బీచ్‌గా ధ్రువీకరిస్తూ 2020లో డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ సర్టిఫికెట్ అందించింది. అయితే, కొంతకాలంగా ఇక్కడి బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వ్యర్థాలు పేరుకుపోవడం, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునే గదులు అధ్వానంగా తయారుకావడం, నడక మార్గాలు దెబ్బతిన్న విషయాన్ని గుర్తించిన కొందరు ఫొటోలతో ఎఫ్ఈఈ సంస్థకు గత నెల 13న ఫిర్యాదు చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన సంస్థ రుషికొండ బీచ్‌కు బ్లూ ఫాగ్ గుర్తింపును రద్దు చేసింది. దీంతో పర్యాటక శాఖ అధికారులు నిన్న తీరంలోని జెండాలను కిందికి దించేశారు. కాగా, ఏడాది క్రితం వరకు బీచ్‌ను నిర్వహణను చూసుకున్న సంస్థ నిర్వహణ ఒప్పందం ముగియడంతో తప్పుకుంది.

## ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో
# ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

అనకాపల్లి, మార్చి 2, ప్రభాత వార్త :



ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ అన్నారు. ఆదివారం మునగపాక గ్రామం, మెయిన్ రోడ్డులో వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారిన ఈరోజుల్లో ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని అన్నారు. అనంతరం స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం బ్లడ్ బ్యాంక్ సెంటర్ ప్రారంభించిన చింతకాయల రాజేష్






నర్సీపట్నం , మార్చి 2 ప్రభాతవార్త

నర్సీపట్నం బ్లడ్ సెంటర్‌ను ఆదివారం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ బాబు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. నర్సీపట్నం కృష్ణా బజార్ సమీపంలో ఎన్.బి.సి నర్సీపట్నం బ్లడ్ సెంటర్ ప్రెసిడెంట్ దాసరి శివగుప్త ఏర్పాటు చేసిన ఈ బ్లడ్ సెంటర్ స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రారంభించారని శివ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా బ్లడ్ సెంటర్ నిర్వాహకులు మాట్లాడుతూ, నర్సీపట్నం ,పరిసర ప్రాంతాల ప్రజలకు, ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అత్యవసర రక్త సరఫరా అందించాలనే లక్ష్యంతో ఈ సెంటర్‌ను స్థాపించామని పేర్కొన్నారు. గతంలో రక్త అవసరం ఉన్న వారు తుని, అనకాపల్లి, విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు నర్సీపట్నంలోనే సులభంగా బ్లడ్,ప్లాస్మా, ఎస్ డి పి- సింగిల్ డోనర్ ప్లేట్లెట్ స్ లభించేలా ఈ సెంటర్ ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ప్రముఖ వైద్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు పాల్గొన్నారు.

## సభా స్థలంలో
# 'బోడపాటి'



(నక్కపల్లి, ప్రభాతవార్త)

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రంగా మార్చి 14న జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసే సభా వేదిక పనులు విషయమై పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ నాయకత్వంలో ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్తు సభా వేదిక పనుల్లో నిమగ్నమయ్యారు. సభ విజయవంతం పై నిర్వహించిన సమావేశంలో తనకు సూచించిన పనులను ఆ ప్రాంతంలో నుండి ముందుకు నడిపిస్తున్నారు రాష్ట్ర మంత్రి మనోహర్ సూచన మేరకు పూర్తిస్థాయిలో సభ విజయవంతం పై బోడపాటి దృష్టిపెట్టారు. ఎప్పటికప్పుడు పార్టీ అధినాయకులతో మాట్లాడి ముందడుగు వేస్తున్నారు. ఈ మేరకు బోడపాటి శివ దత్తు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ ఆవిర్భావ దినోత్సవం ఉంటుందని ప్రతి జనసేన కార్యకర్త జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పవన్ కళ్యాణ్ కోసం ఏదైనా చేయడానికి సిద్ధమేనని అది ఎంత శ్రమైనా భరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.





# హైస్కూల్‌కి కుర్చీలు వితరణ

**విశాఖపట్నం,మార్చి02, ప్రభాతవార్త:**

గాజువాక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,టిడిపి నాయకులు చట్టి గోపి తదితరులు కలసి 50 కుర్చీలను స్కూల్ హెడ్ మాస్టర్ విజయప్రశాంతికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ తల్లి తండ్రులు తరువాత గురువులు దైవ సమానులు అని అన్నారు. తాము 1990-91 లో ఇదే పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్నామని అన్నారు. తమతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో దువ్వాడ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ నర్సింగ్,డిజిటల్ ఎక్స్ ప్రెస్ యజమాని బాలాకుమార్,కృష్ణారెడ్డి,చట్టి గోపి,నూకరాజు,కృష్ణ,రామకృష్ణ, రామారావు, షకీలా, కృష్ణకుమారి, శైలజ, రజియా బేగం, పల్ల వరలక్ష్మి, లక్ష్మి, జయ,ఉదయ భాస్కర్, సుధీర్ కుమార్, మారుతి శంకర్, మల్లేశ్వరరావు, అనిల్ కుమార్, ఆనందమౌళి, ఉపాధ్యాయులు సిహెచ్. కృష్ణ శాస్త్రి, సిహెచ్. బుజ్జి, ఎన్ సుహాసన్, టి అప్పారావు, సిహెచ్ శ్రీదేవి, జే దేముళ్ళు, ఎం రామారావు, జి అప్పల్రాజు (స్టాప్ సెక్రెటరీ), పి భీమారావు, ఎం వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## టిడ్ కో ఇండ్ల లబ్దిదారుల సమస్యలు

# తక్షణమే పరిష్కరించాలి



**విశాఖపట్నం,మార్చి02, ప్రభాతవార్త:**

పెద గంట్యాడ భానోజీతోటలో గల టిడ్ కో హౌసింగ్ లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని గాజువాక జోన్ సిపిఐ డిమాండ్ చేసింది. ఆదివారం బా నో జి తోట, పెద గంట్యాడ టిడ్ కో గృహ లబ్ధిదారుల తో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశంలో లబ్ధిదారుల తరపున గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టిడ్ కో హౌసింగ్ లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని,లబ్ధి దారుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిపిఐ ఆధ్వర్యం లో రెండు నెలలుగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని,జి వి ఎంసి , టాటా ప్రాజెక్టు, టిడ్ కో అధికారులను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. త్రాగు నీరు ,విద్యుత్ , డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగు పరిచేందుకు అధికార యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వం లబ్ధి దారులకు కనీస సౌకర్యాలు కల్పించక పోగా, బ్యాంకులు మాత్రం ఈ ఎం ఐ లు కట్టాలని , ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. తక్షణమే లబ్దిదారుల సమస్యలు పరిష్కారం కానట్లయితే సిపిఐ పార్టీ ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశాలలో సిపిఐ నాయకులు జి. ఆనంద్ ,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె. వన జా క్షి , టిడ్ కో గృహ లబ్ధి దారుల తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగ

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం




**విశాఖపట్నం,మార్చి02, ప్రభాతవార్త:**

సీతమ్మధార గురువాయురప్పన్ శ్రీకృష్ణ మందిరం వద్దగల ఫంక్షన్ హాల్లో శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ సారధ్యంలో లోక కళ్యాణార్థం శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది . మంగళ ధ్వని వేదమంత్రములతో శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో శ్రీమాన్ పాణంగిపల్లి రంగనాథ చార్య స్వామి వారి బృందం సాంప్రదాయ రీతిలో నేత్రపర్వంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు . శృతిలయ వ్యవస్థాపక అధ్యక్షులు వి ప్రభాకర్ శారదా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . కళ్యాణోత్సవానికి ముందు తిరువీధి మహోత్సవం ( పల్లకి సేవ ) ఘనంగా జరిగింది కళ్యాణ వేదిక వద్ద నుండి మేళ తాళాలు , మంగళ వాయిద్యాలు , కోలాటములు , సంకీర్తనలు , గోవింద నామస్మరణతో ప్రారంభమైన ఈ తిరువీధి మహోత్సవం స్థానిక పురవీధుల మీదుగా సీతమ్మధార త్రిమూర్తిక వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకొని తిరిగి కళ్యాణ వేదిక వద్ద ముగిసింది . శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవానికి వ్యాఖ్యాతగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వ్యవహరించి కళ్యాణంలో గల మధుర ఘట్టాలను చక్కగా వివరించారు . శ్రీయపతి కళ్యాణానికి అనుగుణంగా శృతిలయ బృందం వారు కళ్యాణ సంకీర్తనలను మరియు అన్నమాచార్య సంకీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు . విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు . కళ్యాణంలో పాల్గొన్న దంపతులను అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా శృతిలయ వి ప్రభాకర్ స్వామివారి మూర్తిని , శేష వస్త్రాలను , ప్రసాదాలను అందజేశారు . కళ్యాణంలో పాల్గొన్న వారందరికీ తీర్థ ప్రసాదములు అందజేయడమైనది . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవ కమిటీ సభ్యులు కే ఏ రాజు , వి ప్రభాకర్ , ఎంఎస్ మాధవ్ , సిహెచ్వి సత్యనారాయణ , కొణతాల రాజు , ఎం వి రాజశేఖర్ నగరానికి చెందిన పలువురు ప్రముఖులు , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . గోవింద నామస్మరణతో కళ్యాణ వేదిక ప్రాంగణం మారుమ్రోగింది .

# విలువలతో కూడిన విద్యనందించాలి






**ఆనందపురం మార్చి2, ప్రభాతవార్త**

బాల బాలికలకు చిన్నతనం నుండే విలువలతో కూడిన విద్యను అందించాలని ది సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం మండలంలోని బిపి కల్లాలు రోడ్డులో గల ది ఐ స్కూల్ రెండవ వార్షికోత్సవాన్ని శ్రీముద్రా స్కూల్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పాఠశాల డైరెక్టర్ కాకర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలను లాభాపేక్షే ధ్యేయంగా కాకుండా పిల్లలకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని పాఠశాలను స్థాపించామన్నారు. ఈ సందర్భంగా కేజీ-2 విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుప్ప లహరి, ఐటిబిపి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ వై.ఎన్ పతి, సీనియర్ నాయకులు కాకర వెంకటరమణ, శ్రీ భవాని ఇన్ఫ్రా మేనేజ్మెంట్ డైరెక్టర్ అక్కిరెడ్డి గణేష్ రాజు, స్టూడెంట్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు బసవ కృష్ణమూర్తి, వెంపాడ వెల్ఫేర్ ట్రస్ట్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, డబ్బీరు విజయ్ కుమార్, శ్రీ ముద్ర స్కూల్ డైరెక్టర్ పల్లి వీరస్వామి పాల్గొన్నారు.



# జలజీవన్ మిషన్ పనులు పరిశీలన

**ఆనందపురం మార్చి2, ప్రభాతవార్త:**

ఆనందపురం మండలంలోని గొట్టిపల్లిలో నిర్వహిస్తున్న జలజీవన్ మిషన్ పనులను బిజెపి నాయకులు ఆదివారం పరిశీలించారు. ఇంటింటికీ కులాయిలు ఏర్పాటు చేయడానికి చేపట్టిన పనులను విశాఖ జిల్లా బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, నాయకులు డి.పి.జే.ఎస్.వి.రత్నం తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వారికి కుటుంబాలకు కుళాయిలు ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించడంమే జలజీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారపు కృష్ణ, బోరపు అప్పలరాజు పాల్గొన్నారు.

## గోస్తనీ విద్యాపీఠ్ మందిరంలో ఘనంగా ఫెయిర్ వెల్ డే వేడుకలు.



**పద్మనాభం, మార్చి 2 ,ప్రభాతవార్త :**



పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తనీ విద్యాపీఠ్ మందిరంలో శనివారం రాత్రి ఫెయిర్ వెల్ డే వేడుకలను విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఆట,పాటలు, పలు జానపద, సినిమా పాటలతో విద్యార్థులు ఈ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. భక్తిగీతాలకు నృత్యాల చేసిన విద్యార్థులను తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన పద్మనాభం మండల సి.ఐ. సి.హెచ్. శ్రీధర్ మాట్లాడారు. పిల్లల ఉన్నత చదువులకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని అన్నారు. అలాగే పిల్లలు ఇంటిలో చదివినపుడు టీ.వి.సీరియలను, సెల్ ఫోన్లును నిలిపిదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమంకి భారీ బడ్జెట్ కేటాయించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

### రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ చిన్న రెహమాన్

**విశాఖపట్నం, మార్చి 2. ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 2025 అల్పసంఖ్యాక వర్గాల ( మైనారిటీస్ ) బడ్జెట్ కొరకు 5434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ఐటీ శాఖ విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ కి, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీశాఖ మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరూక్ కి, రాష్ట్ర మైనారిటీ శాఖ సలహాదారులు ఎంఏ షరీఫ్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ కి రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ చిన్న రహమాన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ ఇది జనరంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని అన్నారు. అలాగే మైనారిటీస్ అభివృద్ధి ఎన్నడు తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. టిడిపి నే షాదీ ఖానా, కబారస్థాన్ లు, నిధులు కేటాయించి అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర చరిత్రలో 5434 కోట్లు బడ్జెట్ కేటాయించడమే దానికి నిదర్శనం అని తెలిపారు.

# బైక్ రేసర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విశాఖపట్నం, మార్చి 3 ప్రభాతవార్త**





రోడ్డుపై అది వేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ తోటి వాహనదారులను ఆందోళన గురి చేస్తున్న వారిని బైక్ రేసింగ్ లు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఈస్ట్ ఏసిపి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 38 బైక్లను అదుపులోకి తీసుకున్నామని వీరిపై పలు సెక్షన్లో కేసులు నమోదు చేశామని చెప్పారు. సోమవారం కోర్టులో ప్రవేశపెడతావని ఆయన తెలిపారు. రోడ్డుపై సైలెన్సర్లు మార్చి తో పాటు వేగంగా వాహనాలు నడుపుతూ తోటి వాహందారులను ఇబ్బందులకు గురి చేస్తున్న వీరిని తమ పోలీసులు చాక్షకంగా పట్టుకున్నారని చెప్పారు. 38 మంది రాసారులను వారి యొక్క మోటార్ సైకిల్ ను పట్టుకొని సీజ్ చేసామన్నారు.

## పద్మనాభం గ్రామంలో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరం.



**పద్మనాభం, మార్చి 2 ,ప్రభాతవార్త :**

పద్మనాభం గ్రామంలో భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మండల టీడీపీ ఆధ్వర్యంలో శనివారం విశాఖ ఒమేగా ఆసుపత్రి యాజమాన్య ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పి.వి.కె.కిషోర్, పి.సింధు,డి.వంశీ సుమారు సుమారు 70 మందికి ఉచితంగా వైద్య చికిత్సలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. అలాగే వీరిలో ఐదుగురికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసారు.అనంతరం క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, నాయకులు దామోదరరావు , ఎర్రినాయుడు,పైడిరాజు , లీలావతి, కాళ్ల సత్యనారాయణ, సుమంత్, నాగు,ప్రసాదు,సన్యాసిరావు, సంగు శ్రీను, రొబ్బ సూర్యనారాయణ, పైల శ్రీను పాల్గొన్నారు.

## జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**ఆనందపురం మార్చి2, ప్రభాతవార్త:**

ఆనందపురంలో ఉన్న జై జవాన్ ఫౌండేషన్ సేవా సంస్థ 3 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పేదలకు అన్నదానం చేశారు. మండలంలోని వేములవలస కూడలిలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు సుమారు అయిదు వందల మంది అభాగ్యులు, నిరాశ్ర యులు, నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జై జవాన్ ఫౌండేషన్ కోశాధికారి కుప్ప రామలక్ష్మి మాట్లాడుతూ జై జవాన్ పౌండేషన్ స్థాపించిన తర్వాత ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వాళ్ళకి రక్తం అందిస్తూ ఎంతో మందికి తోడ్పాటును అందిస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ పేషెంట్లకు, కిడ్నీ బాధితులకు దాతల సాయంతో ధన సహాయం, ఉత్తమ ఫలితాలు సాధించిన పదో తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, సెక్రెటరీ ముడసల కార్తీక్, ట్రెజరర్ కుప్ప రామలక్ష్మి, జనరల్ సెక్రెటరీ ఇమంది శ్రీనివాసరావు పాల్గొన్నారు

# బీసీలకు పెద్దపీట



**' విశాఖ ప్రభాత వార్త..**

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లో బీసీలకు పెద్దపీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబు నాయుడు గారికి ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి రాష్ట్రంలో బీసీలందరి తరపున ధన్యవాదాలు కృతజ్ఞత అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

**బీసీ సంక్షేమానికి రూ.47,500 కోట్ల**

కేటాయింపు హర్షణీయం'. కూటమి ప్రభుత్వం బడ్జెట్లో బీసీల సంక్షేమానికి భారీగా నిధులు రూ.47,500 కోట్లు కేటాయించడం హర్షణీయమని అల్ ఇండియా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జనసేన నాయకులు కోసూరి శ్రీనివాస రావు అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వెనకబడిన తరగతులకు బీసీ రిజర్వేషన్ లో గాని బీసీ పదవుల్లో గాని వెన్నెముకలా నిలిచిందని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు బీసీలు సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది

# ఏపీ శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అక్కుమహంతి నాగేశ్వరరావు

**విశాఖపట్నం, మార్చి 02,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అక్కుమహంతి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. విశాఖపట్నం డాబా గార్డెన్స్ పరిధి ప్రేమ సమాజం మీటింగ్ హాలులో ఆదివారం ఎన్నికల అధికారి పి. రామచంద్రరావు ఎన్నికల కమిటీ మెంబర్ ఎన్ .వి.ఎస్ శర్మ నాగుమంత్రి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షులను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న శిష్టకరణాలు జిల్లాల వారీగా ఓటు హక్కును వినిగించుకున్నారు. అధ్యక్షులు అక్కుమహంతి నాగేశ్వర రావు(రాజా) ప్రధాన కార్యదర్శి ఎం.గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు బలివాడ సత్యారావు కోశాధికారి బి రాధా కుమారి ఎన్నిక ద్వారా ఎన్నిక కాగా మిగిలిన ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల నిర్వహణలో అత్యధిక మెజారిటీ అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా),గౌరీ శంకర్ లకు దక్కింది. ఎన్నిక అనంతరం ధ్రువీకరణ పత్రం అందించి నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధ్యక్ష , కార్యవర్గ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నవ్వుల్లో ముంచెత్తిన హాస్యావధానం

**జగదాంబ మార్చి 2 ప్రభాతవార్త**



ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ, హైదరాబాద్ )ప్రతి నెల నిర్వహించే "వినోదాల విందు లో భాగంగా 'స్థానిక ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఆదివారం "సరదాగా నవ్వుకుందాం రండి" అనే హాస్యావదానం, పేరడి అవధానం ప్రదర్శన నిర్వహించారు. ఇందులో జయంతి లక్ష్మీనరసింహం హాస్యావధాని. కే ఎల్ కామేశ్వరరావు, అప్రతుతం. ఎం వి సుబ్రహ్మణ్యం, సమన్వయం. నందూరి రామకృష్ణ, చిత్రాంస్యం. డా.రజని, దత్తపది. అశువు, రవి కుమార్, వర్ణన, జబర్దస్త్ ప్రకాష్, సామాజిక అంశం డేవిడ్ రాజు, సినిమా అంశం గణేష్, విచిత్ర అంశం సామవేదం వెంకట రాజేశ్వరి, సమస్య అంశాలతో ప్రశ్నలు సందిచగా అవధాని హాస్యం జోడించి సమాధానాలు ప్రేక్షకులును నవ్వులో ముంచేసారు. ముఖ్య అతిధులు డా.సంపత్ కుమార్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ అండ్ ఫౌండర్ తిలక్ పట్నాయక్, టాక్స్ కన్సల్టెంట్ సన్ మూర్తి, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ మాల్యాద్రి,రిటైర్డ్ జనరల్ మేనేజర్ స్టీల్ ప్లాంట్ డా.పురుషోత్తం, ఎలక్ట్రికల్ హెూమియో జి. శివ ప్రసాద్, ఆస్ట్రాలిజర్ చేతుల మీదుగా మెమెంటోలుతో అవధాని అప్రస్తూతం, సమన్వయ కర్తని, పృచ్ఛాకులును సత్కరించారు. ఈ కార్యక్రమ నిర్వహణ ఎం వి సుబ్రహ్మణ్యం.



## శ్రీ నూకాంబిక అమ్మవారి మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



**ఎలమంచిలి ,మార్చ్ 02, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డు తెరువుపల్లి గ్రామంలో శ్రీ నూకాంబిక అమ్మవారి మహోత్సవ(విగ్రహ ప్రతిష్ట) ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ నెల 9వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, రాందాసు, కమిటీ సభ్యులు జయరాం ,కొండలరావు, రమణ పాల్గొన్నారు

## మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లపై ప్రత్యేక డ్రైవ్....



**ఎలమంచిలి ,మార్చ్ 02, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ పై నిషేధాన్ని మార్చి ఒకటి నుంచి అమల్లోకి తీసుకువచ్చి నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని మాంసం దుకాణాలు, కూరగాయల షాపులు, హొటల్స్ వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 15 కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నట్లు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు తెలియజేశారు. నేటి నుండి ప్లాస్టిక్ కవర్లు ఏ షాపు వద్ద ఉన్న వారికి అపరాధ రుసుము వసూలు చేస్తామని తెలియజేశారు.

## అన్నవరం నుంచి సింహాచలంకి బస్సు నడపాలి: భక్తులు వినతి



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

పుణ్యక్షేత్రమైన కాకినాడ జిల్లా అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయం నుంచి అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉత్తరాంధ్ర కలియుగ దైవం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా వరాహ నరసింహస్వామి సింహాచలం దేవస్థానానికి ప్రతిరోజు బస్సులు నడపాలని అందుకు ఆర్టీసీ అధికారులు ముందుకు రావాలని నక్కపల్లి పట్టణానికి చెందిన పలువురు కోరారు. ఆదివారం పట్నానికి చెందిన ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు, కొల్లాటి నానాజీ, ముద్ద శ్రీనివాసరావు లు సైక్యంగా స్థానిక విలేకరులతో మాట్లాడారు గతంలో అన్నవరం దేవస్థానం నుంచి ఉదయం అక్కడ కళ్యాణాలు ముగించుకున్నానంతరం సింహాచలం దేవస్థానానికి నక్కపల్లి మీదుగా బస్సులు ఉండవని ఆ విధంగా ఎంతోమంది భక్తులు ఆనందపడే వారిని అటువంటిది ఆ బస్సులు లేకపోవడం వలన పుణ్యక్షేత్రాలు దర్శించాలనుకునేవారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నవరం దర్శనం చేసుకున్నా అనంతరం మధ్యలో ఉన్న ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని సింహాచలం దేవస్థానానికి వెళ్లాలంటే ఒక్క బస్సులోని మాత్రమే చేరుకోగలరు తప్ప రైల్లో ప్రయాణం చేస్తే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని దీని దృష్టిలో ఉంచుకొని భక్తుల కోరిక మేరకు అన్నవరం దేవస్థానం నుంచి ప్రత్యేక బస్సులు ఉపమాక మీదిగా నడిపితే ఎంతో బాగుంటుందని దీనిపై ఆలోచించాలని కోరారు. తక్షణమే ఆయా ప్రజా ప్రతినిధులు ఆలోచించి బస్సులు నడిపేందుకు సహకరించాలని అన్నారు. అన్నవరం కొండపై నుంచి నేరుగా బస్సులు నడిపితే భక్తులు చాలా సంతోషిస్తారని నిత్యము రైళ్లు ఉండవని ఇది కూడా గమనించాలని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు ఆలోచించి భక్తులకు సహకరిస్తే అటు పుణ్యక్షేత్రాలు దర్శించడానికి అవకాశాలుంటాయి ఆలయాలకు ఆదాయం పెరిగే అవకాశాలు ఉంటాయని దీని దృష్టిలో పెట్టుకొని బస్సులు నడపాలని కోరారు.

## కరాటే సెమినార్ & బెల్ట్ గ్రేడింగ్





**ఎలమంచిలి, మార్చ్ 02, ప్రభాతవార్త :**

ఫోటో కాన్ ఇండియా కరాటే డో అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ సెన్సాయి పి. నరసింహారావు పరిరక్షణలో చీఫ్. ఇన్స్టక్టర్ జి. శివరామకృష్ణ ఆధ్వర్యంలో పీఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ యలమంచిలి బ్రాంచ్ స్థానిక సీనియర్ కరాటే మాస్టర్ నక్కా వెంకట్రామన్ రంగా ఆధ్వర్యంలో సెమినార్ %డ% బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక వాగ్దేవి జూనియర్ కాలేజ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బెల్ట్ గ్రేడింగ్ లో విజయం సాధించారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి సెన్సాయ్ ఫీ. నరసింహం రావు బెల్ట్ %డ% సర్టిఫికెట్ లు అంద చేశారు. ఈ కార్యక్రమంలో నక్కా శివ శంకర్ రావు , అడపా శేషగిరిరావు, దాడి రమేష్, పి పృధ్విరాజ్, పి. రమేష్, కె. శ్రీను, కె.వి. శాయం, స్టూడెంట్స్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్లతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం



**అనకాపల్లి, మార్చి 2, ప్రభాత వార్త :**

విద్యార్థుల ప్రతిభను గుర్తించడానికి టాలెంట్ టెస్ట్లు దోహదపడతాయని శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. ప్రముఖ పోటీ పరీక్షల శిక్షణా కేంద్రం శ్రీధర్ సీసీఇ ఆధ్వర్యంలో 'ఏపీ పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్' టాలెంట్ టెస్ట్ శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు టాలెంట్ టెస్ట్లో కూడా రాణించాలని, ఇలాంటి టెస్టులు విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తాయన్నారు. అదే విధంగా పోటీ పరీక్షలు విద్యార్థుల్లో టాలెంట్ టెస్ట్లు ప్రేరణ కలిగిస్తాయన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచడంతో పాటు ఉత్సాహాన్ని నింపేందుకు శ్రీధర్ సీసీఇ టాలెంట్ టెస్ట్ను నిర్వహించడం అభినందనీయమని కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. టాలెంట్ టెస్ట్లు నిర్వహణ వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ టెస్ట్కు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీధర్ సీసీఇ సమన్వయకర్త కె.మనోజ్, శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యవర్గ సభ్యులు విల్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జన్నకొండ వద్ద ఘనంగా మహిళా సాధికారత వారోత్సవాలు




**అనకాపల్లి, మార్చి 2, ప్రభాత వార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని "మహిళా సాధికారత వారోత్సవాలు" బొజ్జన్నకొండ వద్ద జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. బొజ్జన్నకొండ వద్ద మహిళా పోలీసు కుటుంబ సభ్యులతో విహారయాత్ర జరిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు అధికారులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచనల ప్రకారం మార్చి 1వ తేదీ నుండి జిల్లాలో "మహిళా సాధికారత వారోత్సవాలు" నిర్వహించబడుతున్నాయని, మార్చి 8వ తేదీ వరకు కొనసాగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఆదివారం అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆధ్వర్యంలో మహిళా పోలీస్ కుటుంబ సభ్యులతో బొజ్జన్నకొండ వద్ద విహారయాత్ర నిర్వహించారు. ఈ విహారయాత్రలో భాగంగా ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పని ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుందని, ఇందులో మహిళా పోలీసులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పాటలు పాడి, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, అశోక్ కుమార్, స్వామి నాయుడు, వెంకటనారాయణ మరియు ఎస్ఐలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రాములమ్మ, అలాగే పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చింత చెట్టు నుండి జారిపడి యువకుడు మృతి



**గొలుగొండ మార్చ్ 2, ప్రభాతవార్త**

ప్రమాదవశాస్తు చింత చెట్టు నుండి జారిపడి చేతకండి గ్రామంలో ఒక యువకుడు మృతి చెందాడని గొలుగొండ ఎస్ ఐ పి రామారావు తెలిపారు. పోలీసుల అందించిన వివరాలు జి. మాడుగుల మండలం గడుతురు గ్రామానికి చెందిన గెమ్మెలి శాఖర్ (29) గొలుగొండ మండలం సీత కండి గ్రామంలో ఉంటున్న తన చిన్నాన్న సోమల మధ్య రాజు ఇంటికి కూలి పని నిమిత్తం వచ్చినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం ముంగర్లపాలెం సమీపంలో చింతచెట్టు ఎక్కి చింత బొట్ల దులగొట్టే సమయంలో ప్రమాదవశాస్తు పాలుజారి చెట్టు పై నుండి పడిపోయినట్లు ఫిర్యాదులో తెలిపారు అన్నారు. తక్షణమే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి అత్యవసర వైద్యం నిమిత్తం తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు అన్నారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం పూర్తి చేసి కుటుంబ సభ్యులకి అప్పగించినట్లు ఎస్ %ఐ% తెలిపారు.

## వి.కొత్తూరు స్కూల్ ఛైర్మన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చిక్కాల



**పాయకరావుపేట రూరల్, ప్రభాతవార్త, మార్చి 2 :**

మండలంలోని వి కొత్తూరు ఎంపిపి స్కూల్ ఛైర్మన్ బావరపు శ్రీనివాసు తల్లి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జిలా వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాల రామారావు ఆదివారం బావరపు శ్రీనివాసు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ శాఖ అధ్యక్షులు తిరుమలరాజు నరసింహరాజు, మాజీ డైరెక్టర్ బగ్గు బాబ్జీ, ఎంపిటిసిలు పులగల రాంబాబు, నీలాపు మహేష్ రెడ్డి, పార్టీ బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యజ్జల సత్యనారాయణ (అన్నవరం), పార్టీ సీనియర్ నాయకులు పల్లెల వెంకట్, నీలాపు చిరంజీవి రెడ్డి, పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు బోడపాటి గోవిందు, మాజీ ఎంపిటిసి పులగల వీర భద్రరావు, బొడ్డపాటి గోవిందు, అప్పారావు, రామకృష్ణ , బుజ్జి పాల్గొన్నారు.

## విఓఏల సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



**నర్సీపట్నం,మార్చి 02,ప్రభాతవార్త:**

విఓఎల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. రూపాదేవి పిలుపునిచ్చారు. ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో విఓఎల క్లస్టర్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో విఓఎలకు కూటమి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు. కాలపరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో రద్దు చేసిన గ్రేడింగ్ విధానం పునరుద్ధరణ, మగవారిని తొలగించాలనే ఆలోచన విరమించుకోవాలన్నారు. నేటికి మూడు నెలలు వేతనాలు ప్రభుత్వం చెల్లించలేదని, ఇలా అయితే విఓఎలు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, క్లస్టర్ నాయకులు త్రినాథ్, బుజ్జి, వెంకటలక్ష్మి, రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.




## సుందరయ్య పేటలో నకిలీ ఎల్పీసీలు

**ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టిన రెవెన్యూ వర్గాలు**

**ఒకొక్క ఎల్పీసీ రెండు లక్షలు - దగా పడ్డ నిరుపేదల ఇళ్ల కూల్చివేత**

**ముఖం చాటేసిన వైసీపీ ప్రజా ప్రతినిధి**



**అనకాపల్లి, మార్చి 2, ప్రభాత వార్త :**

మండలంలోని సుందరయ్యపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని నకిలీ ఎల్పీసీలు బాగోతం ఆలస్యంగా వెలుగు చూసింది. వైసీపీ హయాంలో జరిగిన ఈ దందా పై రెవెన్యూ అధికారులు ఆలస్యంగా కళు తెరిచారు. కూటమి నాయకుల ఫిర్యాదులతో కదిలిన రెవెన్యూ వర్గాలు కట్టిన ఇళ్లను కూల్చివేశారు. నిరుపేదలని కనీసం కనికరించలేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు చెప్పిన సినీ డైలాగులు పై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో ఇళ్లు లేని వారు లక్షా 50 వేల నుంచి రెండు లక్షల రూపాయలు సమర్పించుకుని ఒక వైసీపీ ప్రజాప్రతినిధి వద్ద ఎల్పీసీలు కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టారు. ఇందులో కొన్ని ఒరిజినల్ కాగా మరికొన్ని నకిలీలుగా తెలుస్తుంది. వీటిపై ఇపుడు అధికారులు దృష్టి సారించారు. అప్పుడు స్పందించని రెవెన్యూ అధికారులు ఇప్పుడెందుకు స్పందించినట్టు ? ఆక్రమణలు గుర్తించి, నిర్మాణాలు పడగొట్టి తమ డ్యూటీ తాము చేసామని చెపుతున్న రెవెన్యూ అధికారులు అసలు నకిలీ ఎల్పీసీలు బాగోతం పై ఎందుకు దృష్టి సారించడం లేదు ? నకిలీ ఎల్పీసీలు అమ్ముకున్న మండల ప్రజా ప్రతినిధి జోలికి ఎందుకు పోవడం లేదు ? ఈ వ్యవహారంలో వైసీపీ నాయకుడికి కొమ్ము కాస్తున్న కూటమి నాయకుడు ఎవరు ? ఇటీవల ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపులో రెవెన్యూ అధికారులు చేసిన ఓవర్ యాక్షన్ పై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఆక్రమణల తొలగింపులో గ్రామ సర్పంచ్ కి సైతం తెలియచేయకుండా నిర్మాణాల కూల్చివేత లో ఆంతర్యం ఏమిటి ? ఉద్దేశ పూర్వకంగా కొందరివి మాత్రమే ఆక్రమణలు తొలగించారని బాధితులు వాపోతున్నారు. జగనన్న కాలని రహదారులు, గెడ్డలను ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తున్నా కళ్లు లేని కబోధుల్లాగ రెవెన్యూ అధికారులు ఎందుకు వ్యవహరిస్తున్నారు ? అంతేనా సర్వే నంబర్ 428లో కొండ పోరంబోకు భూమిలో ఉన్న పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి రైతు భరోసా కేంద్రం వరకు ఉన్నవన్నీ అక్రమణలే అయినప్పటికీ రెవెన్యూ అధికారులు గతంలో ఎల్పీసీలు ఎలా మంజూరు చేశారు ? నిరుపేదల నుంచి లక్షలాది రూపాయలు అన్యాయంగా ఆర్జించి రెవెన్యూ శాఖ ను అడ్డం పెట్టుకొని బరి తెగించిన వైసీపీ నాయకుని వ్యవహారంపై తెలుగు దేశం పార్టీ నాయకులు ఇపుడు దృష్టి సారించారు. ఈ గ్రామంలో జరుగుతున్న భూ బాగోతం పై ఉన్నతాధికారులు కూడా సమగ్ర విచారణ జరపాలని మరోవైపు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అందుబాటులోకి మానవత సేవా సంస్థ సేవలు





**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత ధ్యేయమని నమ్మిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అడ్డురోడ్ లో అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేయడం అభినందనీయమని యస్. రాయవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ లొద్దు రామకృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం అడ్డురోడ్డు కూడలిలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సమకూర్చిన శాంతి రథం, ఫ్రీజర్ బాక్సులను ఆయన సంస్థ ప్రతినిధులు గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శాంతిరథం, ఫ్రీజర్ బాక్స్ ల అవసరం స్థానిక ప్రజలతో పాటు పోలీసు శాఖకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినపుడు గుర్తు తెలియని వారి మృతదేహాలను భద్రపరిచేందుకు ఫ్రీజర్ బాక్సు, క్షతగాత్రులను, మృతదేహాలను తరలించేందుకు శాంతిరథం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ సమసమాజ నిర్మాణానికి, భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్న సంస్థ స్థాపకులు రామచంద్రారెడ్డి తో సహా నిర్వాహకులను అభినందించారు. తదుపరి సంస్థ నూతన కమిటీని ఎంపిక చేసింది. అడ్డురోడ్డుశాఖ చైర్మన్ గా యేజర్ల వెంకట వరాహ నరసింహరాజును, అధ్యక్షుడిగా దాట్ల రాజన్ రాజు, ఉపాధ్యక్షుడిగా లంక వెంకటరమణ,కార్యదర్శిగా కొరపాటి గోపాలం, కోశాధికారిగా వెలగా ఆనందరావు, జాయింట్ సెక్రటరీగా వంగలపూడి గోవిందరావును మెంబర్లుగా వివిధ గ్రామాలకు ,వివిధ సామాజిక వర్గాలకుచెందిన సభ్యులగా ప్రకటించారు. ఈ సంస్థ ద్వారా పర్యావరణ పరిరక్షణ,రక్తదాన శిబిరాలు ఏర్పాటు,ప్రతిభా వంతులైన విద్యార్థులకు ప్రోత్సహాకాలు, నైతిక విలువల బోధన,అంబులెన్స్ సేవలు మరియు ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ,మార్చురీ ఫ్రీజర్లు,శాంతి రధాల నిర్వహణ, శాంతి ర్యాలీల నిర్వహణ,మానవత సంస్థ కుటుంబ సభ్యులకు దుఃఖ సమయం ఆత్మీయ సహకారం అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంస్థ సభ్యులు కోడూరి రాధాపుష్పలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లాలోని మానవత సంస్థ శాఖల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

**కసింకోట, మార్చి 2, ప్రభాతవార్త**



కసింకోట మండలంలోని నర్సింగబిల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. సందర్భంగా ఆలయంలో ఆదివారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమాధాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ దాడి రత్నాకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది జంటలతో ఏర్పాటు చేసిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ కు ఘనంగా స్వాగతం పలికి సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 20 ఎకరాల విస్తీర్ణంలో కాలి బూడిదైన కాఫీ,మిరియాల పంట

## నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి

## దారెల సర్పంచ్, టిడిపి డివిజన్ నాయకులు పాంగి. పాండురంగస్వామి



**ముంచంగి పుట్టు, మార్చి 2, ప్రభాతవార్త:::**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ పరిధిలో తలింబ గ్రామానికి ఆనుకొని ఉన్న కొండల్లో అక్కడి రైతులు సాగు చేస్తున్న కాఫీ మరియు మిరియాల తోటలు సుమారు 20 ఎకరాల్లో శనివారం రాత్రి అగ్నిప్రమాదం కారణంగా అగ్నికి ఆహుతి కావటంతో విషయం తెలుసుకుని హుటా హుటిన దారేలా సర్పంచ్ గ్రామానికి చేరుకొని కాలిపోయిన కాఫీ తోటలను ఆదివారం పరిశీలించారు .ఈ సందర్భంగా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి. పాండురంగస్వామి మాట్లాడుతూ కాఫీ రైతుల భూమి సుమారు 20 ఎకరాలు కాఫీ, మిరియాల పంట బూడిదైందని 14000 వేలు కాఫీ మొక్కలు అలాగే సుమారు 4000 మిరియా మొక్కలు మంటల్లో కాలి బూడిద అయ్యాయని, చేతికి పంట అందే సమయంలో కాఫీ మొక్కలు మంటల్లో బూడిద కావడంతో రైతులు తీవ్ర ఆవేదనతో ఉన్నారని ఎవరు నిప్పు పెట్టారు అన్నది ఇంకా వెలుగులోకి రావాల్సి ఉన్నప్పటికీ కాఫీ రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, కొత్తగా మొక్కలు వేసుకున్న ఐదు సంవత్సరాలు కాయవలసి ఉంటుందని కాఫీ వల్ల ఆధారపడి జీవిస్తున్న వీరి కుటుంబాలు రోడ్డు మీద పడ్డారని అరకు కాఫీ గా ఇప్పటికే ప్రపంచ స్థాయిలో ఖ్యాతి గాంచిందని కాఫీ రేటు పెరుగుతున్న ఈ తరుణంలో రైతుల కాఫీ మొక్కలు మంటల్లో కాలి బూడిద కావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని, రైతులకు ఉచితంగా కాఫీ మొక్కలు, మిరియాలు మొక్కలు సరఫరా చేస్తూనే పంట నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రతి రైతుకు ఆర్థికంగా భరోసా కల్పించాలని, రైతులకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని దారెల సర్పంచ్ టీడీపీ డివిజన్ నాయకులు పాంగి. పాండురంగస్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ కార్యదర్శి %N% సాధురం, విఆర్ఓ అజయ్ పడాల్, విఆర్ఏ లోహిత, టిడిపి నాయకులు కిలో. లైకాన్ ,చవితి గోపాలం, ఆనంద్, రైతులు తదితరులు పాల్గొన్నారు..




## ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు

# ప్రజ్ఞా వికాసం పరీక్ష





**ముంచంగిపుట్టు, మార్చి 2, ప్రభాతవార్త::**

అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల -1 లో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం గ్రాండ్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం ధర్మారావు, మండల కార్యదర్శి కె శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థిని విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసే విధంగా ఈ గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలో గల బాలుర పాఠశాలలు 1-2, బాలికల పాఠశాలలు 1-2 లతోపాటు జోలపుట్టు, కిలగడ పాఠశాలలకు కూడా గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్టు ఈ ఏడాది కూడా విద్యార్థుల ఉత్తీర్ణత శాతానికి పెంచుకోవడానికి ఈ పరీక్ష ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడుతుందని, రానున్న పబ్లిక్ పరీక్షల్లో కూడా విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు. ఈ పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం ధర్మారావు, యుటిఎఫ్ నాయకులు ఏ దనుపతి, ఓ చిన్నయ్య, కే శ్రీనివాసమూర్తి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు వి అత్తి రామ్, ఆర్ రమేష్ బాబు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఆరోతరగతి ప్రవేశ పరీక్షకు 264 మంది హాజరు



**రాజవొమ్మంగి, మార్చి 02, ప్రభాత వార్త**

ఆదివారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో జరిగిన ఏకలవ్య మోడల్ పాఠశాల ఆరోతరగతి ప్రవేశ పరీక్షకు 264 మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరిండెంట్ సుబ్రమణ్యం తెలిపారు. 282 మందికి 264 మంది హాజరు కాగా 18 మంది హాజరు కాలేదన్నారు. పరీక్ష కేంద్రాన్ని యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణదొర తనిఖీ చేశారు. 12 గదుల్లో పరీక్షలను వ్రాసినట్లు సుబ్రమణ్యం తెలిపారు.ఈకార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్ సుబ్రమణ్యం, యం. ఇ. ఓలు కె. వి. వి. సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, సిఆర్పీ శ్రీనివాస్, విద్యార్థులు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ నియోజకవర్గ అనుబంధ విభాగాల్లో ఇద్దరు ఎంపిక





**రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాత వార్త**

రంపచోడవరం నియోజకవర్గ స్థాయి వైస్సార్సీపీ అనుబంద విభాగాల్లో ఇద్దరుని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసినట్లు మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. నియోజకవర్గ పంచాయితీ రాజ్ పార్టీ అధ్యక్షులు గా కనిగిరి దుర్గాప్రసాద్, వాణిజ్య విభాగ అధ్యక్షులు గా కొత్త రమేష్ ( ఆద్య రమేష్, కొమరాపురం ) లు ఎంపికయ్యారు. తమను ఎంపిక కావడనికి కృషి చేసిన ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వారికి రమేష్, దుర్గాప్రసాద్ లు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వెంకటేష్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పీసా కమిటీ మండల అధ్యక్షులుగా సూరిబాబు

**రాజవొమ్మంగి, మార్చి 03, ప్రభాత వార్త**



రాజవొమ్మంగి మండల పీసా కమిటీ యూనియన్ అధ్యక్షులు గా తాము సూరిబాబు ఎంపికయ్యారు. అధ్యక్షులుగా ఎంపికయిన సూరిబాబుకు పలువురు అభినందనలను తెలిపారు.

## వాతంగిలో కమనీయంగా శివపార్వతులు కళ్యాణం..

**రాజవొమ్మంగి, మార్చి 02, ప్రభాత వార్త**





మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాతంగి గ్రామ వనదుర్గ నాగలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఐదు రోజులు పాటు పూజలు, హెూమం, కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం పురోహితులు ఈమని సత్యనారాయణ, ఈమని లక్ష్మీ నరసింహామూర్తి, రామకృష్ణ శర్మ, శ్రీనివాసశర్మ లు శివపార్వతులు కళ్యాణం ను భక్తులుతో శాస్త్రోక్తంగా చేయించారు. వినాయకుని పూజ, కంకణధారణ, వరపూజ, గౌరిపూజ, మాంగల్య దారణ, తలంబ్రాలుతో కళ్యాణం పూర్తి అయ్యింది. వాతంగి గ్రామస్తులు ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, మాజీ సర్పంచ్ జుర్రా జాన్ బాబు, వాతంగి, అన్ని గ్రామాలు నుండి భక్తులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి.



**రాజవొమ్మంగి, మార్చి 02, ప్రభాత వార్త**

పదోతరగతి పరీక్షలులో అత్యున్నత మార్కులతో నూరుశాతం ఉత్తిర్ణతను సాధించాలని రాజవొమ్మంగి యం. ఇ. ఓ టి. సూరయ్యరెడ్డి అన్నారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు నాగసుశీల అధ్యక్షతన జరిగింది. సర్పంచ్ గొల్లపూడి రమణి మాట్లాడుతూ పరీక్షల్లో మండల స్థాయిలో గుర్తింపు పొందాలని అన్నారు. యం. ఇ. ఓ సూరయ్యరెడ్డి, సర్పంచ్ గొల్లపూడి రమణి, హెచ్. యం. నాగసుశీలను విద్యార్థినులు, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈకార్యక్రమంలో నాగసుశీల, వార్డెన్ పద్మావతి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఏకలవ్య మోడల్ స్కూల్ 6వతరగతి ప్రవేశ పరీక్షలు



**పాడేరు,మార్చ్2,ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతంలో ఏకలవ్య మోడల్ స్కూల్ 6వతరగతి ప్రవేశ పరీక్షలు జరిగాయి. పాడేరులో ఏపీఆర్ స్కూల్,కాలేజ్, తలారసింగి, శ్రీకృష్ణ పురం పాఠశాలలో సుమారు 1,200 మంది విద్యార్థులు రాస్తున్నారు. అర్హత సాధించిన వారు కేంద్ర సీబీఎస్ఈ సిలబస్ గిరిజన ప్రాంతాల్లో ఆరో తరగతిలో ప్రవేశమవుతారు. ఇంగ్లీష్ మీడియం కావడంతో ఈ ఏడాది పరీక్ష రాసే విద్యార్థుల శాతం పెరిగిందని ఏపీ ఆర్ స్కూల్ ప్రిన్సిపల్ గణేష్ తెలిపారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం



**పాడేరు,మార్చ్2,ప్రభాతవార్త:**

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో కొత్త పాడేరు వాస్తవ్యులు రిటైర్డ్ హెడ్ మాస్టారు సూర్య ప్రకాష్ నాయుడు, స్వరాజ్యలక్ష్మి దంపతులు ఆర్థిక సహాయంతో అన్నప్రసాద కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అలయ కమిటీ అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాద్యాయులు జంపరంగి ప్రసాద్ మరియు కుటుంబ సభ్యులు చేతులు మీదగా అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు, ఆలయ కమిటీ సభ్యులు బోనంంగి వెంకటరమణ,బింగినపల్లి హరిబాబు, లకే రత్నా బాయ్, కిల్లు చంద్రమోహన్, కూర రాము, పలాసి రమణమ్మ, అమ్మవారి సేవకులు వర్తన అమరావతి, దొర కొండబాబు, పాత్రికేయుల పి డి చక్రవర్తి, వంజంగి ఈశ్వరమ్మ, ఫలాసి చంద్రకాంతమ్మ, కోరాబు మణి, అలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ పాఠశాల పేరుతో వీలినం సరికాదు

**డుంబ్రిగుడ, రూరల్, మార్చి 02 ప్రభాత వార్త :**

మోడల్ పాఠశాలల పేరుతో ప్రాథమిక పాఠశాలల వీలిన ప్రక్రియ సరికాదని గిరిజన జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు. మండలంలోని గుంటసీమ పరిధి సరియవలస గ్రామంలో ఆయన సందర్శించారు. గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మోడల్ పాఠశాలల పేరుతో పంచాయతీ కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లోని మూడు, నాలుగు, అయిదు తరగతులను వీలిన చేసి మోడల్ పాఠశాలలకు విద్యాభివృద్ధిని అందించాలనే ప్రయత్నాలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయంలో పాఠశాలల వీలినంతో మన్యంలో గిరిజన విద్యాభివృద్ధి కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇదే పరిస్థితి తీసుకువస్తే చిన్నారులు పూర్తిగా విద్యకు దూరమవుతారని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి మోడల్ పాఠశాలల వీలిన ప్రక్రియ ప్రయత్నాలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాల చైర్మన్ రాందాస్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 38వ రోజుకు దీక్ష



**డుంబ్రిగుడ, రూరల్,మార్చి 02ప్రభాత వార్త :**

ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయానికి భూములిచ్చిన గిరిజనులు చేపట్టిన ఆందోళన దీక్ష 38వ రోజుకు చేరుకుంది. బాధితగిరిజనులు రాంచందర్, డొంబు మాట్లాడుతూ నెల రోజులుగా ఉపాధి కల్పించాలని దీక్ష చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో భూములిచ్చి రోడ్డున పడ్డామని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత గిరిజనులు దీక్షకు మాజీ ఎంపీటీసీ రాందాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరాశురాం సంఘీభావాన్ని ప్రకటించారు.

## అరకులోయలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

### భూమి పూజ చేసిన టిడిపి ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర:



**పాడేరు,మార్చ్2, ప్రభాతవార్త,**

అరకు లోయ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పాల్గొని ముందుగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఆర్యవైశ్యుల సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగార్చన అనంతరం భూమి పూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాగా కసింకోట వాస్తవ్యులు , ఆగమ పండితులు, ఆంధ్రప్రదేశ్ అర్చక ఎగ్జామినర్ రేజేటి శ్రీరామాచార్యులు పర్యవేక్షణలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో శ్రీ వెంకన్న ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్, భాను గణేష్ ప్రత్యేకంగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణంలో తనను భాగస్వామ్యం చేసినందుకు గాను ఆర్యవైశ్యుల అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. స్త్రీల ఆత్మ గౌరవాన్ని చాటిన కలియుగ పార్వతి దేవిగా వాసవి మాతను ఆయన అభివర్ణించారు. అహింస, ఆత్మత్యాగానికి, శాంతికి ప్రతిరూపం వాసవి మాత అని, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మను వేడుకుంటే శాంతి, సంపద, రక్షణ ఆశీస్సులు మెండుగా లభిస్తాయన్నది ఎప్పటినుంచో మన పూర్వీకుల నుంచి వస్తున్నటువంటి ప్రగాఢమైన విశ్వాసమని, అటువంటి దేవాలయం నిర్మాణంలో తన చేతుల మీదగా జరగడం అనేది ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జనవరి 31న ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఆర్యవైశ్యుల నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంలో కూడా పాల్గొని వాసవి మాత గొప్పతనాన్ని తెలియజేశారన్నారు. ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ఏ విధంగా అండగా ఉండబోతుందని విషయాన్ని కూడా స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెదలబడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, టిడిపి అరకువేలి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు , ఎంపిటిసి భీమరాజు, పద్మాపురం మాజీ సర్పంచ్ లోకోయి మహదేవ్ , ఆలయ నిర్మాణం కమిటీ చైర్మన్ రఘునాథ్ , ఆలయ ఉత్సవ కమిటీ నాయకులు అప్పలరాం, అప్పు, కామేష్, ఆర్యవైశ్యులు, టిడిపి నాయకులు పొద్దు అమ్మన్న, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబితాలో గల్లంతైన నిర్వాసితుల పేర్లను తిరిగి కలుపుతారా ?




వి.ఆర్.పురం,మార్చి 2, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితుల ఆర్.అండ్.ఆర్ జాబితా 41.15 లో గల్లంతైన వారి పేర్లను తిరిగి కలుపుతారా ? లేక వారిని పోలవరం ప్రాజక్ట్ నీటిలో నట్టేట ముంచుతారా అని, సిపిఐ మండల కార్యాదర్శి కర్నాటి.రాంబాబు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు రాంబాబు శనివారం పాత్రికేయులతో మాట్లాడారు. జాబితా వెలువడిన నాటి నుండి పేర్లు గల్లంతైన నిర్వాసితుల కుటుంభాలో విషాదం నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాదితులు గత వారం రోజులుగా తిండి, నిద్రాహారాలు మాని కన్నీటి పర్యంతం అవుతుంటే, ఇటు అధికారుల నుండి కాని, అటు ప్రభుత్వం వైపు నుండి కాని ఏ ఒక్కరు స్పందించకపోవటాన్ని రాంబాబు తప్పుపట్టారు. పోలవరం ప్రాజక్ట్ కోసం సర్వం త్యాగం చేసిన త్యాగధనులు ప్రభుత్వం,పాలకులు ఇచ్చే బహుమానం ఇదేనా అని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, ముంపు గ్రామాలను మంత్రులను పంపించి, ప్రజలకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితులతో పెద్ద ఎత్తున నిరసన ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

### ఈనెల 6, 7 తేదీలలో రిలే నిరాహార దీక్షలు

## విజయవంతం చేయండి

### అఖిలపక్ష రాజకీయ, ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు




పాడేరు,మార్చ్2,ప్రభాతవార్త:

:1/70 చట్టం పై ఆయన పాత్రుడు వాక్యాల నిరసిస్తూ 48 గంటల బంద్ సందర్భంగా సీఎం నారా చంద్రబాబునాయుడు 1/70 చట్టంపై గౌరవిస్తున్నం, రద్దు చేసే ఆలోచన లేదు అని ఎక్స్ వేదికగా ప్రకటించడం హర్షిస్తున్నాం కానీ. ఆదివాసి ప్రాంతం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో ఆదివాసి ప్రాంతం అడవులంతా అధాని, అంబానీ కట్టబెట్టి ఆదివాసులకు నిర్వాసితులుచేసే కుట్రలో పాల్గొంటుంది. 1/70 చట్టంపై అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టమైన ప్రకటన చేయాలనీ ఆదివాసులకు క్షమాపణ చెప్పాలనీ అఖిలపక్షం ప్రజా సంఘాల డిమాండ్ చేసాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మానపడాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, బూడిద చిట్టిబాబు, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ: అసెంబ్లీ సమావేశాలలో జీవో నెంబర్ 3 కనీసం ప్రస్తావన లేకపోవడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పిస్తూ ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు ఉద్యోగాలు ఉండేలా తమ ప్రభుత్వం వస్తే కట్టుబడి ఉంటామని అరకు సభలో సీఎం చంద్రబాబు మాట్లాడిన పరిస్థితి ఉంది. 100% ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ చట్టం ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని, బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు 17 వేల కోట్లు కేటాయించాలి, గిరిజన సలహా మండలి టీఏసి నీ వెంటనే నియమించాలి ఆదివాసి ప్రాంతంలో ఊడల మర్రి లా విస్తరణ బినామీ, వ్యవస్థను మరియు వలస నిరోధక చర్యలు కోసం అసెంబ్లీలో చట్టం చేయాలని అఖిలపక్ష రాజకీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుదీర్ఘంగా చర్చించి ఈనెల 6, 7 తేదీలలో నిరాహార దీక్షలు పాడేరు ఐటీడీఏ ముందు చేయటానికి అఖిలపక్ష రాజకీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం ఆర్. మల్లమ్మ, కే అరుణ, శ్రీలత, ఏఐఎస్ఎఫ్ రాజశేఖర్,,ల్ ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా కార్యదర్శి, చిన్నారావు, ఆదివాసి సేననాయకులు రాజు , భాను సిహెచ్ రావు కాంగ్రెస్,చంటిబాబు సిపిఐ మండల కార్యదర్శి, లక్ష్మణరావు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు, సీత, చిన్నమ్మి, అశోక్ కుమార్, బుల్లెమ్మ,, శైలు, భీముడు డిఎల్ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి, కృష్ణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గిరిజన జాతరకు రంగం సిద్ధం !



మోతుగూడెం ప్రభాతవార్త మార్చి:2

చింతూరు మండలం పో ల్లూరు లో జరిగే మన్యంకొండ ( బడాయాత్ర ) సంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం సీలేరు నదిని దాటి భక్తులు వచ్చేందుకు ఫ్లోటింగ్ బ్రిడ్జి తో పాటు వనదేవతలకు మంగళ స్నానం చేయించే వాటర్ ఫాల్స్ వద్ద స్నానఘట్టం వేదికను కూడా సిద్ధం చేశారు. సుమారు 10 నుండి పదిహేను వేల మంది భక్తుల వచ్చే అవకాశం ఉంది!! ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎక్కడకక్కడ సామ్యానాలు త్రాగునీరు వైద్య సేవాలు వివిద స్వచ్ఛంద సేవ సంస్థలు ద్వారా అన్న ప్రసాదం పంపిణిలు జరిగేలా ఏర్పాట్లు సిద్ధం చేశారు. దీంతోపాటు వేలాదిగ మత్యాలమ్మ తల్లితో వచ్చే భక్తులలొ ఉన్న వృద్ధులు వికలాంగులకు అమ్మవారికి మంగళస్నానం చేయించే వాటర్ పాల్ వరకు చేర్చుటకు పోలిసుల ఆద్వర్యంలొ వాహనాలను ఏర్పాటు చెసారు. మోతుగూడెం పో ల్లూరు గ్రామస్తులు సహకారంతో మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేశారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చింతూరు ఎ.ఎస్.పి పంకజ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో సుమారు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. చింతూరు ఎ.ఎస్.పి సీలేరు నది వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కింద స్థాయి సిబ్బందికి పలు సూచనలు చెసారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.దీంతోపాటు రేపు యాత్రకు వచ్చే భక్తులకు చింతూరు ఐటీడీఏ అపూర్వ భరత్ పిఓ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఫారెస్ట్, రెవెన్యూ,పంచాయతీరాజ్, అధికారులు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. రేపు ఉదయం నుంచి భక్తులు వనదేవతలతో పాటు మంగళ స్నేహం చేసేందుకు పెద్ద ఎత్తున తరలి రానున్నారు. దీంతో మంగళ స్నానం చేయించే వాటర్ ఫాల్స్ వద్ద భారకేటింగ్ పనులు పూర్తిస్థాయిలో చేశారు. ఏపీ జెన్కో అధికారులు సీలేరు నది వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉంటు నది ప్రవాహ లెవల్స్ ను మేయింటెనన్స్ చేయుటలొ నిమగ్నమైయ్యారు. వన దేవతలు నదిని దాటే సమయంలో నీటి ప్రవాహాన్ని తగ్గించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ జెన్కో డిఇ బాలకృష్ణ తెలిపారు.

## శ్రీ కృష్ణ ఆలయం నిర్మాణానికి భూమిపూజ .

చింతపల్లి మార్చి 2 ప్రభాతవార్త.



మండల కేంద్రంలో పెదపైపువీధిలో శ్రీకృష్ణ ఆలయం నిర్మాణానికి భక్తులు భూమి పూజ చేశారు. పెదపైపు వద్ద 30ఏళ్ల క్రితం శ్రీకృష్ణ విగ్రహాన్ని ప్రతిష్టించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు జరుపుకుంటున్నారు. తాజాగా భక్తులు నూతన ఆలయం నిర్మాణం కోసం రూ.15లక్షల నిధులు సమీక రించారు. ఈమేరకు ఆలయం నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన, భూమి పూ జ చేశారు. మూడు నెలల్లో ఆలయం నిర్మాణం పూర్తి చేయాలని సంకల్పించామ ని కమిటీ సభ్యులు తెలిపారు. ఈభూమి పూజలో వర్తకసంఘం ప్రధాన కార్య దర్శి పెదిరెడ్ల బేతాళుడు, హెచ్ఐడబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు. గ్రామ పె ద్దలు గోకాడ సత్యనారాయణ, చందక తాతాలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### మహిళా సాధికారత వర్క్ షాప్

## మఠం సర్పంచ్ శాంత కుమారి



పాడేరు, మార్చ్2,ప్రభాతవార్త:

కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మహిళా సాధికారత పై రెండు దశల్లో నిర్వహించే వర్క్ షాప్ నకు బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షులు, మఠం సర్పంచ్ మఠం శాంత కుమారి హాజరుకానున్నారు. ఈనెల 4, 5 తేదీల్లో ఢిల్లీ వేదికగా ఈ వర్క్ షాప్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వర్క్ షాప్ ను పంచాయతీరాజ్ శాఖ ఏర్పాటు చేసింది. స్థానిక సంస్థలలో మహిళల నేతృత్వంలో పాలనను బలోపేతం చేయడం వారి పాలన సామర్థ్యాలను పెంపుపై ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు బిజెపి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి సర్పంచ్ హెూదాలో హాజరు కానున్నారు. మఠం సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె ఈ వర్క్ షాప్ లో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళనున్నారు. ఈ సందర్భంగా మఠం శాంత కుమారి పాడేరులోని ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో మహిళా సాధికారత, మహిళ ఆధ్వర్యంలో పాలనను మరింత బలోపేతం చేసే అంశాలపై నిర్వహించే సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో స్థానిక సంస్థల్లో ఆదివాసి మహిళల ప్రాధాన్యం ఏ మాదిరిగా ఉండాలి? ఏ రకమైన ప్రోత్సాహం ఇస్తే స్థానిక సంస్థల్లో గిరిజన మహిళలు భాగస్వామ్యం పెరిగేందుకు అవకాశం ఉందన్న విషయాన్ని కచ్చితంగా ఆ సదస్సులో తాను పంచుకుంటానని తెలిపారు. రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతంలో మహిళల అభ్యున్నతి పాలనలో మహిళల భాగస్వామ్యం ఏ స్థాయిలో పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తుందో ఆ స్థాయిలో గిరిజన ప్రాంతంలో ఉన్న మహిళలు భాగస్వామ్యం ఉండేలా అవసరమైనటువంటి చర్యలు గురించి తెలియజేస్తానని పేర్కొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన ఏకలవ్య ప్రవేశ పరీక్షలు.



చింతపల్లి మార్చి 2 ప్రభాతవార్త.

చింతపల్లిలో ఏకలవ్య ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఆదివారం ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశాలు పొందేందుకు అధిక సంఖ్యలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. స్థానిక ఏకలవ్య పాఠశాలలో 480 మంది విద్యార్థులకు గాను 460 మంది విద్యార్థులు, ఈఎమ్ఆర్ కొయ్యూరు ఏకలవ్య పాఠశాలలో 261 మంది విద్యార్థులకు గాను 243 మంది, ఏపీ గురుకుల కళాశాలలో 301 మంది విద్యార్థులకు 287మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు హాజరయ్యారు. పోలీసు ల బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయి.

### చిరుధాన్యాల కిసాన్ మేళాను

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

### హైదరాబాద్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయంలో కిసాన్ మేళ.

### లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్ ఎఫ్ పీ ఓ సభ్యులు.



చింతపల్లి మార్చి 2 ప్రభాతవార్త.

హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈనెల మూడు నాలుగు తారీకులలో నిర్వహించనున్న చిరుధాన్యాల (మిల్లెట్) కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని లంబసింగి ట్రైబల్ ప్రోడక్ట్ ఎఫ్ బి ఓ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐ ఐ ఎం ఆర్) హైదరాబాద్ చిరుధాన్యాల రైతుల కొరకు నిర్వహిస్తున్న ఈ మిల్లెట్ కిసాన్ మేళా మరియు ఇండస్ట్రీ మీట్ కు ఆహ్వానం వచ్చినట్లు వారు తెలిపారు. కిసాన్ మేళ సందర్భంగా శాస్త్రీయ సాగు, జీవ వైవిధ్య పరిరక్షణ, పోషకాహార విలువలతో కూడిన చిరుధాన్యాల ఉత్పత్తులు, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ వంటి అంశాలపై, వ్యవసాయ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించ బడిందన్నారు. ఐఐఎంఆర్ ద్వారా ఏర్పరచబడిన రైతు సంఘాలు అనగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్ పి ఓ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిస్సా రాష్ట్రాల నుంచి సుమారు 2 వేల నుంచి 4 వేల మంది పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే వివిధ చిరుధాన్యాల వంగడాల గురించి, మద్దతు పథకాల గురించి ఆధునిక వ్యవసాయ యంత్రాలపై రైతులకు అవగాహన కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చిరుధాన్యాల రైతులు ఆధునిక సాగు పద్ధతులు వాటి సాంకేతికతలను తెలుసుకొని ఆచరించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఐఐఎంఆర్ ప్రమోట్ చేసిన ఆంధ్ర ప్రదేశ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలు లో అల్లూరి జిల్లా జిమాడుగుల మండలం నుంచి మత్స్య దేవత ఎఫ్ పి ఓ పాల్గొనడమే కాకుండా ఎఫ్ పి ఓ స్టాల్ (ట్రైబల్ ప్రొడక్ట్స్, చిరుధాన్యాలు మరియు చిరుధాన్యాలు వంటకాలు) ను పెట్టడం జరుగుతుందన్నారు. దీనికి గాను 40 మంది రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం నుండి మేళా లో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్. సి తార సత్యవతి, డాక్టర్. సంగప్ప, డాక్టర్. శ్రీనివాస బాబు, ఇతర శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కార్మిక సంక్షేమం అభివృద్ధికి నిరంతరం పోరాటం

### హిందుస్థాన్ షిప్ యార్డ్ ఐఎన్టీయూసీ గుర్తింపు యూనియన్



గాజువాక,మార్చి 02,ప్రభాతవార్త:

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురంలో హిందుస్థాన్ షిప్ యార్డ్ ఐఎన్టీయూసీ గుర్తింపు పొందిన యూనియన్, ఇందిరా ప్రియదర్శిని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు పుండి మల్లేశ్వరరావు, సూర్యచంద్రరావు, తాతబాబు, సీహెచ్ బోసు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2022 నుంచి ఇప్పటి వరకు కార్మిక సంక్షేమానికి చేసిన కృషిని వివరించారు. కార్మిక సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ

( నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలోని బుచ్చిరాజుపేట గ్రామంలో సమాజ సేవకులు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సర్పంచ్ కాళ్ల శ్రీను ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బియ్యంతో పాటు అన్ని సరుకులు అందజేశారు. ఇలా వృద్ధులకి వికలాంగులకు అందజేసేందుకు ముందుకు వచ్చిన మానవతవాదులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,గొర్ల లోవరాజు, ఎలమంచిలి సత్తిబాబు, కాళ్ళ దేవుళ్ళు, ఎలమంచిలి గోవిందు, ఎలమంచిలి పెద్ద సత్తిబాబు, గొట్ల శ్రీను, మానివెల్తి బాబ్జి, తోట ప్రసాదు, నలమంటి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

### విద్యార్థులు ఆత్మరక్షణ కోసం

## కరాటే నేర్చుకోవాలి



విశాఖపట్నం మార్చి 03,ప్రభాతవార్త :

స్టీల్ ప్లాంట్ త్రిష్ణ గ్రౌండ్ లో ఆంధ్రప్రదేశ్ కుడో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూడో బెల్టు గ్రేడింగ్ టెస్ట్ లో 40 మంది విద్యార్థులు సత్తాచాటారు. వీరికి ఆదివారం ఏపీ కూడో వైస్ ప్రెసిడెంట్ బలిరెడ్డి సత్యనారాయణ సర్టిఫికెట్లు, ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్, గోల్డెన్ బ్లూ బెల్ట్స్ అందజేశారు. అనంతరం బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు,కరాటే శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ పై ప్రజలకు అవగాహన కల్పించండి

### జోన్ -5 కమిషనర్ బొడ్డేపల్లి. రాము



మాధవధార - మార్చ్ 2, ప్రభాత వార్త

స్వచ్ఛ సర్వేక్షన్ పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పారిశుద్ధ్య, యుసిడ్ విభాగ అధికారులు, సిబ్బందిపై ఉందని జోన్ -5 కమిషనర్ బొడ్డేపల్లి. రాము అన్నారు. 50 వార్డులో మాధవధార, మురళి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి జీవీఎంసీ అందిస్తున్న సేవలు పై ప్రజాప్రతి తీసుకోవాలని తీసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ హెచ్ ఓ సునీల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ బొడ్డేపల్లి. సుధాకర్, 50 వార్డు టిడిపి అధ్యక్షులు సనపల. వరప్రసాద్, సూపర్వైజర్ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

### బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు

## “వినదగునెవ్వరు చెప్పిన” పుస్తక ఆవిష్కరణ

విశాఖపట్నం , మార్చి 2 ప్రభాతవార్త



ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థుల నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వర రావు విద్యార్థులకు శీల నిర్మాణము కొరకు, నైతిక విలువలను పెంపొందించుకొనుట కొరకు ఎందరో మహానుభావులు చెప్పిన మంచి మాటలన్నిటినీ క్రోడీకరించి 116 సంచికలుగా “వినదగునెవ్వరు చెప్పిన” అనే శీర్షికతో ప్రవచనములు చేసియున్నారు. ఇందులో కంచి కామకోటి 68వ పీఠాధిపతి చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారి నుండి మహాత్మా గాంధీ గారు, వివేకానంద స్వామి, దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి అనేకమంది మహానుభావులు చెప్పిన మంచి మాటలకు వారు వ్యాఖ్యానము చేశారు. విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తమైన ఈ ప్రవచనములను ఎమెస్కో పుస్తక సంస్థ వారు పుస్తకముగా ప్రచురించారు. ఈ పుస్తకమును నేడు సంపూర్ణ శ్రీరామాయణము జరుగుతున్న వేదికపై ఆవిష్కరించారు. గాయత్రీ విద్యాసంస్థల సంచాలకులు ఆచార్య సోమరాజు ఈ పుస్తకమును ఆవిష్కరించారు సభలో అన్నంరాజు సత్యనారాయణమూర్తి , ఎమెస్కో పుస్తక సంస్థల అధినేత ఎమెస్కో విజయ్ కుమార్ వంటి పెద్దలు పాల్గొన్నారు. విద్యార్థులందరూ ముందు పెద్దలు చెప్పిన మంచి మాటలను వినటం నేర్చుకోవాలని, అటువంటి మాటలే శీల నిర్మాణము కొరకు, నైతిక విలువలను పెంపొందించుకొనుట కొరకు ఎంతగానో ఉపయోగపడతాయని, అందుకోసమే తాను ఈ ప్రయత్నం చేశానని శ్రీ చాగంటి కోటేశ్వర రావు వివరించారు.


**నర్సీపట్నం పురపాలక సంఘం**

ఆర్.ఓ.సి. నెం. 462/2024/ఏ1 తేది : 3-03-2025

**బహిరంగ వేలం ప్రకటన**

నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో ఈ క్రిందునుద హరించిన షాపింగ్ కాంప్లెక్స్ నందు షాను రూములకు తేది : 13-3-2025 గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు కమీషనరు వారిచే గాని, లేదా వారి అనిమతుపొందిన వారిచే గాని పురపాలక సంఘం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం పాట నందు పాల్గొనదలచిన పాటదారులు అందరూ గౌరవ జిల్లా కలెక్టర్, అనకాపల్లి వారు ఆమోదించిన గజిట్ నోటిఫికేషన్ నెం. 07/2025, తేది :24-02-2025 లోని నియమ, నిబంధనలకు లోబడి (బద్దులై) యుండవలెను.

| వ. నెం. | షాపింగ్ కాంప్లెక్స్ | బహిరంగ వేలం నిర్వహించబడు షాపు నెం. | లీజు కాలం | GST టాక్స్ | డిపాజిట్టు |
|---|---|---|---|---|---|
| 1. | గ్రంధాలయం | షాపు నెం. 6-జనరల్ | 01.04.2025 నుండి 31.02.2028 | వేలం పాట మొత్తం పై 18 శాతం | వేలం డిపాజిట్ రూ. 20,000-00 సాల్వెన్సీ రూ. 50,000-00 |
| 2. | బందిల దొడ్డి | షాపు నెం. 01-జనరల్ | | | |
| 3. | బందిల దొడ్డి | షాపు నెం. 10-బి.సి. | | | |

పూర్తి విరముల కొరకు, ఈ కార్యాలయపు పని దినములలో రెవెన్యూ విభాగం వారిని సంప్రదించగలరు అని తెలియజేయడమైనది.

సం॥ జె. సురేంద్ర
కమీషనర్
నర్సీపట్నం పురపాలకసంఘం

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ప్రపంచ ఆరోగ్యంగా ఉంటుంది : చినజీయర్‌స్వామి



చీపురుపల్లి, మార్చి 2, ప్రభాతవార్త

మహిళలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ప్రపంచం ఆరోగ్యంగా ఉంటుందని చిన జీయర్‌స్వామి అన్నారు. ఆదివారం చీపురుపల్లిలోని రాధామాధవ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైదిక దర్మ ప్రచారం నిమిత్తం హోమాన్ని నిర్వహించారన్నారు. మానవులు వైదిక దర్మం పెంపొందించుకోవాలన్నారు .ప్రస్తుతం సమాజంలో ఎక్కువ మంది మహిళలు క్యాన్సర్‌తో బాధపడుతున్నారని మహిళలు తమ ఆరోగ్యాన్ని తామే పరరక్షించుకోవాలని ఆయన అన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ పట్ల తమ సంస్థ ఆధ్వర్యంలో 30 లక్షల మంది మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు న్విహించామని ఆయన తెలిపారు. మహిళలకు సేవ చేసేందుకు ప్రతి గ్రామంలోనూ కనీసం 15 మంది మహిళలు ఒక యూనిట్‌గా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవరుచుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో వైదిక తత్వంతో పాటు సేవా తత్వం కూడా అవసరమై ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు ప్రస్తుతం అవసరమైన క్యాన్సర్ పరీక్షలు నిర్వహణకు సేవలు అందించేందుకు మహిళలు ముందుకు వస్తే తమ సంస్థ ఆధ్వర్యంలో అవసరమైన ఎక్విస్మెంట్ శిక్షణ ఇవ్వనున్నామని ఆయన అన్నారు. సేవా కార్యక్రమం చేసేందుకు మందుకు వచ్చిన మమిళలకు మరింత ప్రోత్సహాన్ని అందిస్తామని అలాగే తమ సంస్థ ఆధ్వర్యంలో అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన అనానరు. 2007లోనే తమ సంస్థ ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పట్ల తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందజేస్తున్నామని ఆయన అనానరు. నవ సమాజ నిర్మాణానికి విద్య మేధాసంపత్, డబ్బు ఎంత అవసరమో, సామాజిక సేవాబావం కలిగి ఉండటం కూడా అంతే అవసరని ఆయన పునరుద్ఘాటించారు.ప్రాచీన కాలం నుంచి పూర్వీకుల అవలంబిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలతో ప్రతి ఒక్కఊ గౌరవించి కనొసగించి కాపాడుకోవాలని ఆయన అన్నారు పూర్వీకులు నేర్పి సాంప్రదాయాల ద్వారా వ్యక్తిత్వం మంచి సంపాదాయంన మంచి గుణాలు పెంపొందుతాయన్నారు. ఇటీవల కాలంలో యువత పూర్వీకులు చెప్పిన సంస్కృతి సంప్రదాయాలను నేర్పిన అలవాట్లను గాలికి విడిచిపెట్టడంతో హిందూ దర్మం పట్ల విశ్వాసం తగ్గుతుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించినాడే హిందూ దర్మం పట్ల విశ్వాసం పెరుగుతుందన్నారు. తద్వారా దార్మికత పెంపొందించోవచ్చునన్నారు. పలువురు మేధావులకు వ్యాపారవేత్తలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు వైన్స్‌షాపులు మళ్లీ బంద్ ఎక్సైజ్ సిఐ : రాజేష్

శృంగవరపుకోట, మార్చి 2 ప్రభాతవార్త :



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 3వ తేదీ సోమవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా వైన్స్ షాపులు మూసివేయాలని కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయని ఎస్.కోట ఎక్సైజ్ సిఐ సి.హెచ్ రాజేష్ తెలిపారు. సోమవారం ఉదయం పది గంటల నుంచి మంగళశారం ఉదయం పది గంటల వరకు వైన్స్ షాపులు మూసివేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఎస్.కోట ఎక్సైజ్ పరిధిలో ఉన్న అన్ని వైన్స్ షాపులు యాజమాన్యానికి తెలియజేశామని సిఐ రాజేష్ తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు

కురుపాం, మార్చి 2, ప్రభాతవార్త



ఉచిత మెగా వైద్య శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్య అధికారులు తెలియజేశారు. ఆదివారం మండంలోని మూలిగూడ జంక్షన్ వద్ద ఉచితంగా వైద్య శిబిరాన్ని బిగ్ టివి ఆధ్వర్యంలో ఎస్.సొసైటీ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి షేక్ గౌస్, బియ్యాలవలస సర్పంచ్ పువ్వల ఆజారీ సంయుక్త సహకారంతో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి దురబిల్లి, మంత్రజోల, రంగాపురం, కుశబాడీ, సేకుపాడు, గుజుపాడు గ్రామాల నుంచి సుమారు 120 మంది రోగులు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా సర్పంచ్ పువ్వల ఆజూరి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కురుపాం రేగడి, దుద్దుకల్లు హాస్పటల్ వైద్యులు శంకరరావు, స్వాతి, సుకృతి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బిగ్ టిడి యాజమాన్యానికి ఎస్‌సొసైటీ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బియ్యాలవలస మాజీ సర్పంచ్ పువ్వల పత్తి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనలో ఎస్.ఎస్.పి ఒకేషనల్ కళాశాల

విజయనగరం, మార్చి 2, ప్రభాతవార్త




విజయనగరం జిల్లా పట్టణ పరిధిలో ప్రదీప్‌నగర్ నందు గల ఎస్ఎస్‌పి ఒకేషన్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు వృత్తి విద్య కోర్స్ ద్వారా ఉద్యోగం, ఉపాధి పొందేందుకు 2011 నుంచి ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్లల నందు శిక్షణ పొందుతున్నారు. ప్రతీ సంవత్సరం శిక్షణలో భాగంగా ఈ ఏదాది శిక్షణలో ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు (ఎఫ్), ఎల్.ఎం.డి, పి.టి, ఒటి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతీ శిక్షణ సంస్థ నందు (ఒజెటి) 45 రోజులు పూర్తి చేస్తున్నారు. అంతేకాకుండా రెండు సంవత్సరాలు వృత్తి విద్యా కోర్సులు ఈ కళాశాలలో పూర్తి చేసిన ఎంఎల్‌టి, ఎంపిహెచ్ డబ్ల్యు (ఎఫ్) విద్యార్థినీ విద్యార్థులు ఒక సంవత్సరం పాటు అంప్రటీస్‌షిప్ -క్లినికల్ అటాచ్‌మెంటు ట్రైనింగ్ జిజిహెచ్ విజయనగరం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల నందు శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమాల వల్ల ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కమాలదేవి తెలియజేశారు. ఈ శిక్షణ వల్ల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఎంతో మంది సాధించారని కళాశాల కరస్పాండెంట్ పి.ప్రకాశరావు తెలియజేశారు. ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

గజపతినగరం, మార్చి 2, ప్రభాతవార్త



మండలంలోని సీతారాపురం గ్రామంలో ఆదివారం గజపతినగరం బిఎస్ఆర్ హాస్పటల్ శ్రీనివాస నర్సింగ్ హోం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 120 మంది రోగులు ఈ శిబిరంలో పాల్గొనగా వీరందరికీ వైద్యులు డాక్టర్ ప్రవర్తన్ పరీక్షలు చేశారు. రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. బిపి, సుగర్ పరీక్షలతో పాటు ఎనిస్టియా పరీక్షలు కూడా నర్వీహించారు. ఇద్దరు రోగులకు సర్జరీ అవసరం కాగా, ఆరోగ్యశ్రీ కింద ఇద్దరికి సర్జరీ చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ బెల్లాన లక్ష్మినరేంద్ర, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ జనార్థనరావు, హాస్పటల్ మేనేజ్‌మెంటు కోఆర్డినేటర్ జి.ప్రభ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జూట్ మిల్లు కార్మికుల హామీ మరిచిన మంత్రి : గొంప

సాలూరు, మార్చి 2, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో గల గుమ్మిడి సంధ్యారాణి మూతపడిన జీగిరాం జూట్ ఫ్యాక్టరిని తెరపించి కార్మికులను ఆదుకుంటామని హామీలు గుప్పించి ఇప్పుడు మరిచిపోయారా అని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు విమర్శించారు. ఆయన మాట్లాడుతూ సుమార9 రెండు వేల మంది జూట్ కార్మికులు ఉపాధి కోల్పోయి వేరే వృత్తులు చేయలేక కుటుంబాలతో రోడ్డున పడి అర్ధాకలితో పస్తులు ఉంటున్నారని ఆవేదన చెందారు. హామీలు ఇవ్వడమే కాకుండా వాటిపై దృష్టి సారించి ప్రజలు హర్షిస్తారని హితవు పలికారు. జూట్ కార్మికులు ఆకలి బాధలు తీర్చే విధంగా మంత్రి సంధ్యారాణి ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. అలాగే యాజమాన్యంతో మాట్లాడి ప్యాక్టరీని తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని అవసరమైతే ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాని గొంప ప్రకాశరావు డిమాండ్ చేశారు.

# పాతరేగ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

రామభద్రపురం, మార్చి 2 ప్రభాతవార్త



మండలంలోని పాత రేగ ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్.నాయుడు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# శ్రీ సూర్య పీఠంలో సప్త సూర్య చండిహోమాలు

పార్వతీపురం, మార్చి 2 ప్రభాతవార్త



శ్రీ సూర్య పీఠంలో ఆదివారం నాడు బ్రహ్మశ్రీ శ్రీ వేమకోటి నరహరిశాస్త్రి ఆధ్వర్యంలో సప్తసూర్య నమస్కారాలు చండి హోమాలు, సుహసిని అర్చనలు, సౌరదీక్షలో భానువార ప్రయుక్త హోమాలు, సకల క్యా సిద్ది రామాయణ మంత్ర హోమం మన్యు సూక్త ఆయసూక్త దుర్గాసూక్ష రుగ్వేద సూర్య సూక్ష పారాయణ సహిత హవనాలు, అదత్య పంచాయతన క్షీరాభిషేకం, మిత్ర రవి సూర్య భాను ఖగ పూష హిరణ్మగర్భ మరీని అదిత్య నవిత్య ఆర్మ బాస్కర దేవతలక పూజలతో సప్త సూర్య నమస్కారాలు తృదసార సంపుటితో శాస్త్రోక్తంగా జరిగాయి. అదత్య పంచాయతన సూర్యపీఠంలో వేంచేసి ఉన్న అంబికా దేవి ప్రతీకరంగా లఘుచండీ మంత్ర హవనమాలు సువాసీని అర్చనలు, నవనాగ అర్చన సహిత నవగ్రహ హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద్, వి.తేజశర్మ, డి.ఉమాశర్మ, మా ఆదిత్య శర్మ, హర్షశర్మ, అవధాని శర్మ తదితరులు వైదిక సహకారం అందించారు. ఈ కార్యక్రమానంతరం యజ్ఞ ప్రసాదంగా నారాయణ సేవ చేశారు.

# పెదమానాపురంలో ధాన్యం కుప్పలు దగ్ధం

దత్తిరాజేరు, మార్చి 2 ప్రభాతవార్త :



మండలంలోని గ్రామ సమీపంలో నూన శివాయం పక్కన దుద్ది రమణ దుక్క రాము సబ్బి మంగమ్మ, చిల్ల ఈసు ఈ నలుగురు రైతులు దాచుకున్న వరి దాన్యం అగ్నికి ఆహుతైంది. ఆదివారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం ఎండలు అధికంగా ఉన్నందున ఒకదానికొకటి అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. గ్రామస్తులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి పోన్ చయగా ఫైర్ ఇంజన్‌తో సిబ్బంది గ్రామానికి చేరుకుని కాలిన దాన్యం కుప్పలను అదపు చేసి మంటలు బయటకు వ్యాప్తి చెందకుండా నిలుపుదల చేశారు. సకాలంలో ఫైర్ ఇంజన్ రాకపోతే ఎక్కువ మొత ంలో నష్టం జరిగి ఉండేదని గ్రామస్తులు అంటున్నారు. అరుగాలం పండించిన పంటను మంటలకు ఆహుతి కావడం రైతులు కన్నీరు మున్నీరయ్యారు. టిడిపి నాయకుడు రామసత్యం సంఘటన స్థలానికి చేరుకుని బాదితులను ఓదార్చి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తానని బాధితులకు మనో ధైర్యాన్ని కల్పించారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

మక్కువ, మార్చి 2 ప్రభాతవార్త :

నేడు 33/11 మావుడి సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి మావుడి రూరల్ ఫీడర్‌పైన ఆర్.డి.ఎస్ఎస్ పనులు నిమిత్తం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది త్రీఫేజ్ ఉదయం 4గంటల ఉంచి పసది గంటల వరకు ఇవ్వబడునని పార్వతీపురం మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గోపాలరావు నాయుడు వెల్లడించారు. ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

# మిమ్స్‌లో ఘనంగా సిఎంఇ 2025 జాతీయ సదస్సు

## దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 300 మంది హాజరు

నెల్లిమర్ల,మార్చి 2 ప్రభాతవార్త




నెల్లిమర్ల మిమ్స మెడికల్ కళాశాలలో ఆదివారం న్యూరో ఎనస్థీషియాపై సిఎంఇ 2025 పేరిట జాతీయ స్థాయి సదస్సు జరిగింది.ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియాలజిస్ట్స్ (ఐఎస్ఎ) విజయ నగరం సిటీ శాఖ, నెల్లిమర్ల మిమ్స్ ఎనస్థీషియా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి సుమారు 300 మంది ఎనస్థీషియ వైద్యులు, పరిశోధకులు పాల్గొన్నారు. ఎనస్థీషియా కు చెందిన ప్రముఖ కన్సల్టెంట్లు ఈ సదస్సులో పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మిమ్స్ వైద్య కళాశాల ఎనస్థీషియా విభాగం ఆచార్యులు కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మిమ్స్ వైద్య కళాశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సును నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సదస్సు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు, మత్తు వైద్యులకు ఎంతో ఉపకరిస్తుందని అన్నారు కార్యక్రమంలో ఐ.ఎస్.ఎ రాష్ట్ర కమిటి అధ్యక్షుడు డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రధానంగా అనస్థీషియాకు సంబంధించి నూతన ఆవిష్కరణలను డాక్టర్ రాకేష్, డాక్టర్ మీనాక్షి సుందరం, డాక్టర్ విష్ణు మహేష్ వంటి ప్రముఖులు అని తెలియజేశారు. ఈ సదస్సులో ఐఎస్ఎ జాతీయ పూర్వ అధ్యక్షుడు డా.ఎస్ ఎస్‌సి చక్రరావు,మిమ్స్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్‌తో పాటు డాక్టర్ భీమేశ్వర్,డా.ఎఎస్ కామేశ్వర్,డాక్టర్ కిరణ్‌కుమార్,ఐఎస్ఎ సిటీ బ్రాంచి వైద్యులు డాక్టర్ రామారావు,డా.శ్రీకాంత్, డాక్టర్ దుర్గాప్రసాద్,డాక్టర్ కృష్ణ చైతన్య, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




# కుష్టు వ్యాధి గ్రస్తులకు విద్యార్థులు విరాళం

గరివిడి, మార్చి 2 ప్రభాతవార్త



మండలంఒలని కాపుశంభాం ఉన్నత పాఠవాల విద్యార్థులు కుష్టువ్యాధి గ్రస్తుల అంగవైకల్యం నివారణకు 9,486 రూపాయలు విరాళాన్ని అందించి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ మొత్తాన్ని లెప్రా సొసైటి ఫండ్ రైసింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణకు పాఠవాల హెచ్.ఎం.డి. రాము అందించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం.రాము మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు సహాయ సహకారాలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. విద్యార్థుల సేవా గుణాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కుష్టువ్యాధిగ్రస్తులు పట్ల వివక్ష చూపకుండా ప్రేమతో ఆదరించాలని చెప్పారు. లెంక రమణ మాట్లాడుతూ జిల్లాలో లెప్రా సొసైటి మహరాజ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కుష్టు నివారణ అధికార సహకారంతో బాధితులకు అంగవైకల్యం నివారణకు రిఫరల్ సెంటర్ ద్వారా సేవలు అందిసుత్నన్నట్లు చెప్పారు. కుష్టువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజాయో తెరిపి సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దాతలు నుంచి విరాళాలు సేకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# పార్లమెంటు ఎదుట బ్యాంకు ఉద్యోగుల ధర్నా నేడు

నెల్లిమర్ల,మార్చి 2 ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారా న్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 3వ తేదీన పార్లమెంటు ముందు ధర్నా చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యు.ఎఫ్.బి. యు) పిలువు నిచ్చిందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ విజయనగరం రీజనల్ కార్యదర్శి ఆర్.రాజశేఖర్ తెలిపారు. నెల్లిమర్లలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.యుఎఫ్‌బియు పిలువు మేరకు ధర్నాలో పాల్గొనేందుకు విజయనగరం రీజియన్ నుంచి ప్రతినిధి బృందం ఢిల్లీ బయలుదేరి వెళ్లిందని చెప్పారు. అనేక బ్యాంకుల్లో సంవత్సరాల తరబడి ఉద్యోగ నియామకాలు జరగడంలేదని, ప్రధాన మైన డిమాండ్‌లను కూడా పరిష్కరించడం లేదని అన్నారు. ఈ నేపద్యంలో బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుఎఫ్‌బియు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 24,25 తేదీలో దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె జరుగుతుందని చెప్పారు. విజయనగరం రీజనల్ పరిధిలో రెండు రోజుల సమ్మెను విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని రాజశేఖర్ తెలిపారు. యుఎఫ్‌బియు ఇచ్చిన ప్రధాన డిమాండ్లలో వారానికి ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని చెప్పారు. అలాగే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను నిలుపుదల చేసి శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు చేపట్టాలని రాజశేఖర్ తెలిపారు.

# ఘనంగా జాతర ప్రారంభం పోటెత్తిన భక్తజనం

చీపురుపల్లి, మార్చి 2 ప్రభాతవార్త



చీపురుపల్లిలో వెలిసిన శ్రీశ్రీ కనకమహాలక్ష్మి 27వ జాతర మహోత్సవాలు ఆదివారం వేకువజామున నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు గవిడి నాగరాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఆదివారం వేకుజాము ఒంటి గంట నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూలైన్లు వద్ద ఎటువంటి తోపలాట్లు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రత్యేకించి ఉచిత దర్శనం పది రూపాయలు 20 రూపాయలు యాభై రూపాయలు వంద రూపాయలు దర్శనం టిక్కెట్లను భక్తులు విరివిగా కొనుగోలు చేసుకున్నారు. ఉచిత దర్శనానికి సంబందించిన క్యూలైన్‌లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అత్యవసర చికిత్సల కోసం వైద్యానికి సంబంధించిన ప్రత్యేక శిబిరాలతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు కోసం పోలీసు సిబ్బందికి సంబందించిన ప్రత్యేక శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటుంటి అసౌకర్యం కలగకుండా జాతర ప్రాంగణంలో అందుబాటులో తాగునీరు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. చీపురుపల్లి మూడు రోడ్లకూడలి నుంచి బాగున్నారా నియంత్రణ ఏస్తూ వాహనాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలను భక్తులకు అందుబాటులో ఉంచారు. డిఎస్పీ రాఘవులు పర్యవేక్షణలో సుమారు ఏడువందల మంది పోలీస్ సిబ్బంఇ జాతరలో ప్రతిష్ట బందోబస్తును నిర్వహించారు.

# నేటితో ముగిసిన జ్యోతిర్లింగాల ప్రదర్శన కార్యక్రమం

శృంగవరపుకోట, మార్చి 2 ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సందర్శన నిమిత్తం మండలంలోని భర్తాపురం శ్రీ కల్యాణ ప్రసన్న వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయ కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్వామి వారి ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శన కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఎస.కోట ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఇన్‌చార్జ్ బి.కె.శైలజ ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న మహాదేవుడు స్వరూపాలైన 12 జ్యోతిర్లంగాల నమూనాల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామి వారి జ్యోతిర్లింగాల దర్శనం కోసం ఎస.కోట మండలంలో పలు ప్రాంతాల ఉంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి జ్యోతిర్లింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక స్వామి వారి జ్యోతిర్లింగాలను ఏర్పాటు చేయడం వల్ల దర్శించుకునే బాగ్యం కలిగిందని పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. స్వామి వారి జ్యోతిర్లింగాలకు వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యుల పర్యవేక్షణలో అర్చకులు నిత్యం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో బ్రహ్మా కుమారీలు లక్ష్మీదేవి, శేఖర్, శ్రీను, ఈశ్వరరావు, తాతారావు, రాజేష్, సూర్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరికీ అందించాలి : జడ్పీచైర్మన్

చీపురుపల్లి, మార్చి 2 ప్రభాతవార్త :



చీపురుపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలు అందరికీ లభించాలని విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 27వ జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం నాడు చీపురుపల్లిలో కుటుంబ సమేతంగా చిన్న శ్రీను అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు దేవాదాయశాఖ అధికారులు గౌరవ పూర్వకంగా జిల్లా పరిషత్ చైర్మన్ కుటుంబ సభ్యులకు స్వాగతం పలుకుతూ అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి చిత్రపటాలను హూకరిస్తూ గౌరవించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సతీమణి మజ్జి పుష్పాంజలి, అల్లుడు ప్రదీప్‌బాబు, కుమార్తె సిరిసహస్ర అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆదివారం దర్శనం చేసుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు సాదరం స్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వారి పేరు మీద ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. స్థానిక నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసునాయుడు, మీసాల వరహాలనాయుడు, పతివాడ రాజారావు, ఇప్పిలి గోవింద తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు వత్తిడి లేకుండా చదవాలి

## ఎస్‌టి కమిషన్ చైర్మన్ డా.డివిజి శంకరరావు

నెల్లిమర్ల, మార్చి 2 ప్రభాతవార్త



పదో తరగతి విద్యార్థులు వత్తిడి లేకుండా, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు సూచించారు. నెల్లిమర్లలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆదివారం సందర్శించారు.పాఠశాల పరిసరాలను, వసతి గృహాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాల గురించి హెచ్ఎం సూర్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. అలాగే అమలు చేస్తున్న మెనూ గురించి, ఆహార పదార్థాల గురించి వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు.వత్తిడి లేని చదువు ఆరోగ్యకరమని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ డివిజి శంకరరావు సూచించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కర్రి సూర్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సీసాలతో ఓ వ్యక్తి అరెస్టు

నెల్లిమర్ల, మార్చి 2 ప్రభాతవార్త



మండలంలోని పారసాంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని నెల్లిమర్ల పోలీసులు ఆదివారం పట్టుకుని ఆయన వద్ద నుంచి 101 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి.గణేష్ తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే తమ 9121109444 నంబరుకు తెలియజేయాలని ఆయన సూచించారు.

# 46 మంది వృద్ధులకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ

కొత్తవలస, మార్చి 2 ప్రభాతవార్త




మండల కేంద్రంలో తుమ్మికాపల్లి గ్రామంలో ఉన్న పర ద పీపుల్ చారిటుబుల్‌ట్రస్టు చైర్మన్ విశ్వనాథ హరకుమార్ ఆధ్వర్యంలో 45 మంది వృద్ధులకు 12 రకాల నిత్యావసర సరుకులు, వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాలీబాల్ విజయనగరం జిఆ అధ్యక్షుడు గవర సూరిబాబు, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయి గవర రామకృష్ణ, రైల్వే ఎంప్లాయి గవర శివాజీ పాల్గొన్నారు.అనంతరం వచ్చిన వక్తలకు సన్మానం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి, ట్రెజరర్ శ్రావన్‌కుమార్, శ్రీనాదు రామకృష్ణ, వాసవి దంపతులు, ఉషశ్రీ, ట్రస్టు సభ్యులు గోవిందరావు, నగేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకుచర్యలు

రాజాం, మార్చి 2 ప్రభాతవార్త



రాజాం మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో వేసవి దృష్ట్యా త్రాగునీటి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు స్థానిక ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు తెలిపారు. బొద్దాం, అమరాం గ్రామాల్లో చేతిపంపు బోర్లు మరమ్మతులకు గురి కావడంతో వాటిని సరి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో చేతిపంపు బోర్లు మరమ్మతులకు గురైతే, వాటిని వెంటనే సరి చేసే క్రమంలో చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే వీటి నిర్వహణ కోసం ప్రత్యేకంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేసామని చెప్పారు. గ్రామంలో ఎక్కడైనా బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే ఫోన్ ద్వారా గాని, లిఖితపూర్వకంగా గాని కార్యాలయంలో తెలియజేస్తే తక్షణమే చర్యలు చేపడతామని తెలిపారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సైకిల్ దొంగతనాలు

రాజాం, మార్చి 2, ప్రభాతవార్త



రాజాం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సైకిల్ దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయి. కొండంపేట గ్రామానికి చెందిన బాడిత సత్యారావు గత రెండు రోజుల క్రితం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో సైకిల్ ఉంచి పక్కకు వెళ్లి వచ్చే లోపు తన సైకిల్ దొంగతనానికి గురైందని లబోదిబోమంటున్నారు. చాలా ఏళ్లుగా తమ సైకిల్‌పై తన సొంత పనులను చేసుకుంటూ ఇప్పటి వరకు జీవనం సాగిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# టెన్త్ పరీక్షలకు 1791 మంది గిరిజన విద్యార్థులు సిద్ధం

సీతంపేట, మార్చి 2, ప్రభాతవార్త



టెన్త్ పరీక్షలు రాయడానికి 1791 మంది గిరిజన విద్యార్థులు సిద్ధం అవుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డీడీ అన్నదొర తెలిపారు. సీతంపేట ఐటీడీఏ పరిధిఓ 50 గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. తెలుగు, ఇంగ్లీష్, ఒడియా మీడియంలలో చదివిన విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి వారి పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఆ సబ్జెక్టుల్లో బోధన పెంపొందించడం జరిగిందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# శ్రీశ్రీశ్రీదేశ్యాలతల్లి అమ్మవారు మహోత్సవం

సంతకవిటి, మార్చి 2, ప్రభాతవార్త

సంతకవిటి మండలం బొద్దూరు గ్రామ దేవత మహోత్సవం సందర్భంగా రాజాం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, రాష్ట్ర తూర్పుకాపు కార్పోరేషన్ మాజీ చైర్మన్ కోళ్ల అప్పల నాయుడుతో కలిసి బొద్దూరు గ్రామదేవత శ్రీశ్రీశ్రీ దేశ్యాలతల్లి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సంతకవిటిమండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, మండల టీడీపీ యువ నాయకులు కోళ్ల యశస్సు బాబు, చెలికాని మహేష్‌బాబు, టిఎన్ఎస్ఎఫ్ విజయనగరం పార్లమెంట్ అధికార ప్రతినిధి మీసాల సాయిప్రతాప్, చెలికాని రావు రవీంద్ర, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలు పాటించాలి



వీరఘట్టం, మార్చి 2 ప్రభాతవార్త

రహదారి భద్రత నియమాలు ఖచ్చితంగా పాటిం చాలని స్థానిక ఎస్సై జి.కళాధర్ అన్నారు. ఆదివారం వీరఘట్టం పోలీస్‌స్టేషన్ జంక్షన్లఓ రమదారి ప్రమా దాలపై ఆటో డ్రైవర్లు, వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచిం చారు. రహదారి భద్రత నియమాలను పాటించక పోతే వాటి వలన జరిగే రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ వారితో రహదారి భద్రత నియమాలను పాటిస్తామని, మండలంలో రోడ్డు ప్రమాదాలు నివారణకు తమ వంతు కృషి చేస్తామని ఆటో యూనియన్స్‌తో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి వాహనానికి నెంబర్ ప్లేటు కనిపించే విధంగా అమర్చుకోవాలని అలాగే పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించకూడదని, అతి వేగంతో ఆటోలు నడపకూడదని, మద్యం సేవించి వాహనాన్ని నడపకూడదని చెబుతూ కొత్తగా ప్రభుత్వం విధించే జరిమానాలను వారికి వివరించారు. రమదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని అన్నారు. దీన్ని ఎవరైనా అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కృష్ణంనాయుడు, ఆటో డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

# స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో హోమ్ హెల్త్‌కేర్ సేవలు

టెక్కలి, మార్చి 2 ప్రభాతవార్త

భారతదేశపు రిటైల్ హెల్త్ ఇన్సురెన్స్ దిగ్గజం స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ (స్టార్ హెల్త్ ఇన్సురెన్స్) తమ హోమ్ హెల్త్‌కేర్ (హెచ్‌హెచ్‌సీ) కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 100 ప్రాంతాలకు విస్తరించడం ద్వారా దేశంలోనే అతిపెద్ద హెచ్‌హెచ్‌సీ ప్రొవైడర్‌గా నిల్చిందని స్టార్ హెల్త్ ఇన్సురెన్స్ ఎండీ, సీఈఓ ఆనంద్‌రాయ్ తెలిపారు. 2023 జూలైలో ప్రారంభించిన ఈ ప్రోగ్రాం, ప్రస్తుతం స్టార్ హెల్త్ ఇన్సురెన్స్ కస్టమర్లలో 85 శాతం మందికి ఎలాంటి అదనపు భారం పడకుండా మూడు గంటల్లోపే ఇంటి ముంగిట్లోనే క్యాష్‌లెస్ వైద్య సంరక్షణ సేవలు అందిస్తోందన్నారు.

# ఆహ్వాన కమిటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే శిరీష హామీ

సోంపేట, మార్చి 2 ప్రభాతవార్త




మార్చి 8,9 తేదీల్లో రాయపూర్‌లో జరిగే ద్వితీయ తెలుగు మహాసభలకు ఖచ్చితంగా తాను వస్తానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హామీ ఇచ్చారు. ఆదివారం పలాసలో మహాసభల ప్రతినిధి బర్రి జోగారావు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్, ఎమ్మెల్యే జీవిత భాగస్వామి వెంకన్నచౌదరిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. సభలు నిర్వహించే తీరును ఆయనకు వివరించారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్‌లో మార్చి నెలలో జరిగే తెలుగు మహాసభలకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావాలని నిర్వహణ కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. రాయపూర్, భిలాయ్, బిలాస్పూర్, జగదల్పూర్, దుర్గ్ ప్రాంతాల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే అధిక సంఖ్యలో ఉన్నారని, అందులో పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాల ప్రజలు అధిక శాతం మంది ఉన్న నేపథ్యంలో మీరాక అనివార్యం అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం తెలుగుభాష అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం, తెలుగువారికి ఆనందానికి గురి చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ చర్య తెలుగు భాషాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాయపూర్‌లో జరగబోయే తెలుగు భాషాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాయపూర్‌లో జరగబోయే తెలుగు మహాసభలకు ఈ ప్రాంతానికి చెందిన మీరు హాజరై తన సందేశాన్ని ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా హాజరవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వజ్రపుకొత్తూరు మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, బైపల్లి హరికృష్ణనాయుడు పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధురాలికి ఆర్థిక సహాయం



సంతబొమ్మాళి, మార్చి 2 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం పంగజగ్గపేట గ్రామానికి చెందిన నిరుపేద అనాథ నీలావు చిన్నమ్మికి మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సాయం అందించారు. కనీసం సొంత ఇల్లు కూడా లేకుండా ఇబ్బంది పడుతున్న ఆ వృద్ధురాలు దుస్థితి మనబడి అసోసియేషన్ సభ్యులు దృష్టికి రాగా వెంటనే స్పందించి ఆమెకు 10వేల రూపాయలు ఆర్థికసాయం ఆదివారం అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మనబడి అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, వసంతరావు మాస్టర్, ప్రసాద్ మాస్టర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశయన చైతన్య దీపిక నూతన కార్యవర్గం




సోంపేట, మార్చి 2 ప్రభాతవార్త

సోంపేట కేంద్రంగా విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీశయన చైతన్యదీపిక సంస్థ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం సోంపేటలో ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా హైరిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎ.వి. రామకృష్ణ, అధ్యక్షులుగా దేవాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శిగా దుద్ది వీర్రాజు, గౌరవ సలహాదారుగా దుద్ది శ్రీనివాసరావు, ముఖ్య సలహాదారుగా డాక్టర్ వెంకటేష్, ఉపాధ్యక్షులుగా బీన ఆనంద్, పొడుగు కామేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ సామాజికవర్గంలో నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు.

# గీతనాపల్లిలో ఘనంగా ముగిసిన ప్రతిష్ట మహోత్సవాలు

వంగర, మార్చి 2 ప్రభాతవార్త



మండలం గీతనాపల్లి గ్రామంలో శ్రీసీతా రామచంద్రస్వామి మందిర జీర్ణోద్ధరణ పునఃచిత్రపట సహిత శిఖర ప్రతిష్ట మరియు శ్రీఅభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గీతనాపల్లి వాస్తవ్యులు శ్రీవిద్యోపాసకులు గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ భోగాపురపు కాశీ విశ్వేశ్వర శర్మ, రమేష్‌శర్మల ఆధ్వర్యంలో శ్రీవిద్య ఉపాసకులు పొందూరు గౌరీ ప్రశాంత్‌శర్మ బ్రహ్మత్వంలో గ్రామపెద్దలు పురజనులు పర్యవేక్షణలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం ఉదయం సుముహూర్త సమయంకు ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భగా కాశీ విశ్వేశ్వర శర్మ, రమేష్‌వర్మ, ప్రశాంత్‌శర్మలతు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్, ప్రాయశ్చిత్తం, మండప ఆవాహన, అఖండ దీపారాధన, రక్షాబంధనతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో శ్రీసీతారామచంద్రమూర్తి మందిర జీర్ణోద్ధరణ పునఃచిత్రపట సహిత శిఖర ప్రతిష్ట, శ్రీఅభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు శనివారం ఉదయం నుంచి ప్రారంభించి ఆదివారం ఉదయం మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగించడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టా మహోత్సవాలు రెండు రోజుల పాటు నిర్వహించడం జరిగిం దని తెలిపారు. ఈ ప్రతిష్ట మహోత్సవాలకు విశాఖపట్నం శ్రీశారదాపీఠం ఉత్తరాధికారి శ్రీస్వాత్మా నరేంద్రసరస్వతి స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భక్తులు మాట్లాడుతూ ఇంతటి మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారీ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 10వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 15 మంది రుత్వికులు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణభారతిలో ఫేర్‌వెల్‌డే వేడుకలు



ఇచ్ఛాపురం, మార్చి 2 ప్రభాతవార్త

స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ చాట్లా తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. త్వరలో ప్రారంభం కానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నీలిమరెడ్డి, రాము, సందీప్, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలన : పంచాయతీరాజ్ డీఈ

మక్కువ, మార్చి 2 ప్రభాతవార్త :



పల్లెపండుగ కార్యక్రమంలో మార్కొండ పుట్టి పంచాయతీ పెదఘాశీల గ్రామంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను పంచాయతీ డీఈ డి.చిన్నంనాయుడు, జూనియర్ ఇంజనీరు బూరి రజిత్ కుమార్ ఆదివారం పరిశీలించారు. సుమారు 12 లక్షల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశ్శలన చేయడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సీత, శివతేజలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# రాజకీయ లబ్ధి కోసమే చింతాడది ప్రచార ఆర్భాటం

## ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం -వైసీపీ విమర్శలను తిప్పి కొట్టిన టీడీపీ నాయకులు



ఆముదాలవలస, మార్చి 2 ప్రభాతవార్త

తన వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్ టీడీపీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారని ఇవన్నీ పిచ్చిప్రేమ అని తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు తిప్పికొట్టారు. ఆదివారం సాయంత్రం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ నాయకులు స్థాయి తెలుసుకుని మాట్లాడడం సరికాదని హితవు పలికారు. అమరావతి అభివృద్ధికి బడ్జెట్ ప్రవేశపెట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపైన వాటిని సమర్థిస్తున్నారని ఎమ్మెల్యే కూన రవికుమార్‌పైన విమర్శలు చేయడం చింతాడది హేయమైన చర్యగా విమర్శించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మూడు ముక్కలాటగా రాజధానిపై ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించిన ఘనత మీది కాదా అని నిలదీశారు. రాజధాని కోసం మాట్లాడే హక్కు వైసీపీకి లేదని స్పష్టం చేశారు. అభివృద్ధి చేస్తున్న నాయకులపై అవాకులు చావాకులు చేయడం తన నోటి దురుసుతనాన్ని అద్దం పడుతుందన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక రాజకీయ లబ్ధి కోసం అవగాహన లేని విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యువ నాయకులు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని మండల పార్టీ నాయకులు నూకరాజు స్పష్టం చేశారు. వైసీపీ కాలంలో కనీసం అభివృద్ధి పనుల్లో భాగంగా తట్టడు మట్టి చేసిన పాపాన పోలేదని అటువంటి వారికి విమర్శలు చేసే హక్కు ఎక్కడ ఉంటుందని అన్నారు. గత పాలకులు కేంద్రం వద్ద మోకరిల్లి తమ కేసుల నుంచి కాపాడుకోవడం కోసం ఢిల్లీ వెళ్లారు తప్పా రాష్ట్ర అభివృద్ధి కోసంరూపాయి నిధులు కూడా తెచ్చిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నియోజకవర్గంలో సుమారు 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేస్తామని ఇంకా మరికొన్ని పనులు జరిపేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని వివరించారు. బడ్జెట్‌పై అవగాహన లేకుండా వైసీపీ నాయకులు చింతాడ మాట్లాడడం తన బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందని పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధరరావు అన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తున్నామని ఉగాదికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల అమలుకు ఇప్పటికే చంద్రబాబునాయుడు చర్యలు చేపడుతున్నారని వివరించారు. అభివృద్ధికి, సంక్షేమానికి టీడీపీ అంకితమై పని చేస్తుందని గుర్తు చేశారు. నీ దందా కోసం స్థానిక గిరిజనులను రెచ్చగొట్టి వారి వద్ద నుంచి దండుకుంటున్నారని విమర్శించారు. నీ దందా కోసం ప్రజల్లో తప్పుడు భావాలను సృష్టించి నీ పార్టీకి నీకు చెడ్డ పేరు తెచ్చుకోకని బీసీసెల్ అధ్యక్షులు తంగి గురయ్య హితవు పలికారు. పింఛన్లు ఎవరివి తొలగించడం లేదని, అర్హులైన కొత్తవారికి అందిస్తామని అన్నారు. ఇప్పటికే మీకు ప్రజలు ప్రతిపక్ష స్థానం కూడా కల్పించలేదని ఇటీవల జరిగిన సామాజిక ఎన్నికల్లో ప్రజా తీర్పును గుర్తు చేసుకోవాలని అన్నారు. తాము చేస్తున్న తప్పులు ఏవైనా ఉంటే సద్విమర్శ చేస్తే సరి చేసుకుంటామని అన్నారు.

# సంతబొమ్మాళి మాజీ ఎంపీపీకి పుత్రవియోగం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు కర్రి కృష్ణవేణి, విష్ణుమూర్తిల కుమారుడు కర్రి నాగిరెడ్డి (43) శనివారం రాత్రి మృతి చెందారు. కడుపులో నొప్పి వచ్చిందని కుటుంబ సభ్యులు పలాసలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అక్కడే తుది శ్వాస విడిచారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాజీ ఎంపీపీ కుమారుడు నాగిరెడ్డి అకాల మరణంతో కుటుంబంతో పాటు నౌపడలో విషాద ఛాయలు అలముకున్నాయి. పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రమాదాల నివారణకు స్టాపర్ బోర్డులు ఏర్పాటు



ఇచ్ఛాపురం, మార్చి 2, ప్రభాతవార్త

రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ నిమిత్తం స్టాపర్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈదుపురం బాహుదావంతెనకు రెండు వైపులా బోర్డులు ఏర్పాటు చేశారు. లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయ జంక్షన్ వద్ద మట్టి దిబ్బలు తొలగించారు. ప్రమాదాలకు కారణమైన ముఖ్య మలుపుల వద్ద, రెడ్ స్పాట్‌ల వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. రూరల్ ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేశారు.



**కంచిలిలో మండలం జిల్లుండ గ్రామంలో గౌడో దేవత గిరిమాత ఆలయం ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో బుడ్డెపు కామేష్‌రెడ్డి, గ్రామపెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు. (ప్రభాతవార్త-కంచిలి)**

3 -2pg 9 cheli.qxd:3 -2pg 9 cheli.qxd 1/1/02 7:39 AM Page 1



# ఆత్మవిశ్వాసానికి పంచసూత్రాలు



ఆడవాళ్లు పని చేయడానికి ముందుంటారు గానీ, పది మందిలోకి వెళ్లడానికి మాత్రం వెనకడుగు వేస్తున్నారని కొన్ని అధ్యయనాలు. దీనికి ప్రధాన కారణం ఆత్మన్యూనతే. ఇతరులు తమ గురించి ఏమనుకుంటారో? అందాంగా లేమేమో.. ఆ పని చేయగలమా. ఇలా అన్నీ సందేహాలే. వీటిని పోగొట్టుకోవాలంటే ఈ చిట్కాలు పాటించండి.

**శుభ్రత :** చెదిరిన జుట్టు, జిడ్డు కారే ముఖంతో అర్జెంటుగా ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే అమ్మో ఇల్‌నా.. అంటూ వెనక్కి తగ్గుతాం. అదే నీట్‌గా రెడీ అయ్యి వెళ్తే మనకీ గుర్తింపు. ఆత్మవిశ్వాసం కూడా? అందుకే, మీటింగ్, ఇంటర్వ్యూ, గెట్‌టూ. గెదర్.. ఇలా ఎప్పుడు ఎవరివి కలవాల్సి వచ్చినా శుభ్రంగా, తాజాగా కనిపించండి, పర్సనల్ హైజీన్ మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తున్నట్లు పలు అధ్యయనాలు

**దుస్తులు:** ట్రెండ్ అనో, వేరెవరో ఎంపికారనో కాకుండా... మీకు నప్పేనీ, వచ్చేవి అంతకు మించి దుస్తులు ధరించి నలుగురిలోకి వెళ్లండి. వాళ్ళ మెచ్చుకోలుగా చూస్తే చూపులు మీలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. కాదంటారా!

**చిరునవ్వు :** మనసులోని భయాలు ముఖం మీద కనిపిస్తుంటే ఎదుటివారు మిమ్మల్ని సరిగా రిసీవ్ చేసుకోలేరు. బదులుగా చిరునవ్వుతో అందరినీ పలకరించే ప్రయత్నం చేయండి. ఇట్టే కలిసిపోతారు. అది మీలో బిడియాన్నీ, ఆత్మన్యూనతనీ దూరం చేస్తుంది.

**చిన్న చిన్న లక్ష్యాలు:** జీవితం నిస్సారంగా మారకూడదంటే మీకంటూ కొన్ని లక్ష్యాలు పెట్టుకోండి. అవి చిన్నగా, వాస్తవికంగా ఉండాలి. బరువు తగ్గడం, కొత్తవి నేర్చుకోవడం. నైపుణ్యాలు పెంచుకోవడం..ఇలా ఏదైనా పరవాలేదు. దాన్ని చేరుకున్నప్పుడల్లా మీకు మీరే ఓ ట్రీట్ ఇచ్చుకోండి. ఈ విజయాలు, లక్ష్యాలు ఏర్పరచుకునే ధైర్యాన్నే కాదు ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయి.

**విశ్రాంతి ..** బాగా ఒత్తిడిగా ఉన్నప్పుడు కూడా ఆత్మవిశ్వాసం తగ్గుతుందట. అందుకే ఓంం తీరికలేని జీవితం నుంచి కాస్త విరామం తీసుకోండి. అన్నిపనులూ మీరే చేయాలని చూడకుండా..కొన్ని కుటుంబ సభ్యులకూ అప్పగించండి. ఆ విరామం, విశ్రాంతి మిమ్మల్ని మీరు తెలుసుకునేందుకు తోడ్పడుతుంది.

# ఆత్మవిశ్వాసమే అసలైన ఆయుధం

**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**



**ప్రాణాన్ని పణంగా పెట్టి వంశాలను పెంచటమేకాదు రాజ్యాలతో బాటూ రాకెట్లనూ నడుపుతూ శక్తి యుక్తిలతో ముందుకెళ్తున్నా అబలగానే సమాజం గుర్తించడం హాస్యాస్పదంగా తోస్తుంది. పురాణాలలో సైతం త్రిమూర్తులనైనా రక్షించే స్త్రీ (శ్రీ) శక్తికి తగిన గుర్తింపు, మన్నన పురుషులేకాదు స్త్రీలే స్త్రీలకు అహం, ఈర్ష్యల కారణంగా ఇచ్చిపుచ్చుకునే ఔదార్యం కోల్పోయినట్టు కనిపిస్తుంది.**

రాళ్ళు మోసినా, నాట్లు వేసినా పక్షపాతం చూపించే కూలి దగ్గర్నుంచీ..తానే సంపాదించినా చెలాయించలేని ఇంటి పెత్తనం వరకు వివక్ష కనిపిస్తూనే ఉంటుంది. దీనికి అనేక కారణాలు కనిపిస్తాయి. కొన్నిచోట్ల దురాచారమైతే, కొన్నిచోట్ల అణచివేత మాత్రమే కాకుండా తల్లిగా ఇప్పటి పరిస్థితుల్లో కొడుకుకి ఇచ్చినంత స్వేచ్ఛ కూతురికి ఇవ్వలేకపోవటం ప్రేమతో కూడిన బలహీనతను కూడా సాక్షాత్కరిస్తుంది. దీనికి కారణం సమాజంలో స్త్రీని నెలల పాపనుంచి ముదుసలివరకు పురుష ప్రపంచం భోగ వస్తువుగా భావించడమైతే...అలా అతన్ని పురికొల్పేందుకు సహకరించే అంశాలు అనేకమై కనిపిస్తుంది.

ముఖ్యంగా సేద్యం చేసినా, సరిహద్దుల్లో రక్షణ విధులు చేపట్టినా పురుషుడిని మాత్రమే సహనశక్తి కోసమన్న పేరుతో ఆదాయంపెంచుకునే మార్గంగా ప్రభుత్వాలే పెంచి పోషించే మద్యం బలీయకారణమైతే, నామమాత్రపు సెన్సార్ తో విచ్చలవిడిగా వ్యాపార దృష్టితో జనం మీదికి తీసి వదిలే సినిమాలు, కట్టడి ప్రయత్నానికిసైతం నోచుకోని సోషల్ మీడియా వీడియోలు మరొకవైపు.

ఏదైనా అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్టు కరోనా వచ్చినపుడు, సైబర్ నేరాలు మితిమీరినప్పుడు తీసుకునే చర్యల్లా కాకుండా ఆదిలోనే త్రుంచగలిగితే వ్యాపించే అవకాశం తక్కువౌతుంది. అత్యాచారాలవెనుక రాజకీయ ముసుగులు, నేరచరితులను కాపాడే న్యాయస్థానాలు తమకుతాము ఆత్మవిమర్శ చేసుకోకుండా కట్టడి చేయటం అసాధ్యం. అదేవిధంగా చేతకాని భర్తలు, ఉచ్చం నీచం మరిచిన భార్యలు, పెత్తనంకోరే అత్తలు, కూతుళ్ళను ఎగదోసే అమ్మలు, స్వయం నిర్ణయాలు స్వయం పరిశీలనతో తీసుకోలేని నేటి కూతుళ్ళు కోడళ్ళు, ఆధిక్యాన్ని అయాచితంగా కోరుకునే కొడుకులు, అల్లుళ్ళు ఒక్క క్షణం ఆలోచించగలిగితే కలహాల కాపురాలు, ఎక్కువతక్కువన్న భావనలు పటాపంచలై సంసారాల్లో సుఖశాంతులు నిండుతాయి.

అదేవిధంగా ఉద్యోగంచేసేచోట తీసుకున్న జీతానికి తగిన పనిచేసి వచ్చేలా కాకుండా తమ సొంత ధనం ఇస్తున్నట్టు ప్రమోషన్లలో అడ్డుపుల్లలు వేయటం, చాడీలతో



స్వప్రయోజనాలకోసం ఆఫీసర్లకు దగ్గరై తోటి ఉద్యోగులకు హానిచేయడం విష యంలో కొందరు పురుషులు స్త్రీలను ఇబ్బంది పెడితే, మరికొందరు స్త్రీలే స్త్రీలకు హానిచేసేలా ప్రవర్తిస్తున్నారు. రాజకీయాలలో సగమై అడుగు కదపాల్సిన స్త్రీలు అణగద్రొక్కబడి ఒకరిద్దరికన్నా ఎక్కువ లేకుండా కొన్ని రాష్ట్రాల్లో కనిపిస్తే, కొన్ని చోట్ల తామే ముందుకు రాకపోవటం కనిపిస్తుంది. స్త్రీ స్వయంగా తన శారీరక మేధాశక్తితో ఎదగటానికి ఇంటి వాతావరణం నుంచీ మొదలై స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీసులు అంటూ ప్రతి చోటా అను కూల పరిస్థితులు సమాజం కలిగించాలి. లేదా మేధాశక్తితో మనోశక్తినీ కూడగట్టుకుని సహనం మాత్రమే కాదు స్వయంగా తనకాళ్ళపై నిలబడి తమనుతాము ఏ రంగంలో అయినా నిరూపించు కోగలమన్న ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయగలగాలి.

**- దేగల అనితాసూరి**

# వెల్లుల్లి తింటున్నారా !



ఉల్లిలాగే వెల్లుల్లి కూడా ఆరోగ్యానికి ఎంతో మంచిది. బరువు తగ్గించడం దగ్గర్నుంచి, రక్తహీనతను దూరం చేయడం దాకా.. వెల్లుల్లిని రోజూ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బోలడన్ని ఆరోగ్య ప్రయోజనాలు పొందచ్చు అంటున్నారు నిపుణులు.



**మరుగయ్యే రక్త ప్రసరణ..** ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అది శరీరం లోపల రక్తం గడ్డ కట్టకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ క్లాటింగ్ గుణాలే దీనికి కారణం. ముఖ్యంగా గుండె జబ్బుతో వెల్లుల్లిని రోజూ తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ మెరుగుపడి. గుండెపోటు "రాకుండా జాగ్రత్తపడచ్చు. కానీ వివిధ రకాల శస్త్రచికిత్సలు చేయించుకోబోయే వాడు మాత్రం వెల్లుల్లి వినియోగం విషయంలో ఓసారి వైద్యుడిని సంప్రదించి తగిన సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు,

**కొవ్వును కరిగిస్తుంది..** బరువు ఎక్కువగా ఉన్నవారు వెల్లుల్లి తినడం వల్ల త్వరగా బరువు తగ్గే అవకాశాలున్నాయి. వెల్లుల్లిలో ఉండే అకిసిన్ అంటే పదార్థమే అందుకే శరీరంలో పేరుకున్న అధిక కొవ్వును కమలో వెల్లుల్లికి పాటి లేదు. అందులోని ఔషధగుణాలు రక్తంలోని ట్రైజరైడ్‌ని తగ్గించి, జరువును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**వీటికీ మంచి మందే..** వెల్లుల్లి తీసుకోని వారితో పోల్చితే తరచూ ఆహారంలో భాగంగా దీన్ని తీసుకునే వారిలో, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు తక్కువగా వస్తాయట వీటితో పాటు ఆర్థిక బ్యాక్టీరియల్ లక్షణాల కారణంగా గొంతు సంబంధిత సమస్యలు బాధించబడతాయి. గొంతు నొప్పితో బాధపడేవారు వెల్లుల్లిని ఆహారంలో తీసుకోవడం వల్ల సమస్య ముంచి ఉపశమనం పొందవచ్చు.

**రక్తహీనతను దూరం చేస్తూ..** ప్రస్తుత జీవనశైలిలో చాలామంది జంక్‌ఫుడ్స్‌కి అలవాటు పడి పోయారు. దీంతో తగినన్ని పోషకాలు అందవే ఫలితంగా రక్తహీనతతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకి పెరిగిపోతోంది ఈ సమస్తును అధిగమించేందుకు సరైన ఔషధం వెల్లుల్లి, వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకునే వారు రక్తహీనత మంచి త్వరగా బయటపడవచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లిలోని రసాయనాలు ఐరన్ విడుదలను ఎక్కువగా ప్రేరేపిస్తాయి. దీంతో అనీ మియా సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు.



# ఆకర్షణీయమైన బ్రోకలీ జీవులు



చిత్రంగా క్యాలీఫ్లవర్‌కు ఆకుపచ్చ రంగు వేసినట్టు ఉంటుంది బ్రోకలీ. కాస్త ఖరీదు ఎక్కువైతేనేం. ఇది ఆరోగ్యానికెంతగానో మేలు చేస్తుంది. బోన్సాయ్‌చెట్టు లాంటి బ్రోకలీతో కూర తర్వాత చేయొచ్చులెమ్మని.. పక్షులు, జంతువుల ఆకారాలు రూపొందించారు ఎంత ముచ్చటగొల్పుతున్నాయి కదూ !









# మీరు మేకప్ తీసేటప్పుడు ..

మేకప్ అంటే అమ్మాయిలకు ఎంత ఇష్టమో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. కేవలం మక్కువతోనే కాదు... వృత్తిలో భాగంగానూ కొంతమంది తరచూ మేకప్ వేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఇలా వేసుకోవడంతోనే సరిపోదు.. దాన్ని తొలగించుకునే క్రమంలోనూ కొన్ని విషయాలు దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు సౌందర్య నిపుణులు. అప్పుడే చర్మంపై నుంచి మేకప్ పూర్తిగా తొలగిపోయి ముఖం శుభ్రపడుతుంది. లేదంటే వాటి అవశేషాలు ముఖ చర్మాన్ని దెబ్బతీస్తాయి. మరి, అలా జరగకుండా ఉండాలంటే మేకప్ తొలగించుకునే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో తెలుసుకుందాం ..



రోజంతా మేకప్‌తో ఉన్నా.. రాత్రి పడుకునే ముందు మాత్రం మేకప్ తొలగించుకోవడం తప్పనిసరి అని పదే పదే నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే రాత్రుళ్లు నిద్రపోయినప్పుడు చర్మం తనను తాను రిపేర్ చేసుకుంటుంది. అదే మేకప్‌తో పడుకున్నట్లయితే మేకప్ ఉత్పత్తులు చర్మ అంధ్రాల్ని మూసేసి.. వాటిని ఊపిరి పీల్చుకోకుండా చేస్తాయి. తద్వారా రిపేర్ చేసుకునే ప్రక్రియ ఆగిపోతుంది. ఇది క్రమంగా చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అయితే ఇలా మేకప్ తొలగించుకునే క్రమంలో కొన్ని అంశాలు తప్పనిసరిగా గుర్తుపెట్టుకోవాలంటున్నారు నిపుణులు.

**సులభంగా పోవాలంటే..** మేకప్ తొలగించుకునేలా రిమూవర్ ఉపయోగించినా... గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు. కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకలను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. పక్కన మేకప్ తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. ఒక కాటన్ ప్యాడ్పై ఈ రిమూవర్ వేసి ముఖమంతా అప్లై చేయాలి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో కొన్ని సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపోతుంది. అప్పుడు తొలగించడం సులభమవుతుంది.

**ఆవిరి పట్టండి ...** చర్మ రంధ్రాల్లోకి చేరిన మేకప్ అవశేషాలు అంత సులభంగా వదిలిపోతాయి. అలాగని వాటిని అలాగే వదిలేస్తే లేనిపోని చర్మ సమస్యలు కొనితెచ్చుకున్నట్లే అవుతుంది. రిమూవర్ మేకప్‌ను గించుకున్న తర్వాత, ముఖం శుభ్రపరచడానికి ముందు ఓసారి పట్టుకునే నిపుణులు చర్మ రంధ్రాలు తెరచుకొని. ఇక ఆవిరి పట్టే నీటిలో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె వేసుకుంటే పరిమళభరితంగా ఉంటుంది.



**ఆ భాగాలను వదలద్దు..** మేకప్ తొలగించుకునే చివర్లు, పెదాలు, మెడ, చెవులు, హెయిర్‌లైన్.. వంటి వాటిని నిరక్ష్యం చేస్తారు. చాలా మంది ఆయా భాగాలపై ఎవరి దృష్టి పడదన్నది ఒక కారణమైతే... అక్కడ మేరప్ తొలగించుకోవడానికి కాస్త ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తుందనేది మరో కారణం. నిజానికి ఈ నిరక్ష్యం వల్ల కొన్నాళ్లకు అక్కడి చర్మం దెబ్బతింటుంది. అందుకే ముఖ చర్మంపై ఉండే మేకప్‌ని ఎలాగైతే శ్రద్ధగా తొలగించుకుంటామో.. ఆయా భాగాల వద్ద ఉన్న మేకప్ కూడా అంతే శ్రద్ధగా తొలగించుకోవాలి. కళ్ల చివర్లు, పెదాలు, హెయిర్‌లైన్ వద్ద మేకను తొలగించడానికి కాటన్ ప్యాడే బదులు ఇయర్ బడ్‌లను ఉపయోగించవచ్చు.. ఇక మెడ, కాటన్ ప్యాడ్‌తో మేకప్ తొలగించవచ్చు.ఇలా ముఖం వేసుకున్న మేకప్‌ని తొలగించిన తర్వాత ఆఖర్లో ఫేస్‌వాష్‌లో ఓసారి ముఖాన్ని శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**ఇవి గుర్తుంచుకోండి !** ★ మేకని తొలగించే ప్రక్రియ త్వరగా, సులభంగా పూర్తవుతుందన్న ఉద్దేశంతో కొంతమంది మార్కెట్లో దొరికే మేకప్ రిమూవింగ్ వైప్స్ పై ఆధారపడతారు. నిజానికి ఇవి పూర్తిగా మేకని తొలగించాయి. కాబట్టి ఇవి వాడినా ఆఖర్లో ఫేస్‌వాష్ ముఖం కడుక్కో వాల్సిందే అంటున్నారు నిపుణులు ★ కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజసిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. తద్వారా చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్ వంటి ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు సహకరిస్తాయి.

# అతి పిన్న వయసు ఐఎఎస్

దేశంలోనే అతి చిన్న వయస్కురాలైన ఐఎఎస్ అధికారిణి ఆమె.



హర్యానాలోని మహేంద్రగఢ్ జిల్లాకు చెందిన దివ్య తన్వర్ చిననతనంలోనే తంనరడిని కోల్పోయింది. బిఎస్‌సి డిగ్రీ పూర్తి చేసిన వెంటనే యూపిఎస్‌సి సివిల్స్‌పై దృష్టి పెట్టింది. గురువుల ప్రోత్సాహంతో కోచింగ్ తీసుకుంది. 21 ఏళ్లకి తన తొలి ప్రయతననంలో 438వ ర్యాంకు సాధించి ఐపిఎస్ అయినయంది. 22 ఏళ్లకి రెండోసారి ఆల్ ఇండియా 105వ ర్యాంకు సాధించి ఐఎఎస్ అధికారిణి అయినయంది. దేశంలోనే అతి చిన్న వయస్కురాలైన ఐఎఎస్ అధికారిణిగా అందరి దృష్టిని ఆకర్షించింది.

# అచంచల గురుభక్తి

జగద్గురు **ఆదిశంకరాచార్య** నలుగురు ప్రధాన శిష్యుల్లో పద్మపాదుడు ఒకరు.

అతని అసలు పేరు సనందన. ఒక సారి శంకరాచార్యులు, సనందుని గురుభక్తిని లోకానికి నిరూపించాలనుకున్నారు. గంగానదికి ఒక వైపు సనందన గురువుగారి బట్టలు ఉతికి ఆరేస్తున్నాడు. నదికి ఆవలివైపున స్నానం చేసి తడి బట్టలతో బయటకు వచ్చిన ఆదిశంకరులు పొడి బట్టలు తెమ్మని సనందుని పిలిచారు. గురువుపట్ల అమిత భక్తి ఉన్న సనందన గురువర్యులు తడి వస్త్రాల్లో ఉండటం చూడలేక పోయాడు. వెంటనే పొడిదుస్తులు బన్నాలను కున్నాడు. ఉచ్ఛృత ప్రవాహాన్ని చూసి భయపడలేదు. కనీసం నదిని దాటడానికి పడవలో వెళ్లాలని కూడా అతడికి తోచలేదు. నేలమీద నడిచినట్లు, గంగానదిలో నడుచుకుంటూ ముందుకు సాగాడు సనందన, మునిగి పోతానన్న భయం కానీ, చేతిలోని పొడి బట్టలు ఆ నీళ్లలో పడి తడుస్తాయన్న సందేహం కానీ లేవు. అంతటి అచంచల భక్తి చూపుతున్న భక్తుణ్ణి ఆదిశంకరులు ఆదుకోకుండా ఉండరు కదా!

సనందుడి అడుగు పడే ప్రతి చోట తామర పువ్వులను పరిచి దోవ చేసింది గంగాదేవి. సనందుడు శరవేగంగా అడుగులు వేస్తున్నాడే కానీ.. తాను కుసుమాల మీద నడుస్తున్నట్టు గ్రహించలేదు. చుట్టూ ఉన్న వాళ్ల ఆశ్చర్యంగా చూస్తుండగానే సనందుడు నదిని దాటేసి గురువుకు వస్త్రాలు అందించాడు. శంకరాచార్యులు నవ్వుతూ సనందనా! ఇంత నదిని ఎలా దాటగలిగావు?" అనడిగారు. గురువర్యా, మిమ్మల్ని తలచుకుంటే ఎలాంటి కష్టమైనా మాయమై పోతుంది. మీ అనుగ్రహంతో చేన్నయినా దాటేయొచ్చు అన్నాడు. అప్పటికి కూడా అతడికి నది మీద నడుస్తూ వచ్చానన్న స్పృహ లేదు. శంకరులు వెనుతిరిగి చూశారు. ఆశీర్వదించారు. ఎవరికైతే గురువు పట్ల అచంచలమైన భక్తి, ప్రేమ, నమ్రత, నమ్మకం ఉంటాయో, వారిని గురువు కంటికి రెప్పలా కాపాడుతారు.



ఆధ్యాత్మికం

# మనసుకి మంత్రం..

**పిల్లలను సమయానికి స్కూలుకి పంపే వేళ... ఆఫీసుకి సమయం మించిపోతున్నప్పుడు...** సబ్‌మిట్ చేయాల్సిన పని గడువు ముంచు కొస్తున్నప్పుడు... ఎలా ఉంటుంది? సమయంతోపాటు పరుగు తీస్తున్నట్లే తోచదూ! ఒత్తిడి, ఆందోళన కమ్మేస్తుంటాయి.

ఆ గజిబిజిలో ఒక్కోసారి సంయమనాన్ని కోల్పోతున్నాం. అలా కావొద్దంటే మంత్రాన్ని అలవాటు చేసుకోండి.. సోషల్ మీడియా, పనిలో భాగంగా గంటలకొద్దీ సిస్టమ్‌ని చూడటం, బస్టాప్ ఎదురుచూపులు... ఏదైతేనేం అలసిపోయేది కళ్లే. అందుకే వాటికి సాంత్వన కావాలి. నింపాదిగా కూర్చొన పదుకునో మూడు నిమిషాలు కళ్ళు మూసుకోండి. వాటికి విరామం దొరకడమే కాదు... మనసు, మెదడు విశ్రాంతి దొరుకుతుంది. ఇది మన మంత్రంలో **మొదటి దశ**మూడు నిమిషాలయ్యాయా? కళ్లు తెరవొద్దు. అలాగే ఉండండి... దీర్ఘశ్వాస తీసుకోండి. కొద్దిసేపు బయటికి వదలకుండా చాలాసేపు ఊపిరి పట్టి ఉంచి, నెమ్మదిగా వదలండి. ఇలా ఈ శ్వాస వ్యాయామాలను మూడు నిమిషాల పాటు కొనసాగించాలి.



**ఇక చివరి దశ...** దీనికి మూడు నిమిషాలు కేటాయించాలి. మనసుకి సానుకూల కమాండ్స్ ఇచ్చుకోండి. 'నేను చేయగలను,' 'నాకు కోపం రాదు', 'నేనెవరికీ తీసిపోను.'.. ఇలా మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచే మాటలు మనసులో తలుచుకోవాలి. మనసు తేలికపడటంలో కళ్లు, మెదడు, మనపై మనకు నమ్మకాలది ప్రధాన పాత్ర. ఈ వ్యాయామం మీ లక్ష్యం చేస్తుంది. ఒత్తిడిని పోగొట్టి మనసుకు ప్రశాంతత నిస్తుంది. ఉదయం లేదా సాయంత్రం కాస్త సమయం కేటాయించుకుని ప్రయత్నించండి. బాగా ఒత్తిడిఅనిపించినప్పుడూ ప్రయత్నించొచ్చు. మనసు తేలిక పడటం ఖాయం..

# 'కన్నప్ప 'నుంచి రెండో టీజర్ విడుదల

**శివ భక్తుడైన** కన్నప్ప పురాణ కథను ఆధారంగా చేసుకుని విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని



ఒక్కో షాట్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అన్నీ కూడా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విష్ణు చేసిన యాక్షన్ సీక్వెన్స్, శివపార్వతులుగా అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కనిపించిన తీరు.. టీజర్ చివర్లో రుద్రుడిగా ప్రభాస్ ఎంట్రీ.ఆ క్లోజప్ షాట్స్‌కు అభిమానులతో పాటుగా, సినీ లవర్స్ అంతా ఫిదా అయ్యేలా ఉంది. ఈ రెండో టీజర్‌తో కన్నప్ప మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.

# ఒకరోజు ముందుగానే రానున్న 'మ్యాడ్ స్క్వేర్'

**మార్చి 28న** ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతున్న 'మ్యాడ్ స్క్వేర్' బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్' సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇక ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. 'మ్యాడ్ స్క్వేర్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమనే అభిప్రాయం అందరిలో నెలకొంది.



'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 29 శనివారం నాడు విడుదల కావాల్సి ఉండగా, డిస్ట్రిబ్యూటర్ల కోరిక మేరకు ఒక రోజు ముందుగా మార్చి 28 శుక్రవారం నాడు విడుదల చేయాలని నిర్మాతలు ర్ణయించారు. తాజా నిర్ణయంతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మొదటి వారాంతంలో భారీ వసూళ్లను రాబడుతుందని అనడంలో సందేహం లేదు.

'మ్యాడ్ స్క్వేర్' సినిమాని ఒకరోజు ముందుగా విడుదల చేస్తుండటంపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందిస్తూ, 'మా పంపిణీదారుల అభ్యర్థన మరియు మద్దతుతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం ఒక రోజు ముందుగా మార్చి 28వ తేదీన వస్తుంది. చివరి నిమిషంలో విడుదల తేదీ మార్చాలనే ఉద్దేశం ఎప్పుడూ లేదు. మార్చి 29న అమావాస్య కావడంతో, మా పంపిణీదారులు విడుదలను ముందుకు తీసుకెళ్లడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం పట్ల మేము కూడా సంతోషంగా ఉన్నాము. 'మ్యాడ్ స్క్వేర్'తో పాటు మార్చి 28న విడుదల కానున్న 'రాబిన్‌హుడ్' చిత్రం కూడా ఘన విజయం సాధించాలని మనస్ఫూరిగా కోరుకుంటున్నాను. ఈ వేసవికి నవ్వుల పండుగ రాబోతుంది. అన్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. 'మ్యాడ్ స్క్వేర్' కూడా 'టిల్లు స్క్వేర్' బాటలో పయనించి, మరో ఘన విజయాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. పైగా 'లక్కీ భాస్కర్', 'డాకు మహారాజ్' వంటి ఘన విజయాల తర్వాత వస్తున్న సినిమా కావడంతో 'మ్యాడ్ స్క్వేర్'తో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ ను సాధిస్తామనే నమ్మకంతో సితార ఉంది.

శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.

మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. రెబా జాన్ ప్రత్యేక గీతంలో సందడి చేయనున్నారు. కె.వి. అనుదీప్, ప్రియాంక జవాల్కర్ తదితరులు కీలక పాత్రలలో అలరించనున్నారు.

'మ్యాడ్ స్క్వేర్' చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. భారీ అంచనాల నడుమ 2025, మార్చి 28న థియేటర్లలో అడుగుపెట్టనున్న 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం, ఆ అంచనాలకు తగ్గట్టుగానే భారీ ఓపెనింగ్స్ ను రాబడుతుంది ఆనందంలో సందేహం లేదు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని విశేషాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

బ్యానర్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్ తారాగణం: సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ దర్శకత్వం: కళ్యాణ్ శంకర్ సమర్పణ: సూర్యదేవర నాగ వంశీ నిర్మాతలు: హారిక సూర్యదేవర, సాయి సౌజన్య సంగీతం: భీమ్స్ సిసిరోలియో ఛాయాగ్రహణం: శామ్‌దత్ ఎస్.ఇ కూర్పు: నవీన్ నూలి ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల అదనపు స్క్రీన్ ప్లే: ప్రణయ్ రావు తక్కళ్లపల్లి కళ: పెనుమర్తి ప్రసాద్ ఎమ్.ఎఫ్.ఎ ఫైట్ మాస్టర్: కరుణాకర్ పీఆర్ఓ: లక్ష్మివేణుగోపాల్

# హీరోయిన్ రంభ రీ ఎంట్రీకి సిద్ధం



**90వ దశకంలో** హీరోయిన్ రంభ పేరు ఎక్కువగా మార్మోగిపోయింది. తమిళం, తెలుగు, మలయాళం, హిందీ, కన్నడ ఇలా అన్ని భాషల్లో రంభ తన ముద్ర వేశారు. నటిగా రంభ కెరీర్‌లో మరుపురాని క్లాసిక్ చిత్రాలెన్నో ఉన్నాయి. గత కొన్నేళ్లుగా రంభ ఈ సినీ పరిశ్రమకు, నటనకు దూరంగా ఉంటూ వచ్చారు. ప్రస్తుతం రంభ రీ ఎంట్రీకి సిద్ధంగా ఉన్నారు. రంభ గ్లామర్, నటన, ఆమె గ్రేస్ ఫుల్ స్టెప్పులకు అప్పటి ఆడియెన్స్ ఫిదా అయ్యేవారు. రంభ తన రీ ఎంట్రీ గురించి మాట్లాడుతూ.. 'నా ఫస్ట్ ఛాయిస్ ఎప్పుడూ సినిమానే. ఇక ఇప్పుడు ఎలాంటి ఛాలెంజింగ్ రోల్స్ చేసేందుకు అయినా నేను సంసిద్ధంగా ఉన్నాను. ఇదే సరైన సమయం అని నేను భావిస్తున్నాను. కొత్త పాత్రలను ఎంచుకుని, మళ్లీ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే సినిమాలతో రీఎంట్రీ ఇవ్వాలని ఎదురు చూస్తున్నాను' అని అన్నారు. ఇక అభిమానులు, ప్రేక్షకులు ఆమె రీ ఎంట్రీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి రంభ రీ ఎంట్రీ ఎలా ఉంటుందో.. ఎలాంటి చిత్రాలతో ఆడియెన్స్ ముందుకు వస్తుందో అని అంతా ఎదురుచూస్తున్నారు.

# 'శివంగి' గ్రిప్పింగ్ ట్రైలర్ రిలీజ్



**ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్** ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్ పై నరేష్ బాబు పి. నిర్మించిన పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ ఫిల్మ్ శివంగి. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఇటివలే రిలీజ్ చేసిన టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ సినిమా 'శివంగి' థ్రిల్లింగ్ ట్రైలర్ రిలీజ్ చేశారు. అందరి జీవితంలో గుడ్ డే, బ్యాడ్ డే అని ఒక రోజు వుంటుంది. కానీ నా జీవితంలో రెండూ ఒకే రోజు జరిగాయి అంటూ ఆనంది చెప్పిన డైలాగ్‌తో ఓపెన్ అయిన ట్రైలర్ ఆద్యంతం థ్రిల్లింగ్ సాగింది. వరలక్ష్మి శరత్‌కుమార్‌కు ఆనందిని విచారించడం చాలా ఇంట్రెస్టింగ్ గా వుంది. ఆనంది జీవితంలో జరిగిన విషయాలు చాలా సస్పెన్స్ ఫుల్‌గా ప్రజెంట్ చేశారు. సత్యభామ క్యారెక్టర్‌లో ఆమె పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. 'సత్యభామరా .. సవాల్ చేయకు చంపేస్తా' అనే డైలాగ్ అదిరిపోయింది.వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించింది. డైరెక్టర్ దేవరాజ్ భరణి ధరన్ డిఫరెంట్ స్టోరీతో ప్రేక్షకులని అలరించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్థమోతోంది. ఎ.ఎహెచ్ కాషిఫ్ ఎబినేజర్ పాల్ మ్యూజిక్, భరణి కె ధరన్ కెమరా వర్క్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని మరింతగా పెంచాయి. మార్చి 7న రిలీజ్ కానున్న ఈ సినిమాపై ఈ ట్రైలర్ అంచనాలని మరింతగా పెంచింది.

నటీనటులు: ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్,జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్. దర్శకత్వం: దేవరాజ్ భరణి ధరన్‌నిర్మాత: నరేష్ బాబు పి, సంగీతం: ఎ.హెచ్ కాషిఫ్ ఎబినేజర్ పాల్, డీవోపీ : భరణి కె ధరన్, ఆర్ట్: రఘు కులకర్ణిసింగర్:సాహితీ చాగంటి, సాహిత్యం: శ్రీనివాస్ కామేపల్లి, దేవరాజ్ భరణి ధరన్.




# 'దిల్ రూబా' సినిమా స్టోరీ లైన్ ఊహించి చెబితే బైక్ గిఫ్ట్



**సక్సెస్ ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'దిల్ రూబా'. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. 'దిల్ రూబా' చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'దిల్ రూబా' సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ రోజు 'దిల్ రూబాచి' నుంచి ఓ కాంటెస్ట్ అనౌన్స్ చేశారు హీరో కిరణ్ అబ్బవరం. "దిల్ రూబా' స్టోరీ లైన్ ఊహించి చెప్పిన వాళ్లకు ఈ సినిమాలో హీరో నడిపిన బైక్ గిఫ్ట్ గా అందించబోతున్నారు. 'దిల్ రూబా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజేతకు బైక్ అందించడంతో పాటు సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షో అదే బైక్ మీద సినిమా చూసేందుకు కిరణ్ అబ్బవరం వెళ్తారు. ఇప్పటిదాకా రిలీజ్ చేసిన కంటెంట్, సాంగ్స్, ప్రెస్ మీట్స్‌లో టీమ్ చెప్పిన డీటెయిల్స్ తో 'దిల్ రూబా' స్టోరీ లైన్ గెస్ చేసిన ఎవరైనా ఈ స్పెషల్లీ డిజైన్డ్ బైక్ సొంతం చేసుకోవచ్చు. నటీనటులు కిరణ్ అబ్బవరం, రుక్సర్ థిల్లాన్, తదితరులు.

టెక్నికల్ టీమ్ పీఆర్ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) దుద్ది శ్రీను. ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్ ఎడిటర్ ప్రవీణ్.కేఎల్ సినిమాటోగ్రఫీ డానియేల్ విశ్వాస్ మ్యూజిక్ సామ్ సీఎస్ నిర్మాతలు రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి,సారెగమ. రచన, దర్శకత్వం విశ్వ కరుణ్ .

# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు టీజర్ రిలీజ్

**ప్రముఖ పాన్ ఇండియా** నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్‌ను తమ మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో తెలుగు సినిమాకు తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హైప్రొఫైల్ మూవీ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ చిత్రం తమిళ టీజర్ విడుదలై 30 మిలియన్లకు పైగా వ్యూస్ తో అదరగొట్టింది. ఈ రోజు మేకర్స్ తెలుగు టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ అజిత్‌ను నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అద్భుతంగా ప్రజెంట్ చేసింది. అతని పాత్ర ఎకె 'రెడ్ డ్రాగన్' డెడ్లీ, వైలెన్స్ వరల్డ్‌ని పరిచయం చేసింది. నువ్వు ఎంత మంచివాడివైనా, ప్రపంచం నిన్ను చెడుగా మార్చేస్తుంది" ఈ డైలాగ్ యాక్షన్‌ప్యాక్డ్ నెరెటివ్‌కి టోన్ సెట్ చేసింది. తిరీ తన నిజాయితీతో ఎంత పోరాడినా, అతని చుట్టూ ఉన్న శక్తులు అతన్ని చీకటి, ప్రమాదకరమైన ప్రపంచంలోకి నెట్టివేస్తాయని చూపిస్తుంది.

టీజర్‌లో అద్భుతమైన విజువల్స్, పవర్ ఫుల్ డైలాగ్స్ అజిత్ అభిమానులను కట్టిపడేశాయి. అజిత్ రెడ్ డ్రాగన్ క్యారెక్టరైజేషన్ మెస్మరైజ్ చేస్తోంది. అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది, బిజు ప్రకాష్‌కుమార్ నేపథ్య సంగీతం ఎక్స్ యిటమెంట్‌ని మరింత పెంచుతుంది. అజిత్ క్యారెక్టర్‌లో వైవిధ్యమైన కోణాలు అతని పాత్రను మరింత ఆసక్తిని రేపాయి. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అర్జున్ దాస్, ప్రసన్న, సునీల్,ప్రభు కీలక పాత్రలలో నటిస్తున్నారు. అద్భుతమైన యాక్షన్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌లతో గుడ్ బ్యాడ్ అగ్లీ ఆడియన్స్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ఇవ్వబోతుందని ఈ బ్లాస్టింగ్ టీజర్ ప్రామిస్ చేస్తోంది.

నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించిన గుడ్ బ్యాడ్ అగ్లీ ఇండియన్ సినిమాలో ఒక ల్యాండ్‌మార్క్ చిత్రంగా నిలుస్తుందని హామీ ఇచ్చింది. ఈ సినిమా ఎడిటింగ్‌ను విజయ్ వేలుకుట్టి నిర్వహించగా, జిఎం శేఖర్ ప్రొడక్షన్ డిజైన్‌ను పర్యవేక్షిస్తున్నారు. టీజర్ తో భారీ అంచనాలు నెలకొల్పిన ఈ చిత్రం ఏప్రిల్ 10న వేసవిలో విడుదల కానుంది. తారాగణం: అజిత్‌కుమార్, త్రిషకృష్ణన్, ప్రభు, ప్రసన్న, అర్జున్‌దాస్, సునీల్. సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం, సంగీతం : జివి ప్రకాష్‌కుమార్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జిఎం శేఖర్ , స్టంట్స్: సుప్రీంసుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అనువర్ధన్/ రాజేష్‌కమర్సు, పీఆర్వో : సురేష్ చంద్ర, పీఆర్వో (తెలుగు) : వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో మార్కెటింగ్ (తమిళం) : డి వన్ సౌండ్ డిజైన్: సురేన్, స్టిల్స్ : జి ఆనంద్‌కుమార్, పబ్లిసిటీ డిజైన్స్ : శ్రీ స్టూడియో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దినేష్ నరసింహన్: చెర్రీ నిర్మాతలు: నవీన్ యెర్నేనివై రవిశంకర్, సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్‌కుమార్, సిరీస్, సహ నిర్మాత: శివ్‌చన్నా, ప్రెసిడెంట్, (టి సిరీస్): నీరజ్ కళ్యాణ్.



## వైభవంగా ప్రారంభమైన సోనుది ఫిల్మ్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్

**సోనుది ఫిల్మ్** ఫ్యాక్టరీ పతాకంపై ఆశిష్ గాంధీ, మానస రాధాకృష్ణన్ జంటగా నటిస్తున్న చిత్రం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ క్లాప్ కొట్టగా తొలి షాట్‌ను దేవుని పటాలపై చిత్రీకరణ జరిగింది. దర్శకులు వీరశంకర్, నవీన్ ఎర్నేని, తనికెళ్ల భరణి చిత్ర దర్శక ద్వయం కిట్టి కిరణ్, లక్ష్మీ చైతన్యలకు స్క్రిప్ట్‌ను అందించారు. ప్రొడ్యూసర్ ప్రసన్న కుమార్ టి, వంశీ కెమెరా స్విచ్చాన్ చేశారు. సినిమా ఓపెనింగ్ తర్వాత విలేకరుల సమావేశంలో నిర్మాత ఆర్‌యు రెడ్డి మాట్లాడుతూ మా బ్యానర్ నుండి వస్తున్న ఈ చిత్రాన్ని నూతన దర్శకులతో మంచి కథతో సినిమా షూటింగ్ ను మార్చి 6 నుండి తొలి షెడ్యూల్ ను ఊటిలో ప్రారంభిస్తున్నాం. తొలి షెడ్యూల్ తర్వాత రెండో షెడ్యూల్‌ను హైదరాబాద్‌లో ప్లాన్ చేశాం. మా సోనుధి నుండి ఏడాదికి కొన్ని సినిమాలు విడుదలచేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. సమాజం మాకు అండగా ఉండి ఎంతో ఇచ్చింది. మా వంతుగా మేము కూడా సమాజానికి మేలుచేసే మంచి సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాం. మా నటీనటులు, టెక్నీషియన్స్‌కి అభినందనలు అన్నారు. హీరోయిన్ మానస మాట్లాడుతూ ఈ సినిమా నాకు ఎంతో స్పెషల్. డైరెక్టర్స్ చాలాటాలెంట్ ఉన్నవారు అన్నారు. దర్శకులు కిట్టి కిరణ్, లక్ష్మి చైతన్యలు మాట్లాడుతూ మా టాలెంట్‌ను నిరూపించుకునే అవకాశం కల్పించిన నిర్మాత ఆర్ యు రెడ్డికి కృతజ్ఞతలు అన్నారు.

## 'ఆర్‌వి ఫిల్మ్ హౌస్' బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న చిత్రం 'కొక్కొరోకో'

**దర్శక, నిర్మాతగా** రమేష్ వర్మకి టాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. ఇండస్ట్రీలో కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకు ఫిల్మ్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ బ్యానర్ మీద మొదటి ప్రాజెక్ట్‌ని రమేష్ వర్మ ప్రకటించారు. శ్రీనివాస్ వసంతల అనే ఓ నూతన దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేయబోతోన్నారు.

రమేష్ వర్మ నిర్మాణంలో శ్రీనివాస్ వసంతల దర్శకత్వంలో 'కొక్కొరోకో' అనే ప్రాజెక్ట్ రాబోతోంది. ప్రముఖ రచయిత జి. సత్యమూర్తి కుమారుడు, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ సోదరుడు అయిన సాగర్ ఈ చిత్రానికి రైటర్‌గా పని చేస్తున్నారు. ఆల్రెడీ రాక్షసుడు చిత్రానికి సాగర్ రైటర్‌గా పని చేసిన సంగతి తెలిసిందే. తండ్రి వారసత్వాన్ని సాగర్ ఇలా ముందుకు తీసుకెళ్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా ఆకాష్ ఆర్ జోషి, మ్యూజిక్ డైరెక్టర్‌గా సంకీర్తన్ పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని రేఖ వర్మ, కూరపాటి శిరీష నిర్మిస్తుండగా నీల్లాద్రి ప్రొడక్షన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. ప్రవీణ్ పూడి ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లేను రమేష్ వర్మ అందిస్తున్నారు. ఆర్.వి. ఫిల్మ్ హౌస్ బ్యానర్‌పై మొదటి చిత్రంగా కొక్కొరోకో అంథాలజీని పరిచయం చేయబోతోన్నారు. అద్భుతమైన విజువల్స్, భావోద్వేగాలను చూపించే స్క్రీన్‌ప్లేతో సరికొత్తగా ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు



3-3pg10.qxd:3-3pg10.qxd 1/1/02 7:32 AM Page 1







# భారత్ స్టార్లకు లాస్ట్‌ఛాన్స్

## లిస్ట్‌లో రోహిత్, కోహ్లి, జడేజా, షమీ

### ఛాంపియన్స్ ట్రోఫీతో ఐసిసి కెరీర్‌కు ఫుల్‌స్టాప్





**న్యూఢిల్లీ:** దాయాదిదేశం పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. ఇప్పటికే గ్రూప్ ఎ లో టీమ్‌ఇండియా, న్యూజిలాండ్ సెమీస్ చేరాయి. పాకిస్థాన్, బంగ్లా ఇంటిముఖం పట్టాయి. అయితే టీమ్‌ఇండియాలోని నలుగురు క్రికెటర్లకు ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీయే ఆఖరి ఇంటర్నేషనల్ క్రికెట్‌కౌన్సిల్ (ఐసీసీ)టోర్నీ అనితెలుస్తోంది. ఈ జాబితాలో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇటీవల కాలంలో ఫామ్ లేమితో ఇబ్బందులు పడ్డాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో శతకం బాది ఫామ్ అందుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఫర్వాలేదనిస్తున్నాడు. ప్రస్తుతం రోహిత్ వయసు 38. ఇప్పటికే టీ20లకు గుడ్ బై చెప్పేశాడు. వచ్చే వన్డే ప్రపంచకప్ వరకు రోహిత్ ఆడడం దాదాపు కష్టమే అని చెప్పాలి. అందుకే రోహిత్‌కు కూడా ఇదే ఆఖరి ఐసీసీ ట్రోఫీనిగా భావిస్తున్నారు. అలాగే టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఛాంపియన్స్ ట్రోఫీలో అదరగొడుతున్నాడు. గ్రూప్ స్టేజ్‌లో పాకిస్థాన్ జరిగిన మ్యాచ్‌లో శతకం బాదేశాడు. అయితే ప్రస్తుతం కోహ్లి వయసు 37 ఏళ్లు. వచ్చే వన్డే ప్రపంచకప్ 2027నాటికి కోహ్లి జట్టులో ఉంటాడో లేదో కచ్చితంగా చెప్పలేం. ఎందుకంటే అప్పటికీ కోహ్లి ఏజ్ 39 ఏళ్లు దాటిపోతుంది. ఫిట్ నెస్, ఫామ్‌తో ఉంటే వన్డే ప్రపంచకప్ 2027లో ఆడొచ్చు. లేదంటే కోహ్లికి తాజాగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీనే ఆఖరి ఐసీసీ ఈవెంట్ అవుతుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో జరగనుంది. అయితే కోహ్లి ఆ ఫార్మాట్‌కు గతేడాది గుడ్ బై చెప్పేశాడు.ఇక ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకూడా ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ప్రస్తుతం టెస్టు,వన్డేల్లో కొనసాగుతున్నాడు. జడ్డు వయసు ప్రస్తుతం 37 ఏళ్లు. వచ్చే ప్రపంచకప్ వరకు జడ్డు కొనసాగడం కష్టమేనని క్రికెట్‌వర్గాలు అంచనా వేస్తున్నాయి. జడేజాకు కూడా ఇదే ఆఖరి ఛాంపియన్స్ ట్రోఫీ అయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడు తున్నాయి. కాగా పేసర్ మహ్మద్ షమీ గాయం కారణంగా దాదాపు 14 నెలలపాటు ఆటకు దూరమయ్యాడు. ఇటీవల ఫిట్‌నెస్ సాధించి ఇంగ్లాండ్‌తో సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీలో రాణిస్తున్నాడు. అయితే షమీ వయసు ప్రస్తుతం 35.కొన్నేళ్లపాటు ఫిట్‌నెస్‌కాపాడుకుంటే వచ్చే ఏడాదిజరిగే టీ20 ప్రపంచకప్ ఆడొచ్చు. 2007లో జరిగే ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో షమీ ఆడాలంటే ఫిట్ నెస్ కాపాడుకోవాలి. అలాగే జట్టు తరఫున రాణించాల్సి ఉంది.

## టెన్నిస్ ఛాలెంజర్స్ టోర్నీ విజేతగా అనిరుధ్ జోడీ




**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌టెన్నిస్‌ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్, చైనీస్ తైపీకి చెందిన రే హో జోడీ విజేతగా నిలిచింది. బెంగళూరు ఓపెన్‌ఏటీపీ చాలెంజర్-125 టోర్నమెంట్‌లో డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. పురుషుల డబుల్స్ ఫైనల్లో టాప్ సీడ్ అనిరుధ్ (భారత్)-రే హో (చైనీస్ తైపీ) జంట 6-2, 6-4తో బ్లేక్ బేల్డన్-మాథ్యూ రోమియోస్ (ఆస్ట్రేలియా) జంటపై విజయం సాధించింది. ఇప్పటివరకు తొమ్మిదిసార్లు బెంగళూరు ఓపెన్ టెన్నిస్ టో ర్నీ నిర్వహించగా... అందులో ఏడుసార్లు భారతీయ ప్లేయర్లు డబుల్స్ చాంపియన్‌లుగా నిలిచారు. తొలి సెట్‌ను సునాయాసంగా చేజిక్కించుకున్న అనిరుధ్ జంట రెండో సెట్లో ప్రత్యర్థి నుంచి కాస్త ప్రతిఘటన ఎదురైనా వెనక్కి తగ్గకుండా విజయం ఖాతాలో వేసుకుంది.

## మహిళల ప్రీమియర్ లీగ్: ఢిల్లీ క్యాపిటల్స్ జైత్రయాత్ర

### ప్లే ఆఫ్ అర్హత సాధించిన తొలి జట్టు



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తన జైత్రయా త్రను కొనసాగిస్తోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ రాయల్, ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు రాయల్ ఛాలెంజర్స్‌ను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి తమ విజయపరంపరను కొనసాగించి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. అదే సమయంలో బెంగుళూరు వరుస మ్యాచ్‌లోనూ ఓటమి మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగుళూరు 148 పరుగులు మాత్రమే చేయగలిగింది. టాస్ నెగ్గిన క్యాపిటల్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగుళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. కెప్టెన్ స్మృతి (8) పేలవంగా ఆడి నిష్క్రమించగా, ఎలైస్ పెరీ (47 బంతుల్లో 60 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్సు) ధాటిగా ఆడింది. అలాగే రాఘ్వీ బిస్త్ (32 బంతుల్లో 33; 2 సిక్సు)తో కలిసి మూడో వికెట్‌కు 66 పరుగులు జోడించింది. ప్రత్యర్థి బౌలర్లలో శిఖా పాండే, శ్రీచరణి చెరో 2 వికెట్లు తీశారు. ఇక 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన ఢిల్లీ జట్టు కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఈ తక్కువ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఢిల్లీ జట్టుకు పేలవమైన ఆరంభం లభించింది. జట్టు కెప్టెన్ మెగ్ లానింగ్ 12 బంతుల్లో 2 పరుగులు చేసి ఔటైంది. అయితే మరో ఓపెనర్ షఫాలీ వర్మ, జెస్ జోనాసెన్ 146 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. షఫాలీ వర్మ 43 బంతుల్లో 80 పరుగులు చేసింది. ఆమె ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. జెస్ జోనాసెన్ 38 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్సర్ తో 61 పరుగులు చేసింది. రాయల్ ఛాలెంజర్స్ తరఫున రేణుకా సింగ్ ఠాకూర్ ఒక వికెట్ తీసింది.

## ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో.. ఇండియా ఘన విజయం



**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ టీ20 లీగ్-2025 టోర్నీలో సౌతాఫ్రికాపై 8 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా, భారత బౌలర్లు చెలరేగడంతో 13.5 ఓవర్లలో కేవలం 85 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో స్పిన్నర్ రాహుల్ శర్మ, దిగ్గజ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ మూడు వికెట్లతో సత్తాచాటారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో హెన్రీడేవిడ్స్ (38) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం 86 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 11 ఓవర్లలోనే ఊది పడేసింది. భారత బ్యాటర్లలో ఓపెనర్ అంబటిరాయుడు (34 బంతుల్లో 7 ఫోర్లతో 41) అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. అతడితో పాటు, పవన్ నేగి (21 నాటౌట్) రాణించాడు. అయితే భారత కెప్టెన్ సచిన్ టెండూల్కర్ 6 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఇక మూడు వికెట్లతో సత్తాచాటిన రాహుల్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

## రంజీ ఛాంపియన్‌గా విదర్భ

### ఫైనల్లో 37 పరుగుల తేడాతో కేరళ ఓటమి



**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ 2024-25 ఎడిషన్ ఛాంపియన్గా విదర్భ అవతరించింది. రంజీల్లో విదర్భ తమ మూడో టైటిల్‌ను సొంతం చేసుకుంది. విదర్భ 2017-18, 2018-19 ఎడిషన్లలో వరుసగా రంజీ ఛాంపియన్‌గా నిలిచింది. కేరళతో ఆదివారం జరిగిన ఫైనల్స్ డ్రాగా ముగిసినప్పటికీ, తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా విదర్భ విజేతగా నిలిచింది.ఈ మ్యాచ్‌లో విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో అత్యంత కీలకమైన 37 పరుగుల ఆధిక్యం సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో విదర్భ స్కోరును క్రాస్ చేయలేకపోవడంతో తొలిసారి రంజీ ఫైనల్‌కు చేరిన కేరళ రన్నరప్‌తో సరిపెట్టుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 379 పరుగులకు ఆలౌట్ అయింది. యువ ఆటగాడు దనిశ్ మలేవార్ (153) సూపర్ సెంచరీతో కదంతొక్కగా, స్టార్ ఆటగాడు కరుణ్ నాయర్ (86) సెంచరీకి చేరువలో రనౌటయ్యాడు.11వ నంబర్ ఆటగాడు నచికేత్ భూటే (32) మలేవార్, కరుణ్ నాయర్ తర్వాత టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ధృవ్ షోరే (16), యశ్ ఠాకూర్ (25), కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (23), అక్షయ్ కర్నేవార్ (12), హర్ష్ దూబే (12 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేయగా, పార్థ్ రేఖడే (0), దర్శన్ నల్కండే (1), యశ్ రాథోడ్ (3) పూర్తిగా నిరాశపరిచారు. కేరళ బౌలర్లలో నిదీశ్, ఈడెన్ యాపిల్ తలో 3 వికెట్లు పడగొట్టగా, బాసిల్ 2, జలజ్ సక్సేనా ఓ వికెట్ దక్కించుకున్నారు.

కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌటైంది. కేరళ ఇన్నింగ్స్‌లో ఆదిత్య సర్వటే (79), సచిన్ బేబి (98) సత్తా చాటగా, అహ్మద్ ఇమ్రాన్ (37), మహ్మద్ అజాహరుద్దీన్ (34), సల్మాన్ నిజర్ (21), జలజ్ సక్సేనా (28) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అక్షయ్ చంద్రన్(14),రోహన్‌కున్నుమ్మల్ (0), ఏడెన్ యాపిల్ టామ్ (10), నిధీశ్ (1)నిరాశపరిచారు. విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే, పార్థ్ రేఖడే,హర్ష్ దూబేతలో 3 వికెట్లు పడగొట్టగా, యశ్ ఠాకూర్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. ఇక37 పరుగుల లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ 9 వికెట్ల నష్టానికి 375 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ మిస్ అయిన కరుణ్ నాయర్ ఈ ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీతో (135) మెరిశాడు. కేరళ బౌలర్లలో ఆదిత్య సర్వటే 4 వికెట్లు తీయగా, నిధీశ్, జలజ్, యాపిల్ టామ్, బాసిల్, అక్షయ్ చంద్రన్ తలో వికెట్ పడగొట్టారు.

## వాణిజ్యం

# పసిడిపై పెట్టుబడి మంచిదే!

**ముంబై, మార్చి 2:** ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో బంగారాన్ని విలువైన ఆస్తిగా భావిస్తుంటారు. కేంద్ర బ్యాంకులు, సంస్థాగత పెట్టుబడిదారుల దగ్గరి నుంచి సాధారణ వ్యక్తులు కూడా బంగారాన్ని కోరుకుంటారు. దశాబ్దాలుగా భారతదేశం అతిపెద్ద వినియోగదారులలో ఒకటిగా బంగారమే ఉంది. ఈ పసుపు లోహం దేశ సంస్కృతిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. పండుగలు, శుభ సందర్భాలలోనే కాదు పెట్టుబడుల పరంగానూ బంగారమే మొదటి ఆప్షన్‌గా ఎంచుకుంటారు. రానున్నది పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో గోల్డ్ అమ్మకాలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10 గ్రాముల బంగారం ధరలు



ఆల్ టైమ్ గరిష్ట స్థాయి రూ.80,000కి చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఆప్షన్లు ఇవే. భారత ప్రభుత్వం తరపున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జారీ చేసిన ప్రభుత్వ భద్రత. ఇది గ్రాముల బంగారంలో సూచించబడుతుంది, భారత దేశంలోని బంగారం ధరతో ముడిపడిఉంటుంది. ఇది వడ్డీబేరింగ్ బాండ్‌లు, సంవత్సరంలో రెండు వాయిదాలలో చెల్లించే 2.5శాతం పీఏ వడ్డీని కలిగి ఉంటుంది. అయితే, అవి స్థిర పరిపక్వత కాలంతో వస్తాయి. ఈ సమయంలో బంగారం ధరలు హెచ్చు తగ్గులకు లోనవుతాయి. బంగారంలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన ఫండ్. ఈ నిధులు సాధారణ స్టాక్‌ల లాగానే పనిచేస్తాయి. స్టాక్ మార్కెట్‌లో వీటి ద్వారా ట్రేడింగ్ జరుగుతుంది. బంగారాన్ని కొనుగోలు చేయడానికి బదులుగా, మీరు బంగారాన్ని ఇంటర్నల్‌గా పెట్టుబడి పెట్టాలనుకుంటే ఇవి ఎంచుకోవచ్చు. ఇవి కూడా మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయి. బంగారంలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్‌ఫండ్స్ ఇవి. ఇవి గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్‌లు) లేదా గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (గోల్డ్ ఎఫ్ఓఎఫ్‌లు) రూపంలో ఉంటాయి. భౌతిక బంగారాన్ని నిల్వ చేయడంలో ఇబ్బంది లేకుండా, ఎలక్ట్రానిక్‌గా పెట్టుబడి పెట్టవచ్చు. బంగారం ధరలపై ఇవి ఆధారపడి ఉంటాయి. ప్రత్యక్ష బంగారం ధర కారణంగా, గోల్డ్ ఈటిఎఫ్ హోల్డింగ్‌లపై పూర్తి పారదర్శకత ఉంటుంది. భౌతిక బంగారాన్ని కలిగి ఉండటం కంటే సురక్షితమైనది. ఆభరణాల వ్యాపారులు అందించే బంగారు పొదుపు పథకాలు తరచుగా సులభంగా, సౌకర్యవంతంగా అనిపిస్తుంటాయి. ఆభరణాల కొనుగోళ్లపై ఆకర్షణీయమైన తగ్గింపులు పొందొచ్చు. మార్కెట్ ధరతో సంబంధం లేకుండా మీరు కొన్న సమయంలో ఉన్న ధరకే బంగారాన్ని పొందొచ్చు. ఉదాహరణకు, తగ్గిన తయారీ ఛార్జీల ద్వారా). అయితే, అవి ఇతర ఎంపికలతో పోలిస్తే అధిక ఛార్జీలతో వస్తాయి. తక్కువ సౌలభ్యాన్ని అందిస్తాయి. మీరు ఉత్తమమైన బంగారం పెట్టుబడిమార్గాల కోసం చూస్తుంటే ముందుగా వాటి రిస్క్‌ను అంచనా వేయడం చాలా ముఖ్యం. ముందుగా ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకోండి. మీరు ఒక పండుగసందర్భంగా ఆభరణాలను కొనుగోలుచేస్తుంటే, అది పెట్టుబడి కంటే వినియోగవస్తువు అని గుర్తుంచుకోండి - అయితే చివరికి అది ఒకటిగా ఉపయోగపడుతుంది. మీలక్ష్యం పూర్తిగా పెట్టుబడి, పోర్ట్‌ఫోలియో వైవిధ్యీకరణ అయితే, గోల్డ్ ఇటిఎఫ్‌లు మరియు గోల్డ్ సేవింగ్స్ ఫండ్‌లు అత్యంత ఆకర్షణీయమైన ఎంపికలు. ఆస్తి నుండి నష్ట ప్రమాదాన్ని తగ్గించేందుకు మరొక ఆస్తిని కొనుగోలుచేయడం.ద్రవ్యోల్బణం,అనిశ్చితులు, ఊహించని ప్రపంచ సంఘటనలు వంటివాటి వల్ల బంగారం హెడ్జ్‌గా ప్రసిద్ధి చెందింది. ద్రవ్యోల్బణం నుంచి రక్షణకోసం ఎక్కువ మంది ఉపయోగిస్తున్నారు.

# ఎల్ఐసి నుంచి కొత్త స్కీమ్..

**ముంబై, మార్చి 2:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసి స్మార్ట్ పెన్షన్ ప్లాన్ పేరుతో కొత్త పెన్షన్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది సింగిల్ ప్రీమియం పథకం. దీని కింద సింగిల్ లేదా జాయింట్ పెన్షన్ ప్రయోజనాలను పొందవచ్చు. ఈ పథకం కింద తక్షణ పెన్షన్ ఎంపిక కూడా అందిస్తుంది. ఆర్థిక భద్రత కింద ఈ పథకం పదవీ విరమణ తర్వాత మీకు ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఈ పెన్షన్ పథకం కింద ఏ పౌరుడైనా ప్రయోజనాలను పొందవచ్చు. స్మార్ట్ పెన్షన్ పథకం కింద పాలసీదారులు నెలవారీ, త్రైమాసిక, అర్ధవార్షిక, వార్షిక ప్రాతిపదికన పెన్షన్ పొందడాన్ని ఎంచుకోవచ్చు. ఈ పథకం కింద యాన్యుటీ ప్రయోజనం కూడా ఇవ్వబడుతుంది. పాలసీదారుల తర్వాత నామినీకి ఈ పథకం ప్రయో జనం అందిస్తుంది. ఈ పథకాన్ని ఎల్ఐసి వెబ్‌సైట్ నుండి ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చు లేదా ఎల్ఐసి ఏజెంట్లు, పిఒఎస్‌పి-లైఫ్ ఇన్సూరెన్స్, కామన్ పబ్లిక్ సర్వీస్ సెంటర్ల ద్వారా ఆఫ్‌లైన్‌లో కూడా కొనుగోలు చేయవచ్చు. పదవీ విర మణ తర్వాత ప్రజలు క్రమం తప్పకుండా ఆదాయం పొందేలా చూసుకోవడానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌ఆఫ్ ఇండియా ఈ పథకాన్ని ప్రారంభించింది. ఎల్ఐసి స్మార్ట్ పెన్షన్ ప్లాన్ కింద ఒకేసారి ప్రీమియం చెల్లించాలి. ఆ తరువాత మీకు జీవితాంతం పెన్షన్ అందుతూనే ఉంటుంది. ఈ పథకం కింద సింగిల్, జాయింట్ యాన్యుటీ ఎంపికలు రెండింటినీ ఎంచుకోవచ్చు. దీనిలో మీరు పాక్షిక లేదా పూర్తి ఉపసంహరణ ఎంపికను కూడా ఎంచుకోవచ్చు. ఎల్ఐసీ ఈ పెన్షన్ పథకం కింద ఖాతాలను సింగిల్, జాయింట్ రూపంలో తెరవవచ్చు. భార్యాభర్తలు ఉమ్మడి ఖాతా తెరిచి పెన్షన్ పథకం ప్రయోజనాలను పొందవచ్చు. పెన్షన్ పొందడానికి మొత్తం ప్రీమియం ఒకేసారి జమ చేయాలి. మీరు ఇందులో కనీసం లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ట పరిమితి ఏమి లేదు. ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్ కింద రుణ సౌకర్యం కూడా అందించబడుతుంది. పాలసీ ప్రారంభమైన 3 నెలల తర్వాత రుణ సౌకర్యం అందుకోవచ్చు. 18 నుంచి 100 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఈ పథకం కింద పెట్టుబడి పెట్టవచ్చు. పాలసీదారుడు మరణిస్తే పెన్షన్ డబ్బు నామినీకి అందిస్తుంది.




# ఆశలన్నీ మూలధన లాభాలపైనే..

**న్యూఢిల్లీ, మార్చి 2:** రూ.13 లక్షల వార్షిక జీతంలో రూ.1 లక్ష మూలధన లాభాలైతే అది వారిని రూ.12 లక్షల పన్ను రాయితీకీ అర్హులుగా చేస్తుందా? అనే అనుమానం అందరికీ ఉంది. సీబీడీటీ 'ఆర్థిక బిల్లు2025కు సంబంధించిన ముఖ్యాంశాలను విడుదలచేసింది. సాధారణంగా సెక్షన్ 87ఏ రాయితీని లెక్కించడం నుంచి మూలధన లాభాలను మినహాయించాలని వివరిస్తుంది. సీబీడీటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం వ్యక్తులు సెక్షన్ 115 బీఏసీకు సంబంధించిన కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటే ప్రత్యేక రేట్ల వద్ద పన్ను విధించదగిన ఆదాయాలు (ఉదాహరణకు, సెక్షన్ 111ఏ, సెక్షన్ 112 కింద పన్ను విధించదగిన మూలధన లాభాలు మొదలైనవి) సెక్షన్ 87ఏ రిబేటును లెక్కించకుండా మినహాయించాలని ప్రతిపాదిస్తున్నారు. ఉదాహరణకు మీరు ఒక సంవత్సరంలో రూ.13 లక్షలు సంపాదిస్తే, అందులో రూ. లక్ష మూలధన లాభాలతో సహా, ఈ రూ.1 లక్ష రూ. 13 లక్షల నుంచి మినహాయిస్తారు. మీరు రూ.12 లక్షల పరిమితిలోపు వచ్చే 87ఏ కింద ఆదాయపు పన్ను రాయితీకి అర్హులు అవుతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 2025 బడ్జెట్ సందర్భంగా కొత్త విధానంలో రూ.12లక్షల ఆదాయం వరకు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. రూ.75,000 ప్రామాణిక మినహాయింపు కారణంగా జీతం పొందే పన్ను చెల్లింపుదారులకు ఈ పరిమితి రూ.12.75 లక్షలుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ మీ పెట్టుబడిని విక్రయించి దానిపై లాభం పొందినప్పుడు మూలధన లాభాలు వస్తాయి. ఉదాహరణకు, మీరు ఒక కంపెనీ షేర్లను రూ.1 లక్షకు కొనుగోలు చేసి ఇప్పుడు దానిని రూ.1.20 లక్షలకు అమ్మితే మీకు అదనంగా వచ్చిన రూ.20,000 మూలధన లాభాలుగా పరిగణిస్తారు. కాలపరిమితి ఆధారంగా మూలధన లాభాలు రెండు రకాలుగా ఉంటాయి. స్వల్పకాలిక మూలధన లాభాలు, దీర్ఘకాలిక మూలధన లాభాలు




అని రెండురకాలు ఉంటాయి. లిస్టెడ్ కాని షేర్లకు దీర్ఘకాలిక ఆస్తులుగా అర్హత పొందడానికి హోల్డింగ్ వ్యవధి 24నెలలుగా ఉంటుంది. లిస్టెడ్ షేర్లకు ఇది 12నెలలుగా ఉంటుంది. ఈ పరిమితుల కంటే తక్కువ లాభాలను ఎస్టీసీజీగా పరిగణిస్తారు. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ యూనిట్లను కొనుగోలు చేసిన 12 నెలల్లోపు విక్రయించినప్పుడు స్వల్పకాలిక మూలధన లాభాలు (ఎస్టీసీజీ)గా వర్తిస్తాయి. గతంలో 15 శాతం పన్ను విధించిన బడ్జెట్ 2024లో ఎస్టీసీజీ పన్నురేటును 20 శాతానికి పెంచారు.

# ఎగుమతుల్లో బొమ్మల పరిశ్రమ భేష్

**ముంబై, మార్చి 2:** పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశ బొమ్మల పరిశ్రమ బలమైన వృద్ధి సాధిస్తుందని పేర్కొంది. త్వరలో భారత్‌ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో ఎక్కువ వాటాను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. 2032 నాటికి 179.4 బిలియన్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. భారతదేశంలోని బొమ్మల పరిశ్రమలో పెరిగిన నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం కారణంగా నాణ్యమైన బొమ్మల తయారీలో భారత్ తన మార్క్ వేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2023లో దాదాపు 1.5 బిలియన్ల డాలర్ల విలువైన భారతీయ బొమ్మల మార్కెట్ ప్రభుత్వం నుంచి గణనీయమైన విధానమద్దతును పొందింది. 2025-26 కేంద్రబడ్జెట్ బొమ్మల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం ద్వారా ఈ రంగం వృద్ధికి భారతదేశ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అర్థం చేసుకోవాలని నిపుణులు వివరిస్తున్నారు. బొమ్మల తయారీ రంగంలో క్లస్టర్ అభివృద్ధిని పెంచడం, నైపుణ్యాలను పెంపొందించడం, బలమైన తయారీ పర్యావరణ వ్యవస్థను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుని కేంద్రం బొమ్మల పరిశ్రమకు ప్రత్యేక రాయితీలను ఇస్తుంది. 'మేడ్ ఇన్ ఇండియా' బ్రాండ్ కింద అధికనాణ్యత, వినూత్నమైన, స్థిరమైన బొమ్మలను ఉత్పత్తి చేయడంపై దృష్టి కేంద్రీకరించేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందని నిపుణులు చెబుతున్నారు.



# కొత్త యేడాదిలో కొలువుల జాతర!

**ముంబై, మార్చి 2:** దేశంలో టెక్ పరిశ్రమ ప్రగతి పథంలో అడుగులు వేస్తోంది. అమెరియా, యూరప్‌లోని కీలక మార్కెట్లలో స్థూల ఆర్థిక మందగమనం వల్ల ఏర్పడిన ఒత్తిడి నుంచి బయటపడింది. సుమారు ఏడాదిన్నర తర్వాత పుంజుకుంది. ఈ నేపథ్యంలో భారీగా ఉద్యోగులను నియమించుకోనున్నట్లు తెలుస్తోంది. 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారత టెక్నాలజీ పరిశ్రమ ఆదాయం సుమారు 300 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. నాస్కామ్ అంచనాప్రకారం టెక్ పరిశ్రమ సుమారు 5.1 శాతం అభివృద్ధిని సాధించే అవకాశం ఉంది. దీంతో 282.6 బిలియన్ల డాలర్లకు పరిశ్రమ మొత్తం ఆదాయం చేరింది. హార్డ్ వేర్ పరిశ్రమతో కలిసి సుమారు 13.8 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. ఐటీ ఇండస్ట్రీలో ఐటీ సర్వీసెస్ కంపెనీలు, బిజినెస్ ప్రామిస్ మేనేజ్మెంట్ సంస్థలు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు, ఈ కామర్స్ కంపెనీలు ఉన్నాయి. ఇవన్నీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అందిపుచ్చుకోవడం, అజెంటిక్ ఏఐకి గిరాకీ ఏర్పడడం, పెరుగుతున్న జీసీసీల కారణంగా ఈ పరిశ్రమ ప్రగతిపథంలో పయనిస్తోంది. ఈ చర్యలు ఐటీ పరిశ్రమను కొత్త పంథాలో నడిపిస్తున్నాయి. ముఖ్యంగా బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, రిటైల్ రంగాల్లోకి డిజిటల్ ఇంజినీరింగ్ ప్రవేశించింది. దీని వల్ల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడుతోంది. గతేడాది దాదాపు 2.50 లక్షల కొత్త ఉద్యోగాలు ఉంటాయని నాస్కామ్ అంచనా వేయగా, అది కేవలం 60 వేలకే పరిమితమైంది. అలాగే గతేడాది టెక్ రంగంలో 54.30 లక్షల ఉద్యోగులు ఉన్నారని భావించగా, ప్రస్తుతం ఆ సంఖ్య 56.74 లక్షలకు పెరగనున్నట్టు తెలిపింది. ఆర్థిక సంవత్సరాల వారీగా పెరిగిన వృద్ధిని కూడా నాస్కామ్ వెల్లడించింది. అది 2023-24 ఫైనాన్సియల్ ఏడాదిలో నాలుగు శాతం, 2024-25లో 5.10శాతం నమోదైనట్టు తెలిపింది. నాస్కామ్ అధ్యక్షుడు రాజేశ్ నంబియార్ తెలిపిన వివరాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు, అమెరికా పన్ను భయాలు ఆందోళలను కలిగిస్తున్నాయి. అయితే ఐటీ పరిశ్మ్రకు మాత్రం సానుకూలంగానే ఉన్నాయి. దీంతో ఈ రంగానికి ఆదాయం మెరుగ్గా ఉండే అవకాశం ఏర్పడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.